



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY









SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 10 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | మంగళవారం 30 సెప్టెంబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-

# జీఎస్టీ ఫలాలు ఇంటింటికీ అందాలి

- ముఖ్యమంత్రి చంద్రబాబు
- జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలకు ఏ రంగాల్లో ఎంత మేలు జరుగుతోందన్నది స్పష్టంగా అర్థమయ్యేలా ప్రచారం చేయాలి
- రైతులకు అవగాహన కల్పించేలా ట్రాక్టర్ ర్యాలీలు, యంత్రాల ప్రదర్శనలు చేపట్టాలి
- ఆప్కో, లేపాక్షి..ఒక జిల్లా ఒక ఉత్పత్తి పేరిట మేళాలు, ఎంఎస్ఎంఈ యూనిట్లలో తయారయ్యే ఉత్పత్తులు, అందుకు సంబంధించిన పన్నుల తగ్గింపుపై ప్రచారం నిర్వహించేలా చూడాలి

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

'సూపర్ జీఎస్టీ ఫలాలు ఇంటింటికీ అందాలి. జీఎస్టీ తగ్గింపు వల్ల ప్రజలకు ఏ రంగాల్లో ఎంత మేలు జరుగుతోందన్నది స్పష్టంగా అర్థమయ్యేలా ప్రచారం చేయాలి. రైతులకు అవగాహన కల్పించేలా ట్రాక్టర్ ర్యాలీలు, యంత్రాల ప్రదర్శనలు చేపట్టాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఆప్కో, లేపాక్షి..ఒక జిల్లా ఒక ఉత్పత్తి పేరిట మేళాలు, ఎంఎస్ఎంఈ యూనిట్లలో తయారయ్యే ఉత్పత్తులు, అందుకు సంబంధించిన పన్నుల తగ్గింపుపై ప్రచారం నిర్వహించేలా చూడాలని ముఖ్యమంత్రి కోరారు. జీఎస్టీ తగ్గింపు వల్ల సెల్లూన్లు, యోగా సెంటర్లు, వ్యాయామశాలల్లో ధరల్లో ఎంత వ్యత్యాసం వచ్చిందో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జీఎస్టీ 2.0 ప్రయోజనాలు ప్రజలకు అర్థమయ్యేలా హోర్డింగులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వ కార్యాలయాల వద్ద సీఎం ఆదేశించారు. ముఖ్యమంత్రి తన క్యాంపు కార్యాలయంలో సోమవారం - మిగతా 2లో

## ప్రతి చెరువూ నిండాలి

- రాష్ట్రం కరువు రహితం కావాలి
- కలెక్టర్లకు సీఎం ఆదేశం
- ఈ ఏడాది జలాశయాలన్నీ కళకళ
- చెరువులన్నిటినీ అనుసంధానించాలి

5

## ఇంధన రంగాన్ని గాడిన పెట్టాం

- విద్యుత్ భారం తగ్గిస్తున్నాం
- అధిక ధర కొనుగోళ్లకు పవర్ స్వాపింగ్‌తో చెక్
- నవంబరు నుంచి యూనిట్‌కు 13 పైసలు తగ్గింపు: సీఎం

2



## కరూర్ తొక్కిసలాటలో 41కి చేరిన మరణాలు

- మరికొకరి పరిస్థితి విషమం
- విజయ్ ఆలస్యంగా రావడం వల్లేనని ఎఫ్ఐఆర్
- ఘటనపై హైకోర్టుకు తమిళ నటుడు విజయ్
- విజయ్‌తో ఫోన్‌లో మాట్లాడిన రాహుల్‌గాంధీ

5



## ఆ పాపం విజయ్‌దే!

- జనాన్ని పోగేయడానికే కరూర్‌కు ఆలస్యంగా వచ్చారు
- అనుమతి లేకుండా రోడ్‌షో చేశారు
- విద్యుత్ సరఫరానూ ఆపేయమన్నారు
- కరూర్ ఘోరంపై పోలీసుల ఎఫ్ఐఆర్
- 41కి చేరిన తొక్కిసలాట మృతుల సంఖ్య

# పోటెత్తిన 'కృష్ణవేణి'



- ప్రకాశం బ్యారేజి వద్ద 15.9 అడుగులకు చేరిన నీటిమట్టం
- రాత్రి ఏడు గంటలకు 6,54,876 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో
- ఎగువున అడుగు మేర పెరిగిన వరద
- దిగువన కరకట్ట అంచులు తాకుతూ ఉధృతంగా ప్రవాహం
- నీటమునిగిన అరటి, పసుపు, కంద తదితర పంటలు
- పలు గ్రామాలు జలమయం.. ఆందోళనలో ప్రజలు

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ప్రకాశం బ్యారేజ్‌కు ఎగువనున్న ప్రాజెక్టుల నుంచి వస్తున్న వరద కారణంగా కృష్ణమ్మ పోటెత్తింది. రెండ్రోజులుగా విజయవాడ ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద ఉధృతి అంతుకంతకూ పెరుగుతోంది. అయితే, సోమవారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతానికి 6,74,971 క్యూసెక్కులుగా ఉన్న ఇన్‌ఫ్లో రాత్రి ఏడు గంటల సమయానికి 6,54,876 క్యూసెక్కులకు తగ్గింది. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజ్ వద్ద 15.9 అడుగుల నీటి మట్టం ఉంది. ఇబ్రహీంపట్నం ఫెర్రీ వద్ద ఒక అడుగు మేర వరద పెరిగింది. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని దాములూరు, మూలపాడు, కొటికలపూడి, జూపూడి, త్రిలోచనాపురం, లంక గ్రామాల్లో మినుము పంట ముంపునకు గురైంది. 700 ఎకరాల్లో - మిగతా 2లో



## జీఎస్టీ తగ్గింపుతో పెరిగిన పొదుపు

- ఒక్కో కుటుంబానికి ఏటా రూ.20వేలు ఆదా: ప్రధాని మోదీ
- ఈ సంస్కరణలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ముఖ్యంగా ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో ప్రచారం చేయాలి

5



## ఐసీయూలో భూమి!

- భూగోళానికి 9 ఆరోగ్య పరీక్షల్లో ఏడింట ఫెయిల్!
- ప్రమాదకర స్థాయికి చేరిన సముద్ర ఆమ్లీకరణ
- తాజా 'ప్లానెటరీ హెల్త్ చెక్ 2025' రిపోర్ట్ హెచ్చరిక

5



- ఇంద్రకీలాద్రిపై మరిన్ని సౌకర్యాలు: సీఎం
- రూ.26 కోట్లతో అన్నప్రసాద భవనం
- 27 కోట్లతో కొత్త ప్రసాదం తయారీ కేంద్రం
- వైభవంగా గోదావరి, కృష్ణా పుష్కరాలు
- కనకదుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు

# దుర్గమ్మ దర్శనానికి ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్

## రూ.14 కోట్లతో 5 నెలల్లో పూర్తి చేస్తాం

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

గోదావరి నదికి 2027లో, కృష్ణా నదికి 2028లో వచ్చే పుష్కరాలను వైభవంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రభుత్వం చేపట్టే మంచి పనులకు కనకదుర్గమ్మ ఆశీస్సులు ఉండాలని, ప్రజలకు సుఖసంతోషాలు అందించాలని ప్రార్థించానని తెలిపారు. మూల నక్షత్రం సందర్భంగా ఇంద్రకీలాద్రిపై సరస్వతీదేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మకు సీఎం చంద్రబాబు దంపతులు సోమవారం ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించారు. వారికి మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, కొల్లు రవీంద్ర, ఎంపీ కేశినేని చిన్ని, కలెక్టర్ లక్ష్మీశ, దేవదాయ కమిషనర్ రామచంద్రమోహన్, ఈవో శీనానాయక్‌పాటు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. రాజగోపురం మెట్ల వద్ద పరివట్టం చుట్టారు. ప్రభుత్వం తరఫున సీఎం దంపతులు పట్టువస్త్రాలు - మిగతా 2లో



## మిథున్‌రెడ్డికి బెయిల్

- పలు షరతులతో మంజూరు చేసిన కోర్టు
- రాజమండ్రి జైలు నుంచి విడుదల
- జైలు వద్ద పోలీసులతో వైసీపీ నేతల వాగ్వాదం
- మిథున్‌రెడ్డికి బెయిల్.. విడుదల

2

# అగర్వాల్ సమాజ్ దివాళీ మిలన్ అన్నకూట్ నిర్వహించండి

**తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా**

హైదరాబాద్, మహానగర్




దివాళీ సందర్భంగా అన్ని శాఖలు దివాళీ మిలన్ అన్నకూట్ కార్యక్రమం నిర్వహించాలని అగర్వాల్ సమాజ్ తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా సూచించారు. జోన్ల వారీగా నిర్వహిస్తే అనేక శాఖలు కలసి సమావేశమవుతాయని, సమాజ్ అధికారులు కూడా పాల్గొనాలని కోరారు. అగర్వాల్ సమాజ్ తెలంగాణ తృతీయ అత్యవసర ప్రత్యేక సాధారణ సభ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా అధ్యక్షతన సోమవారం జరిగింది. అగ్రసేన్ జయంతి సందర్భంగా నిర్వహించిన అన్ని కార్యక్రమాల గురించి ఈ సమావేశంలో చర్చించారు. సికింద్రాబాద్‌లోని క్లాసిక్ గార్డెన్స్ లో మహిళా ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించినందుకు ఋతు అగర్వాల్, ఆమె బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రెండు సంవత్సరాల్లో సభ్యుల సంఖ్య పెంచడం, ప్రివిలేజ్ కార్డ్ ప్రధాన ప్రాజెక్టులు అవుతాయని చెప్పారు. అన్ని శాఖలు దీనికి సహకరించాలని అభ్యర్థించారు. ఎవరికైనా సూచనలు లేదా ఫిర్యాదులు ఉంటే కార్యాలయంలో కానీ, ఇమెయిల్ ద్వారా తెలిపితే వెంటనే వాటిపై చర్య తీసుకుంటామన్నారు. మొదట మహారాజా శ్రీ అగ్రసేన్ పూజతో సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశంలో అగర్వాల్ సమాజ్ గౌరవ కార్యదర్శి వికాస్ కుమార్ కేశన్, ముఖుంద్ లాల్ అగర్వాల్, శ్యామ్ సుందర్ అగర్వాల్, రమేశ్ అగర్వాల్, మహేష్ నరేతా, అడ్వకేట్ సురేష్ అగర్వాల్, జయ్ కుమార్ అగ్రవాల్, సంజయ్ అగర్వాల్, పీయూష్ అగర్వాల్, సుభాష్ గార్గ్, దౌలత్ నర్సింహ్‌పురియా, దినేష్ నర్సింహ్‌పురియా, అశోక్ బన్సాల్, లక్ష్మీనారాయణ అగర్వాల్, అమిత్ అగర్వాల్, నవీన్ కుమార్ అగర్వాల్, సర్లాషా, రాజేష్ గోయల్ తదితరులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. మురళీనగర్ శాఖ ఆధ్వర్యంలో విజయవంతమైన జయంతి నిర్వహణకు తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తాని సన్మానించారు. క్రీడా కమిటీ ఛైర్మన్ రమేశ్ అగ్రవాల్ అగర్వాల్ వారి బృందం, అలాగే అగర్వాల్ సమాజ్ మానసరోవర్ సికింద్రాబాద్ శాఖ ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ స్టేడియంలో బ్యాడ్మింటన్ పోటీలను, అగర్వాల్ సమాజ్ బ్యాంక్వెట్ హాల్‌లో చెస్, క్యారమ్ పోటీలు నిర్వహించగా సమాజంలోని ప్రతి వర్గానికి చెందిన సభ్యులు పాల్గొన్నారని, విజయవంతమైన కార్యక్రమానికి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ అధ్యక్షుడు అనిరుధ్ గుప్తా ఈ సంవత్సరం 5149 వి మహారాజా అగ్రసేన్ జయంతి మహోత్సవాన్ని భవ్యంగా విజయవంతం చేసినందుకు అన్ని శాఖల పదవాధికారులు, కేంద్ర కమిటీ సభ్యులు, నిర్వాహక మండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. జయంతి ప్రధాన కార్యక్రమంలో డాక్టర్ కుమార్ విశ్వాస్ కవిసమ్మేళనం, దాండియా విజయవంతంగా నిర్వహించారని, అందులో సమాజ్ సభ్యులందరూ ఆనందంగా పాల్గొన్నారని తెలిపారు.

# పోటెత్తిన 'కృష్ణవేణి'



-మొదటిపేజీ తరువాయి

పంట నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా. జగ్గయ్యపేట నియోజకవర్గంలోని ముక్త్యాల-జగ్గయ్యపేట రహదారిలో చంద్రమ్మ కయ్య పొంగి ఆ మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. రావిరాల బీసీ కాలనీ వాసులు రెండో రోజు కూడా పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందారు. ముక్త్యాల, రావిరాల, కె.అగ్రహారం గ్రామాల్లోని పత్తి, మిర్చి పంటలు నీట మునిగాయి. ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద పోటెత్తడంతో భవానీపురం బెరంపార్క్‌లోకి నీరు వచ్చి చేరింది. ఇసుక బస్తాలతో అడ్డుకట్ట వేసినప్పటికీ ప్రవాహం ఆగలేదు. దీంతో హరిత బెరంపార్క్‌లోకి పర్యాటకులు, సందర్శకుల ప్రవేశాన్ని నిషేధించారు.

**ఏటిపాయ ప్రాంతాల్లో వరద ముంపు**

కృష్ణాజిల్లాలోని పెనమలూరు, పామర్రు మండలాలు, దివిసీమ ప్రాంతాల్లో ఏటిపాయ వెంబడి ఉన్న ప్రాంతాలపై వరద ప్రభావం తీవ్రంగా ఉంది. వరదనీరు కరకట్ట అంచులు తాకుతూ ఉధృతంగా ప్రవహిస్తోంది. తోట్లవల్లూరు, పెనమలూరు, కంకిపాడు మండలాల్లో కరకట్ట వెంబడి ఉన్న పంట పొలాలు ముంపుబారిన పడ్డాయి. ప్రధానంగా అరటి, కంద, పసుపు, కూరగాయల పంటలు నీట మునిగాయి. పెనమలూరు మండలంలో కరకట్ట వెంబడి గ్రామాల్లో వేలాది నివాస ప్రాంతాలు జలమయమయ్యాయి. అలాగే, దివిసీమ పరిధిలోని ఎడ్లంక గ్రామంలోకి కూడా వరద చొచ్చుకొచ్చింది. రహదారి మార్గం మూసుకుపోవటంతో రాకపోకలు నిలిచిపోయాయి. పలు నివాసాల్లోకి నీరు చేరింది. నివాసితులు సామాన్లను తరలిస్తున్నారు. అలాగే, ఎగువ నుంచి భారీగా వస్తున్న వరదతో లంక గ్రామాలు, కరకట్ట వెంబడి ప్రాంతాలు ముంపుబారిన పడే అవకాశం ఉండటంతో ఆయా ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

**శ్రీశైలం నుంచి 5,91,456 క్యూసెక్కులు విడుదల**

శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయానికి 5,91,456 క్యూసెక్కులు వచ్చి చేరటంతో వచ్చిన నీరు వచ్చినట్టు దిగువకు వదులుతున్నారు. సోమవారం 24 క్రస్ట్‌గేట్లు 15 అడుగులు, రెండు గేట్లు 20 అడుగుల మేర ఎత్తి 5,41,516 క్యూసెక్కులను దిగువకు వదిలారు. కుడికాలువకు 9,533, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 33,333, ఎస్ఎల్‌బీసీకి 1,200 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

**నిలకడగా గోదావరి**

తూర్పు గోదావరి జిల్లా ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద గోదావరి నీటిమట్టం నిలకడగా ఉంది. సోమవారం ఉదయం 6.15 గంటలకు బ్యారేజీ వద్ద నీటిమట్టం 11.70 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరికను ఉపసంహరించారు. అక్కడి నుంచి సాయంత్రం 6 గంటల వరకూ అదే స్థాయిలో నీటిమట్టం నిలకడగా కొనసాగుతోంది. బ్యారేజీ నుంచి 9,59,784 క్యూసెక్కుల మిగులు జలాలను సముద్రంలోకి విడిచిపెట్టారు. డెల్టా కాలువలకు 12,500 క్యూసెక్కులు వదిలారు. ఎగువన నీటి ఉధృతి పెరుగుతుండటంతో కాటన్ బ్యారేజీ వద్ద మంగళవారం వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందని ఇరిగేషన్ అధికారులు అంచనా వేస్తున్నారు.

**తీరంలో అలజడి**

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని తీర ప్రాంతంలో సముద్రం ముందుకు వస్తుండటంతో ప్రజల్లో అలజడి మొదలైంది. అంతర్వేది నుంచి కరవాక వరకు సుమారు 25 కిలోమీటర్ల మేర సోమవారం సముద్రం 300 మీటర్ల వరకు ముందుకు చొచ్చుకొచ్చింది. వరద కారణంగా గోదావరి పాయల నుంచి భారీగా నీరు చేరుతుండటంతో సముద్రం ముందుకొస్తోంది. సముద్రపు అలలు వేగంగా దూసుకురావడం వల్ల తీర ప్రాంతం కోతకు గురవుతోంది. ముఖ్యంగా అంతర్వేది లైట్ హౌస్ వద్ద తీరం అధికంగా కోతకు గురవుతున్నట్లు కనిపిస్తోంది.

## దుర్గమ్మ దర్శనానికి ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్

-మొదటిపేజీ తరువాయి

సమర్పించాక అంతరాలయంలో అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆశీర్వచన మండపంలో వేద పండితులు వేదాశీర్వచనమిచ్చి తీర్థ ప్రసాదాలు, మంత్రి ఆనం అమ్మవారి చిత్రపటాన్ని అందించారు. ఆ తర్వాత మీడియా పాయింట్‌లో చంద్రబాబు మాట్లాడారు. ఇంద్రకీలాద్రిని అభివృద్ధిచేసి భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని ప్రకటించారు. ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. 'నవరాత్రుల సందర్భంగా ఇంద్రకీలాద్రిపై భక్తులకు ఇబ్బందులు రాకుండా ఎక్కువమందికి దర్శనభాగ్యం కల్పించేలా అన్ని ఏర్పాట్లూ చేశాం. వీఐపీ దర్శనాలను క్రమబద్ధీకరించాం. ఎక్కువ సమయం సాధారణ భక్తులకే కేటాయించాం. ప్రసాదంలో నాణ్యత పెంచాం. ఒకేసారి 1,500 మందికి సరిపోయేలా రూ.26 కోట్లతో నిర్మిస్తున్న అన్నప్రసాద భవనాన్ని ఆరునెలల్లో అందుబాటులోకి తెస్తాం. రూ.27కోట్లతో కొత్త ప్రసాదం తయారీ కేంద్రాన్ని 3 నెలల్లో పూర్తి చేస్తాం. రూ.14 కోట్లతో ఎలివేటెడ్ క్యూ కాంప్లెక్స్ ఐదు నెలల్లో పూర్తి చేస్తాం' అని వెల్లడించారు. తిరుమలలో ఉన్నంత స్థలం ఇంద్రకీలాద్రిపై లేదని, విజయవాడలోనే వసతి ఏర్పాటు చేసుకోవాలన్నారు.

**క్యూలను ఆపకుండా**

చంద్రబాబు దంపతులు అంతరాలయంలో ఉండగానే సాధారణ భక్తులకు అమ్మవారి దర్శనాలు కొనసాగించడం గమనార్హం. గతంలో పట్టువస్త్రాలు సమర్పించేటప్పుడు, ముఖ్యులు వచ్చినప్పుడు క్యూ లైన్లను ఆపేసేవారు. భక్తులు ఇబ్బందులు పడేవారు. దీనికి భిన్నం గా ఈసారి ముఖద్వారం నుంచి వెళ్లే క్యూను తప్ప.. మిగిలిన అన్ని వరుసల నుంచీ భక్తులను దర్శనానికి అనుమతించారు.

## జీఎస్టీ ఫలాలు ఇంటింటికీ అందాలి

-మొదటిపేజీ తరువాయి

జీఎస్టీ 2.0పై ఏర్పాటైన మంత్రివర్గ ఉపకమిటీ సభ్యులతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా మాట్లాడారు.

**65 వేల కార్యక్రమాల నిర్వహణ**

జీఎస్టీ శ్లాబుల తగ్గింపు వల్ల కలిగిన ప్రయోజనాలను ప్రజలకు చెప్పేందుకు 65 వేల కార్యక్రమాలు చేపడతారు. వేర్వేరు థీమ్‌లతో అక్టోబరు 19 వరకు ప్రచారం ఉంటుంది. విద్యార్థులకు వ్యాస రచన, పెయింటింగ్ పోటీలు నిర్వహిస్తారు. రాష్ట్రంలోని 7 వేల ఉన్నత పాఠశాలలు, 4 వేల జూనియర్ కళాశాలల్లో ఈ పోటీలు నిర్వహిస్తారు. జీవిత, ఆరోగ్య బీమాలకు జీఎస్టీ లేని అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లేలా కార్యక్రమాలు రూపొందించాలని నిర్ణయించారు. ఎలక్ట్రానిక్ వస్తువులకు సంబంధించి ధరలపై అవగాహన కల్పించేందుకు ఉత్పత్తిదారులు, డీలర్లతో జిల్లా, నియోజకవర్గ కేంద్రాలు, మండల కేంద్రాల్లో సుమారు 850 చోట్ల కార్యక్రమాలు నిర్వహిస్తారు. స్వదేశీ ఉత్పత్తులకు సంబంధించి ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేస్తారు. అక్టోబరు 18 నాటికి మొత్తం ప్రచారం ముగించి 19న జిల్లా కేంద్రాల్లో షాపింగ్ ఫెస్టివల్, అదే సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు, జిల్లా కేంద్రాల్లో దీపావళి సంబరాలు నిర్వహించాలని నిర్ణయించారు.

## మిథున్‌రెడ్డికి బెయిల్

విజయవాడ/రాజమహేంద్రవరం

మద్యం కుంభకోణంలో ఏ4 నిందితుడిగా ఉన్న రాజంపేట ఎంపీ పీవీ మిథున్‌రెడ్డికి విజయవాడ ఏసీబీ కోర్టు సోమవారం బెయిల్ మంజూరు చేసింది. దీనికి సంబంధించిన తీర్పును న్యాయాధికారి పి.భాస్కరరావు వెలువరించారు. రూ.2 లక్షల పూచీకత్తును సమర్పించాలని, సోమవారం, శుక్రవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల్లోపు సిట్ ఎదుట హాజరుకావాలని, అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లరాదని, కేసు గురించి బయట మాట్లాడొద్దని, ల్యాండ్‌లైన్, ఆధార్‌కార్డు, మొబైల్ నంబరు కోర్టులో ఇవ్వాలని షరతులు విధించింది. జూలై 19న సిట్ అధికారులు మి?థున్‌రెడ్డిని అరెస్టు చేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో 71 రోజులపాటు రిమాండ్ ఖైదీగా ఉన్నారు. బెయిల్‌పై కోర్టు తీర్పు అనంతరం సోమవారం సాయంత్రం 5.55 గంటల సమయంలో జైలు నుంచి మిథున్‌రెడ్డి విడుదలయ్యారు.

**జైలు వద్ద వైసీపీ శ్రేణుల హల్‌చల్**

మిథున్‌రెడ్డి విడుదల సందర్భంగా జైలు బయట గుమిగూడిన వైసీపీ నాయకులు హల్‌చల్ చేశారు. వారిని నిలువరించడం పోలీసులకు తలకుమించిన భారమైంది. ఒక దశలో వైసీపీ నేతలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. జైలు నుంచి బయటకు వచ్చాక, అక్కడ ఉన్న శ్రేణులకు మిథున్‌రెడ్డి అభివాదం చేసుకుంటూ కారెక్కారు. ఎయిర్‌పోర్టుకు వెళ్లే సీటీఆర్ఐ రోడ్డులో వైసీపీ శ్రేణులు పెద్దఎత్తున గుమిగూడారు. సుమారు 50 కార్లు, 200పైగా బైక్‌లతో ర్యాలీ చేశారు. దీంతో ట్రాఫిక్ జామ్ అవడంతో ప్రభుత్వాస్పత్రికి వెళుతున్న అంబులెన్స్‌లు ఇబ్బంది పడ్డాయి. వైసీపీ హయాంలో ఓ కేసులో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ప్రస్తుత ఎమ్మెల్యే వాసు బెయిల్‌పై విడుదల అయినప్పుడు పోలీసులు టీడీపీ శ్రేణులను తీవ్రంగా నియంత్రించారు. ర్యాలీకి అనుమతి లేదంటూ అప్పారావు, వాసులకు అప్పటి డీఎస్పీ నోటీసులు ఇచ్చారు. ఇప్పుడు మిథున్‌రెడ్డి ర్యాలీకి అనుమతి ఉందా? అని జనం ప్రశ్నిస్తున్నారు.

## ఇంధన రంగాన్ని గాడిన పెట్టాం

అమరావతి

రాష్ట్రంలో విద్యుత్ వినియోగదారులకు మేలు దిశగా కీలక అడుగు పడిందని, దేశ చరిత్రలో తొలిసారి ట్రూడౌన్‌తో విద్యుత్ చార్జీలు తగ్గిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. 15 నెలల్లో విద్యుత్ వ్యవస్థల సమర్థ నిర్వహణతో వచ్చిన సత్ఫలితాల కారణంగానే ఈ ఘనత సాధించామని సోమవారం 'ఎక్స్'లో తెలిపారు. పీక్ డిమాండ్ ఉన్న సమయాల్లో అధిక ధరలకు విద్యుత్ కొనుగోళ్లకు.. ఇతర రాష్ట్రాలతో పవర్ స్వాపింగ్ విధానం ద్వారా చెక్ పెట్టామన్నారు. స్వల్పకాలిక కొనుగోళ్లలో ఎక్కువ రేటుకు కరెంటు కొనే అవసరం లేకుండా పవర్ స్వాపింగ్ ఉపయోగపడిందని చెప్పారు. 'సమర్థ నిర్వహణతో విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టి, ట్రూడౌన్ పేరుతో చార్జీలు తగ్గిస్తున్నాం. నవంబరు నుంచి యూనిట్‌కు 13 పైసలు తగ్గుతుంది. ప్రజలకు రూ.923 కోట్ల మేర భారం తగ్గిస్తున్నాం. రానున్న రోజుల్లో క్లీన్ ఎనర్జీ పాలసీ ద్వారా పెద్ద ఎత్తున విద్యుదుత్పత్తి ప్రాజెక్టులు నెలకొల్పి ప్రజలకు మరింత చౌకగా విద్యుత్ సరఫరా చేస్తాం' అని వెల్లడించారు.

## వ్యాపార సంస్థల పరివర్తనకు శక్తినిస్తోన్న వి బిజినెస్ ఐఓటీ ఇన్నోవేషన్ ల్యాబ్

విజయవాడ




ప్రముఖ టెలికాం ఆపరేటర్ వి వ్యాపార విభాగం వి బిజినెస్, అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏడబ్ల్యుఎస్), సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సి-డాట్)లతో కలిసి, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటి) ఆధారిత ఆవిష్కరణలు, వ్యాపారాల కోసం సహ సృష్టి కోసం ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేస్తూ వి బిజినెస్ ఐఓటి ఇన్నోవేషన్ ల్యాబ్ (ది ల్యాబ్)ను ప్రారంభించినట్లు ప్రకటించింది. భారతదేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థ ఒక కీలకమైన మలుపు వద్ద ఉంది, కృత్రిమ మేధస్సు (ఏఐ), ఐఓటి, 5జి వంటివి వ్యాపార సంస్థల వృద్ధి తదుపరి దశను నడిపిస్తాయి. కనెక్ట్ చేయబడిన వాహనాలు, స్మార్ట్ తయారీ, ఎంటర్‌ప్రైజ్ ఆటోమేషన్‌లో భవిష్యత్తు సిద్ధంగా ఉన్న ఐఓటి పరిష్కారాల అభివృద్ధి, పరీక్షలను నడిపించే భాగస్వామ్య కేంద్రం ఈ ల్యాబ్. స్టార్టప్‌లు, పరికర తయారీదారులు, ఎంటర్‌ప్రైజ్‌లు బిఎఫ్ఎస్ఐ, ఐటి/ఐటిఈఎస్, యుటిలిటీస్, లాజిస్టిక్స్, తయారీ, రిటైల్, పాలన, ఆరోగ్య సంరక్షణ, స్మార్ట్ సిటీలలో పరిశ్రమ గ్రేడ్ ఐఓటి వినియోగ కేసులను రూపొందించడానికి, పరీక్షించడానికి, వ్యాప్తి చేయడానికి ఈ ల్యాబ్ సహాయపడుతుంది. ముంబైలో ఏర్పాటు చేయబడిన ఈ ల్యాబ్, కనెక్ట్ చేయబడిన వాహనాల ప్రదర్శనలు, మెరుగైన రీతిలో విద్యుత్ వినియోగం కోసం స్మార్ట్ గ్రిడ్, రియల్ టైమ్ మానిటరింగ్ కోసం స్మార్ట్ తయారీ, ఎడ్జ్ ఏఐతో ఐఓటి భవిష్యత్తును అందిస్తుంది.

## సామ్‌సంగ్ సూపర్ బిగ్ సెలబ్రేషన్స్‌లో బిగ్ స్క్రీన్ టీవీలపై ఆఫర్లు

విజయవాడ




భారతదేశంలోని అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సామ్‌సంగ్, తమ అతిపెద్ద ఫెస్టివ్ క్యాంపెయిన్ 'సూపర్ బిగ్ సెలబ్రేషన్స్'ను ప్రకటించింది, ఇది విజన్ ఏఐ శక్తివంతమైన ప్రీమియం బిగ్ స్క్రీన్ టీవీలపై సాటిలేని డీల్‌లు, రివార్డులను అందిస్తుంది. అక్టోబర్ 31 వరకు అందుబాటులో వుండే ఈ ఆఫర్లతో, ఈ పండుగ సీజన్‌లో వినియోగదారులు తమ వినోద అనుభవాన్ని అప్‌గ్రేడ్ చేసుకునే అవకాశం లభిస్తుంది. ఈ ఆఫర్‌లలో భాగంగా సామ్‌సంగ్ తన ఏఐ టీవీ శ్రేణిలో ప్రత్యేకమైన ఆఫర్‌లు, క్యాష్‌బ్యాక్, రివార్డులను అందిస్తోంది. జీఎస్టీ రేట్ల తగ్గింపు కారణంగా వినియోగదారులు ధరల తగ్గింపు నుండి కూడా ప్రయోజనం పొందుతారు. సామ్‌సంగ్ సూపర్ బిగ్ సెలబ్రేషన్స్ సమయంలో, జీరో డౌన్ పేమెంట్ ఎంపికలు, 1 'ఈఎంఐ ఆఫ్' ఆఫర్‌తో పాటు వినియోగదారులు నెలకు కేవలం రూ. 990 నుండి ప్రారంభమయ్యే ఈఎంఐలతో 30 నెలల వరకు సులభమైన ఫైనాన్స్‌ను పొందవచ్చు. ఎంపిక చేసిన బ్యాంక్ కార్డ్‌లపై 20 శాతం వరకు క్యాష్‌బ్యాక్‌ను కూడా సామ్‌సంగ్ అందిస్తోంది.

## భక్తులకు సుజనా ఫౌండేషన్ సేవలు

ఇంద్రకీలాద్రి




దసరా ఉత్సవాల సందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆధ్వర్యంలోని సుజనా ఫౌండేషన్, ఇస్కాన్ సహకారంతో భక్తులకు, ఉచితంగా మినరల్ వాటర్ బాటిళ్లను అందిస్తున్నారు. సుజనా ఫౌండేషన్ సభ్యులు, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు అమ్మ దర్శనం కోసం క్యూలైన్లలో తరలి వస్తున్న భక్తులకు తాగునీటిని అందిస్తూ సేవలందించడంతో పలువురు భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పండుగ సీజన్ సందర్భంగా సోనాటా ఫెస్టివ్ కలెక్షన్ 2.0 వాచీలు

విజయవాడ




దేశవ్యాప్తంగా పండుగల సీజన్ ప్రారంభం కావడంతో సోనాటా ఫెస్టివ్ కలెక్షన్ 2.0ను ఆవిష్కరించింది. సమయానుసారంగా సంప్రదాయబద్ధంగా పండుగ జరుపుకునే విధంగా ఈ వాచీలు రూపొందాయి. ఈ కొత్త వాచీల శ్రేణి, బహుమతిగా సంతోషాన్ని పెంచే విధంగా ఆధునిక డిజైన్, పండుగ మెరుపుల కలయికతో మధురమైన క్షణాల్లా గుర్తుండిపోయేలా నిలుస్తుంది. పురుషుల కోసం సోనాటా ఫెస్టివ్ కలెక్షన్ 2.0లోని వాచీలు నైపుణ్యాన్ని, సొగసును చూపిస్తాయి. వాటిలో కొన్ని రిచ్యాటర్న్ ఉన్న డయల్స్, బోల్డ్ కేస్ షేప్స్ లేదా క్రోకోడైల్ చర్మంలా ఉండేపట్టీలతో క్లాసిక్ రోమన్ నంబర్స్ ఉంటాయి. నీలం, ఆకుపచ్చ వంటి రంగుల డయల్స్ వాచీలకు మరింత లోతు, ఆకర్షణను ఇస్తాయి. అలాగే, క్రోనోగ్రాఫ్, తేదీని చూపించే ఫీచర్లు, సూర్య-చంద్రుడి సూచిక వంటివి వాచ్‌కు ప్రత్యేక ఆకర్షణ అని చెప్పుకోవచ్చు. వీటిని ఉపయోగించడం కూడా చాలా సులభం. ఈ వివరాలన్నీ కలిసి ఈ కలెక్షన్‌ను పండుగలకు, ప్రత్యేకసందర్భాలకు సరైన బహుమతిగా, ఎంతో ఆకర్షణీయంగా మారుస్తాయి. మహిళల కోసం సోనాటా తీసుకొచ్చిన వాచీల సేకరణలో మెరిసే మెష్బ్రాస్‌లెట్స్, స్టడ్స్‌తోపాటు వివిధ ఆకారాలతో కూడిన మెరిసే రోజ్‌గోల్డ్ పట్టీలు ఉన్నాయి. ఈ వాచీలలో సున్నితమైన పనితనం, మెరిసే ఫినిషింగ్‌లు, గ్లామర్ కలయిక ప్రతి వాచ్‌ను బహుమతిగా ఇవ్వడానికి లేదా ప్రత్యేక సందర్భాల్లో ధరించడానికి సరైన ఎంపికగా చేస్తుంది. సోనాటా ప్రొడక్ట్ హెడ్ నిశాంత్ మిట్టల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ప్రతి వాచ్ మీ క్షణాలకు కొత్త మెరుపునుతెచ్చి, శాశ్వతమైన జ్ఞాపకాలను అందిస్తుందని పేర్కొన్నారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి

డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

మంగళవారం 30 సెప్టెంబర్ 2025





www.viswamvoice.com


# ప్రభుత్వాసుపత్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ

**- అనంతరం మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే**

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందించడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) చెప్పారు. గత ప్రభుత్వ తప్పిదాలను సరిచేస్తూ వేస్తున్నామన్నా రు.ప్రభుత్వ ఆసుపత్రిని సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే వాసు మీడియాతో మాట్లాడుతూ గతంలో 20శాతం సిబ్బంది ఉండేవారని, కూటమి అధికారంలోకి వచ్చాక వైద్యులను, సిబ్బందిని పెంచుకుంటూ రావడం వలన ఇంకా 40శాతం లోటు ఉందని తెలిపారు. కొన్ని స్పెషలిస్ట్ పోస్టులను భర్తీ చేసినప్పటికీ ఇక్కడ జాయిన్ కావడం లేదని ఆయన తెలిపారు. ఇవన్నీ పరిశీలించి పక్కాగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వాసు చెప్పారు. రక్తం శాంపిల్స్ ఒకటికి రెండు సార్లు తీసుకుంటున్నారని పిర్యాదులు రావడంతో అకస్మాత్తుగా వచ్చి తనిఖీ చేసి, వివరణ కోరామని ఎమ్మెల్యే వాసు చెప్పారు. థైరాయిడ్ తదితర కారణాల వలన ఇలాంటి పరిస్థితి వచ్చిందన్నారు. థైరాయిడ్ టెస్టింగ్ మిషన్ లో కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తడంతో చెన్నె నుంచి టెక్నీషియన్స్ కూడా వచ్చారని, సరిచేయడానికి నాలుగైదు రోజుల సమయం పడుతుందని ఆయన తెలిపారు. అందుకే ఫ్రెష్ గా శాంపిల్స్ తీసుకోవాల్సి వచ్చిందన్నారు. కాంట్రాక్ట్ పద్దతిలో తీసుకునైనా సరే



ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వాసు స్పష్టంచేశారు. మొదటినుంచీ ఇక్కడకి రావడం, సమస్యలు తెలుసుకోవడం, అవగాహన చేసుకుని పరిష్కరించడంతో చిన్నపాటి సమస్య ఉన్నా ప్రజలు నేరుగా తమ దృష్టికి తెస్తున్నారని ఆయన తెలిపారు. ఇది మంచి సంప్రదాయమన్నారు. సక్రమమైన పద్దతిలో సమస్యలను తమ దృష్టికి తెస్తే వాటిని పరిష్కరించడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే వాసు స్పష్టంచేసారు.ప్రజలు నేరుగా తమకు చెప్పడం వలన తమకు వాస్తవ పరిస్థితులు తెల్సి పరిష్కరించడానికి వీలవుతుందని ఆయన అన్నారు. రోజూ 1600నుంచి 1800ఒపి రావడం, యాక్సిడెంట్ కేసులు రావడం జరుగుతోందని, ఇంతపెద్ద వ్యవస్థలో లోపాలు సహజమని ఆయన అన్నారు. అయితే చిన్నపాటి లోపాలు తరచూ జరిగితే నేరుగా తెలియజేయాలని ప్రజలకు ఎమ్మెల్యే వాసు సూచించారు. సిటీ స్కానింగ్ విషయమై అడిగిన ప్రశ్నకు ఎమ్మెల్యే వాసు స్పందిస్తూ, రేడియాలజిస్ట్ వచ్చారని తెలిపారు. జిఎస్ఎల్ కాలేజీ వాళ్ళు , ఐ ఎం ఏ నుంచి కూడా కొంతమంది పిజి స్టూడెంట్స్ ని ప్రభుత్వ ఆసుపత్రిలో రెండేళ్లు పనిచేసే విధంగా సపోర్ట్ చేస్తామని చెప్పారని ఎమ్మెల్యే వాసు తెలిపారు. వాతావరణ మార్పుల వలన వ్యాధులు ఎక్కువ అవుతున్నాయని ఎమ్మెల్యే వాసు ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. హెల్త్ డిపార్ట్ మెంట్ వాళు ళ అప్రమత్తంగానే ఉన్నారని, ఎక్కడికక్కడ సచివాలయ ద్వారా సమీక్షించి, వారికి మార్గనిర్దేశం చేస్తున్నారని ఆయన చెప్పారు. అర్బన్ హెల్త్ సెంటర్లు నగరంలో 8ఉన్నాయని, అక్కడ కూడా ఒపి రోజుకి 80వరకు కేసులు వస్తున్నాయని, ఫలితంగా ప్రభుత్వ ఆసుపత్రిపై వత్తిడి తగ్గుతుందని ఆయన చెప్పారు.ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో నమ్మకం కల్గించగలిగామని అందుకే కూటమి వచ్చాక అర్బన్ హెల్త్ సెంటర్స్ లో ఒపి పెరగడమే కాకుండా జీజీహెచ్ లో కూడా ఒపి పెరిగిందని ఎమ్మెల్యే వాసు అన్నారు. ప్రయివేటు హాస్పిటల్స్ కన్నా ప్రభుత్వ ఆసుపత్రులలో ఇంకా మంచి వైద్యం అందుతుందన్న భరోసా కల్గించగలిగామని ఆయన తెలిపారు.తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఆయన వెంట ఉన్నారు.

# వైభవోపేతంగా విశిష్టచండీ హెూమం

**- గన్నికృష్ణ ఆధ్వర్యంలో భక్తిశ్రద్దలతో నిర్వహణ**

**- పార్టీలకు అతీతంగా తరలివచ్చిన రాజకీయ ప్రముఖులు**

**-అన్నప్రసాద వితరణకు భారీగా హాజరైన భక్తులు**

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** దేవి శరన్నవరాత్రి మహెూత్సవాల సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నికృష్ణ ఆధ్వర్యంలో విశిష్ట చండీ హెూమం అత్యంత వైభవోపేతంగా జరిగింది. శ్రీరామ్ నగర్ లోని శ్రీశ్రీశ్రీ సంకట హరహర సిద్ధి వినాయక ఆలయం వద్ద సోమవారం సప్తశతి పారాయణ సహిత విశిష్ట చండీ హెూమం నిర్వహించారు.బ్రహ్మశ్రీ కోట గణేష్ శర్మ ఆధ్వర్యంలో ప్రశాంతమైన ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ హెూమం జరిగింది. స్థానికులు, రాజకీయ నాయకులు,ప్రముఖులు, భక్తులు ఈ విశిష్ట చండీహెూమం కార్యక్రమాన్ని ఆద్యంతం తిలకించారు. చక్కని వాతావరణంలో జరిగిన ఈ హెూమం కార్యక్రమానికి రాజకీయాల కు అతీతంగా నాయకులు వచ్చి అమ్మవారికి పూజలు చేశారు.గన్ని కృష్ణతో పాటు ఆయన కుమార్తె అన్నె స్మిత హెూమం కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గన్ని కృష్ణ మాట్లాడుతూ అమ్మవారికి ప్రీతిపాత్రమైన మూలా నక్షత్రం రోజున ప్రతి ఏటా చండీహెూమం నిర్వహిస్తున్నా మన్నారు.దేశం,రాష్ట్రం, రాజమండ్రి ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఈహెూమం చేశామన్నారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని గన్నికృష్ణ, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రారంభించారు.అన్న ప్రసాద వితరణకు భారీగా భక్తులు తరలి రావడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్టాల్స్ ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేశారు.42వ వార్డు ప్రజలు తరలివచ్చి అమ్మవారికి పూజలు చేసి ప్రసాదాన్ని స్వీకరించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, జిఎస్ఎల్ మెడికల్ కాలేజీ చైర్మన్ డాక్టర్ గని భాస్కరరావు, నగర ప్రముఖులు అన్నె శ్రీరంగనాయకుల ప్రభు, గన్ని కృష్ణ అల్లుడు అన్నె రామకృష్ణ, మాజీ ఎంపి మార్గాని భరత్,మాజీ ఎమ్మెల్యేలు రౌతు సూర్యప్రకాశరావు,జక్కంపూడి రాజా,మాజీ





మేయర్ పంతం రజనీ శేషసాయి, మాజీ రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి,కొవ్వూరు టూ మెన్ కమిటి సభ్యులు జొన్నలగడ్డ చౌదరి,రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు యర్రా వేణుగోపాల్ రాయుడు, బొదులూరి వెంకటేశ్వరరావు,రాష్ట్ర కార్యదర్శి కాశినవీన్ కుమార్,జనసేన నగర అధ్యక్షుడు వై.శ్రీనివాస్, ఎఎంసి చైర్మన్ మార్ని వాసుదేవరావు,మాజీ డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు,నగర ప్రముఖులు కోనేరు మురళి,తెదేపా పార్టీ నాయకులు వర్రే శ్రీనివాసరావు, వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు సిసిసి ఎండి పంతం కొండలరావు,అయ్యల గోపి,గంగిన హనుమంతరావు, నీరుకొండ వీరన్న చౌదరి, పెండ్యాల రామకృష్ణ,మజ్జి రాంబాబు, పట్టపగలు వెంకటరావు,బుడ్డిగ రాధా,ఉప్పులూరి జానకిరామయ్య బివిఎం మురళి,బొమ్ముల దత్తు, కరుటూరి రాము, గగ్గర సూర్యనారాయణ, ఆళ్ల ఆనందరావు, జక్కంపూడి అర్జున్, కంటిపూడి శ్రీనివాస్, నిమ్మలపూడి గోవింద్,గంగిన నారాయణరావు, శెట్టి జగదీష్, సంసాని ప్రసాద్,మళ్ళ వెంకట్రాజు,ఎస్ఎ గఫూర్, కాతేరు రవి,వంక శ్రీనివాస్ చౌదరి, పేపర్ మిల్ శేఖర్, వాకచర్ల కృష్ణ,పాలవలస వీరభద్రం,మొకమాటి సత్యనారాయణ,రెడ్డి పార్వతి, సింహాద్రి కోటిలింగేశ్వరరావు,జమ్మి సత్యనారాయణ, యెనుముల రంగబాబు,పోలాకి పరమేష్, కట్టా సూర్యప్రకాశరావు,పడాల శ్రీనివాస్, పిల్లి శ్యామ్ కుమార్,యర్రమోతు ధర్మరాజు,కరగాని వేణు,వానపల్లి శ్రీనివాస్,చెరుకూరి రామారావు, దేవరపల్లి కృష్ణ,తలారి ఉమాదేవి,తలారి భగవాన్,బెజవాడ రాజ్ కుమార్,కోసూరి చండీప్రియ,బూర రమేష్ ప్రసాద్,గొర్రెల సురేష్,ఉర్లంకల లోకేష్,కడలి రామకృష్ణ,బివిఎన్ రెడ్డి,రఫిక్ రాజా, మార్ని సతీష్, బిక్కిన రవి,అంజి,పాలవలస బ్రహ్మాజీ, చోడిశెట్టి వెంకన్న,గొర్రెల రమణ,గన్ని పట్టాభి,ఎం .బ్రహ్మయ్య,మాటూరి రంగారావు, ముప్పన ప్రభాకర్,బిక్కిన సాంబ,పెనుగొండ రామకృష్ణ, సింహా నాగమణి,చిన్న, కంచిపాటి గోవింద్,,శ్రీకన్య పెద్దిరాజు,ఇసుకపల్లి సుబ్రహ్మణ్యం,మర్రి దుర్గా శ్రీనివాస్,జవ్వాది మురళీకృష్ణ,యిన్నమూరి రాంబాబు,మాలే విజయలక్ష్మి, తురకల నిర్మల, వై.శ్రీనివాస్, వైవిడి ప్రసాద్,భాషా లిమ్రా,దండమూడి ప్రసాద్,మాటూరి సిద్దార్ధ,రామినేని మస్థాన్ చౌదరి,సూరంపూడి శ్రీహరి,పల్లి సాయి,దాస్యం ప్రసాద్,తుల్లి పద్మావతి,మాలే విజయలక్ష్మి, ఆర్.సుబ్బారావు,శీలం గోవింద్,రాయి అప్పన్న,గండేబత్తుల రామకృష్ణ,కట్టా సత్యనారాయణ,మార్గాని సురేష్, కానుబోయిన సాగర్,కేదారశెట్టి రమణ,మద్ది నారాయణ రావు,కాదా ఈశ్వరరావు, అర్యాపురం బ్యాంక్ డైరెక్టర్ బుడ్డిగ రవి,దాలిపర్తి వేమన, కడియాల రాజశేఖర్,ఇందీవర శ్యామ్,కొయ్యానకుమారి,కుక్కా తాతబ్బాయి,బొంత, మురుకర్తి,తక్కశిల పూర్ణ,లద్దిక మల్లేష్,వారాది నాగబాబు, బిజెపి ఆచారి,దమర్ సింగ్ బ్రహ్మాజీ,పిన్నింటి రవి శంకర్, కాట్రు లక్ష్మస్వామి, కవులూరి వెంకట్రావు,బర్ల గిరిజ, సింహాద్రి సతీష్, పువ్వల జయరామ్,నల్లం ఆనంద్, వింజమూరు సత్యనారాయణ,రేవాడ సత్యనారాయణ,జాలెం అన్వేష్,కాళీపట్నం మణికంఠ కాళీపట్నం, విశ్వనాథరాజు, బుడ్డిగ రవి తదితరులు పాల్గొన్నారు.

# స్థలవివాదంలో నాకు న్యాయం చెయ్యాలి

**నా స్థలంలో నిర్మించిన షాపులకు ముందు అక్రమ నిర్మాణాలు ఆపాలి.**

**కట్టడాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి**

**నా పితరుల నుంచి సంక్రమించిన ఆస్తిని మా కుటుంబానికి ఇవ్వాలి.**

**నిందితుల పక్షాన కొమ్ము కాస్తున్న బొమ్మూరు పోలీసులు**

**పోలీసుల తీరు పై జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేస్తాం..**

**బాధితుడు టేకుమూడి గణేష్ ఆరోపణ**

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** నా పితరులు నుంచి సంక్రమించిన స్థలంలో షాపుల ముందు ఏవిధమైన డాక్యుమెంట్లు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నా వారి పై చర్యలు తీసుకోవాలని రాజమహేంద్రవరం కొత్తపేట కు చెందిన టేకుమూడి గణేష్ ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం రాజమహేంద్రవరం అవ రోడ్డు నుంచి ఎన్.హెచ్-5 రోడ్డును వెళ్ళే 100 అడుగుల రోడ్డు లో సర్వే నెం. 315/1,315/2 సర్వే నెంబర్లులో గల భూమిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన అమ్మమ్మ జుత్తుగ వెంకాయమ్మ, భర్త రాఘవయ్య,ల నుంచి వారసత్వంగా మా కుటుంబానికి ఆస్తి సంక్రమించినట్లు తెలిపారు. ఈ భూ వివాదంపై లోక్ అదాలత్ కోర్టులో ప్రిన్సిపల్ సీనియర్



సివిల్ జడ్జి కోర్టు రాజమండ్రిలో ఓ.ఎస్.నెం. 707/2010పై లోక్ అదాలత్ నెం. 1568/2015 రు పరిష్కారం ద్వారా సర్వే నెం. 315/1, విస్తీర్ణం య. 0.50 సెంట్లు భూమి మాకే హక్కు ఉందని తీర్పు ఇచ్చారని తెలిపారు. తమ భూమికి ముందు ఉన్న ప్రభుత్వ స్థలంలో ఏ విధమైన డాక్యుమెంట్లు లేకపోయినప్పటికీ దంగేటి సత్యనారాయణ, దంగేటి హేమంతరావు, మరో ఆరుగురు అక్రమ నిర్మాణాలు చేపట్టారని తెలిపారు.వాటిని అడ్డుకున్న తనపై అందరూ కలిసి మూకుమ్మడిగా దాడి చేశారని పేర్కొన్నారు. ఈ సంఘటనపై బొమ్మూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశానని వివరించారు. తాను చేసినప్పటికీ ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేయలేదని, నిందితులకు పోలీసులు కొమ్ము కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భూ వివాదం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మూడు సార్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయితే కలెక్టర్ కార్యాలయం సిబ్బంది కూడా పట్టించుకోలేదని తెలిపారు. రాజమహేంద్రవరం రెవెన్యూ అధికారి ద్వారా ప్రభుత్వ సర్వేయర్ కే.శ్రీలక్ష్మి వచ్చి సర్వే చేయగా సర్వే నెం. 315/1, విస్తీర్ణం య. 0.50 సెంట్లు భూమికి మేము దరఖాస్తు చేసుకొగా సర్వేయరు మాకు సర్వే నెం. 315/1, విస్తీర్ణం య. 0.70 సెంట్లు లకు సర్వే రిపోర్టు ఇచ్చారని అన్నారు. ఈ సర్వే నెంబరు 315/1 భూమిలో మురుగు కాలువకు యిరువైపుల రోడ్డు ఉందని వివరించారు. దీనికి సంబంధించిన భూమి మా భూమిలో కలిపి సర్వే చేస్తున్నారని అన్నారు. మాకు వారసత్వంగా సంక్రమించిన భూమిపై మళ్ళీ సర్వే చేసి తమ భూమిని తమకు అప్పగించాలని కోరారు.

## మండలంలో వీధి కుక్కల బెడద భయబ్రాంతులకు గురవుతున్న ప్రజలు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రం నాలుగు బొమ్మల సెంటర్ నందు వీధి కుక్కల బెడద అధికమైంది. కుక్కలు గుంపులు,గుంపులుగా స్వైరవిహారం చేస్తూ చిన్నా పెద్ద అని తేడా లేకుండా దాడి చేస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. దీంతో రోడ్లమీద ప్రయాణించాలంటేనే ప్రజలు భయాబ్రాంతులకు గురవుతున్నారు. మండలంలో పలు గ్రామాల్లో కుక్కల సంతతి భాగా పెరిగింది. కుక్కలను బంధించి అటవీ ప్రాంతంలో విడిచిపెట్టాలని లేదా దూర ప్రాంతంలో వదిలివేయాలిని మండల ప్రజలు కోరుతున్నారు. కుక్కలను చంపకుండా వాటి సంతతిని పెరగకుండా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాల్సి ఉండగా వాటిని సైతం ఎక్కడా అమలు చేసిన దాఖాలాలు అధికారుల్లో లేవని ప్రజలు వాపోతున్నారు. ఏదో ఒకచోట కుక్కలు కరిచాయంటూ పలువురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్యం చేయించుకుంటున్నారు. ఇదే తరహాలో మండల వైద్యాధికారి జివికె చైతన్య పీహెచ్‌సీలలో పదుల సంఖ్యలో వచ్చిన బాధితులకు చికిత్స తీసి పంపుతున్నారు. కుక్కలను చంపవద్దని అధికారులు చెబుతున్నా వాటి సంతానం వృద్ధి చెందకుండా ఆరోగ్యశాఖ సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ చర్యలు తీసుకోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. కుక్కల భయానికి ఇంటి నుండి చిన్నారులను బయటకు పంపలేక,కర్ర సహాయంతో తప్ప బయటకు రాలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆయా గ్రామాల ప్రజలు పేర్కొంటున్నారు. వీధి కుక్కలు చిన్నారులను వెంటాడుతూ గాయపరుస్తున్న వైనం ఎదురవుతూనే ఉందని మండల ప్రజలు అంటున్నారు.

## ఘనంగా జరిగిన డా.బాబా సాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర ప్రదర్శనలు


**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలంలోని ప్రజలు భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావి డా.బాబా సాహెబ్ అంబేద్కర్ యొక్క జీవిత చరిత్రను తెలుసుకోవాలనే ఉద్దేశంతో బాబా సాహెబ్ డా.అంబేద్కర్ యొక్క జీవిత చరిత్రను తెలిపేలా సంఘం శరణం గచ్చామి అనే శీర్షికతో ప్రదర్శనను ముగ్గుళ్ళ గ్రామంలో బుద్ధవనం వ్యవస్థాపకుడు వనరాజు ఆధ్వర్యంలో



నాటకాన్ని ప్రదర్శనను ఏర్పాటు చేశారు.ఆ కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు విచ్చేసి ఆ నాటకాన్ని వీక్షించారు.ముగ్గుళ్ళ గ్రామంలో చేసిన ప్రదర్శనను వీక్షించిన సింగవరం గ్రామానికి చెందిన బందిల దుర్గాప్రసాద్ ఆ ప్రదర్శనకు ముగ్ధదయ్యి ఆ రాత్రికి రాత్రే కార్యాచరణ చేసి మరుసటి రోజు రాత్రికి ఆయన ఆధ్వర్యంలోనే సింగవరం గ్రామంలో నాటక ప్రదర్శన ఏర్పాటు చేయించినట్లు తెలియజేశారు.ఇప్పటి వరకు తెలియని ఎన్నో విషయాలు ఈ నాటక ప్రదర్శన ద్వారా తెలుసుకున్నందుకు ప్రజలు ఆనంద వ్యక్తం చేశారని అందుకు చాలా సంతోషంగా ఉన్నదని,ఈ నాటక ప్రదర్శనను ఆదరించి వీక్షించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ ముగ్గుళ్ళ గ్రామంలో అధ్యక్షత వహించిన బుద్ధవనం వ్యవస్థాపకుడు వనరాజు మరియు సింగవరం గ్రామంలో అధ్యక్షత వహించిన బందిల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ వీరికి సహకరించిన ముగ్గుళ్ళ,సింగవరం,వంగలపూడి గ్రామాల అంబేద్కర్ యూత్ సభ్యులకు కృతజ్ఞతలు" తెలిపారు.డా.బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత మాత్రమే కాదని దేశంలోని ఎన్నో సమస్యలపై ప్రజలందరి పక్షంగా ఆయన పోరాటం చేసి అందరికీ మంచి చేశారని కానీ ఈనాడు కొందరు ఆయనను కొన్ని కులాలకు మాత్రమే నాయకుడుగా చూపించే ప్రయత్నం జరుగుతున్న నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ కూడా ఆయన జీవిత చరిత్రను తెలుసుకోవాలని.అప్పుడు ఆయనకోసం,ఆయన చేసిన పోరాటాలు,త్యాగాలు,దేశాభివృద్ధికి ఆయన చేసిన కృషి తెలుస్తుందని వనరాజు తెలియజేశారు.

## చిరంజీవికి బాలకృష్ణ బేషరతుగా క్షమాపణ చెప్పాలి.

**ఆంధ్రప్రదేశ్ స్టేట్ కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ ముద్దాల తిరుపతిరావు (అను)**



**బొమ్మూరు రూరల్,విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి రూరల్ బొమ్మూరులో యువకాపునాడు రాష్ట్ర అధ్యక్షులు ముద్దాల తిరుపతిరావు (అను) ఆధ్వర్యంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో యువ కాపునాడు జాతీయ కార్యదర్శి ముత్యాల పోసి కుమార్ మాట్లాడుతూ బాలకృష్ణ చట్టసభల్లో ఉండటం రాష్ట్ర దౌర్భాగ్యమని అన్నారు. తడాల విష్ణు చక్రవర్తి మాట్లాడుతూ కాపుల ఆరాధ్య దైవం అయినటువంటి చిరంజీవి ని అనుచిత వ్యాఖ్యలు చేసిన బాలకృష్ణ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని,అసెంబ్లీలో బాలకృష్ణ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఉద్దేశ పూర్వకంగా సైకో అని ప్రస్తావించడాన్ని తీవ్రంగా ఖండించారు.ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నా సరే పవన్ కళ్యాణ్ గాని, నాగబాబు స్పందించక పోవడం దురదృష్టకరమైన సంఘటనని ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాలని లేనిపక్షంలో యువ కాపునాడు తరుపున ఉద్యమానికి వెనుకాడబోమని యువకాపునాడు నేతలు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశంలో కార్యకర్తలు,ముఖ్యులు పాల్గొన్నారు.

## ఎడిటర్ వాయిస్

# ఇజ్జత్ తీసుకుంటున్న ట్రంప్

2024లో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత డొనాల్డ్ ట్రంప్ మరోసారి అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. దీంతో అమెరికన్ల పరిస్థితి పెనం పైనుంచి పొయ్యిలో పడినట్లయింది. పాలన పిచ్చోడి చేతిలోకి చేరింది. ఎప్పుడు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటాడో తెలియడం లేదు. అమెరికా ఫస్ట్ అంటూ వారికి మేలు కన్నా కీడే ఎక్కువ చేస్తున్నాడు. అమెరికన్ల ఉద్యోగాలు భారతీయులు కొట్టేస్తున్నారన్న అక్కసుతో మొదట భారతీయులను ఉద్యోగాల్లోకి తీసుకోవద్దని కంపెనీలకు హుకూం జారీ చేశారు. తాజాగా హెచ్?1బీ వీసాల చార్జీలు లక్ష డాలర్లకు పెంచాడు. మరుసటి రోజే ఈ రూల్ కొత్తవారికే అని సవరించాడు. తాజాగా హెచ్?1బీ లాటరీ విధానంలోనూ మార్పు చేయడానికి సన్నాహాలు చేస్తున్నాడు. ఈ కొత్త ప్రతిపాదనలు ఉన్నత నైపుణ్యం ఉన్న విదేశీ నిపుణుల ఎంపికకు ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు, స్థానిక అమెరికన్ ఉద్యోగులకు మెరుగైన అవకాశాలు కల్పించే లక్ష్యంతో రూపొందుతున్నాయి. ఈ సంస్కరణలు లాటరీ విధానాన్ని సమూలంగా మార్చడం, వేతన స్థాయి ఆధారంగా దరఖాస్తులను వర్గీకరించడం వంటి కీలక అంశాలను కలిగి ఉన్నాయి.డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్) ప్రస్తుత లాటరీ విధానాన్ని తొలగించి, ఉన్నత నైపుణ్యం గల విదేశీ నిపుణులను ఆకర్షించేందుకు కొత్త విధానాన్ని ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. ఈ కొత్త విధానం కింద దరఖాస్తుదారుల వేతన స్థాయిని ఆధారంగా చేసుకుని నాలుగు వర్గాలుగా (లెవల్?1 నుంచి లెవల్4) విభజించి, ఉన్నత వేతనం పొందే అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వనున్నారు. ఈ చర్య ద్వారా అమెరికన్ ఉద్యోగులకు పోటీని తగ్గించి, అధిక నైపుణ్యం గల విదేశీయులను మాత్రమే ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.కొత్త నిబంధనలు 2026 ఆర్థిక సంవత్సరం నుంచి అమల్లోకి వస్తే, హెచ్?1బీ ఉద్యోగులకు చెల్లించే వేతన వ్యయాలు గణనీయంగా పెరుగుతాయని డీహెచ్ఎస్ అంచనా వేసింది. 2026లో ఈ వ్యయం 502 మిలియన్ డాలర్లకు చేరుతుందని, ఆ తర్వాత 2027లో 1 బిలియన్ డాలర్లు, 2028లో 1.5 బిలియన్ డాలర్లు, 2029లో 2 బిలియన్ డాలర్లకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ పెరుగుదల అమెరికా ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా టెక్నాలజీ, ఇంజనీరింగ్ రంగాలపై గణనీయమైన ప్రభావం చూపనుంది.ఈ సంస్కరణలను 2026 నుంచి అమలు చేయడానికి ప్రణాళికలు రూపొందుతున్నాయి. అయితే, ఈ మార్పులు అమల్లోకి రావడానికి ముందు ఫెడరల్ రిజిస్ట్రార్ ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించడం, రాజకీయ, ఆర్థిక సవాళ్లను అధిగమించడం అవసరం. ముఖ్యంగా, ఈ సంస్కరణలు అమెరికన్ కంపెనీలు, విదేశీ నిపుణుల ఆకర్షణపై ఎలాంటి ప్రభావం చూపుతాయనేది కీలక చర్చనీయాంశంగా ఉంది.హెచ్?1బీ వీసా సంస్కరణలు అమెరికా ఆర్థిక వ్యవస్థలో నైపుణ్యం ఆధారిత ఉద్యోగాలను మెరుగుపరచడం, స్థానిక ఉద్యోగులకు ప్రాధాన్యం ఇవ్వడం లక్ష్యంగా కనిపిస్తున్నాయి. అయితే, ఈ మార్పులు అమలు చేయడంలో వేతన వ్యయాల పెరుగుదల, కంపెనీలపై ఆర్థిక భారం, విదేశీ నిపుణుల ఆకర్షణలో సమతుల్యతను కాపాడటం కీలకం. ఈ ప్రతిపాదనలు విజయవంతంగా అమలైతే, అమెరికా శ్రామిక శక్తిలో నైపుణ్యం ఆధారిత మార్పులకు బాటలు వేయవచ్చు. మరో వైపు మెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, సెప్టెంబర్ 19, 2025న హెచ్?1బీ వీసాలకు ఏడాదికి లక్ష డాలర్ల ఫీజు విధించే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. ఇది ముఖ్యంగా టెక్ రంగంలోని భారతీయ ?ఐటీ కంపెనీలపై దెబ్బ తీసింది. అయితే, 24 గంటల్లోనే వైట్ హౌస్ ప్రకటన విడుదల చేసి, ఈ ఫీజు కేవలం కొత్త అప్లికేషన్లకు మాత్రమే వర్తిస్తుందని, ఇప్పటికే ఉన్న వీసాలు లేదా రెన్యూవల్స్‌కు కాదని వివరించింది. తర్వాత ఒక్కసారి చెల్లిస్తే సరిపోతుందని పేర్కొంది. ఈ మార్పు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) వంటి కంపెనీలు అమెరికాలో ఆధారంగా ఉన్న హెచ్?1బీ ప్రోగ్రామ్‌పై ఆధారపడటం వల్ల వచ్చిందని అంచనా. టీసీఎస్ 2025లో 5 వేలకి పైగా హెచ్?1బీ వీసాలు పొందింది, ఇది అమెరికన్ టెక్ జాయింట్స్‌తో పోటీ పడుతున్నది.ట్రంప్ హెచ్?1బీ వీసా చార్జీల నిర్ణయం తర్వాత, టాటా గ్రూప్‌కు చెందిన ఎయిర్ ఇండియా, 46 బిలియన్ డాలర్ల విలువైన బోయింగ్ 787 డ్రీమ్‌లైనర్‌ల కొనుగోలు ఒప్పందాన్ని రద్దు చేసింది. ఇది 10 లక్షల మందికి ఉద్యోగాలు సృష్టించేదని అంచనా. రద్దుకు మూడు కారణాలు చూపింది. మొదటిది సేఫ్టీ ? జూన్ 2025లో జరిగిన బోయింగ్ 787 ప్రమాదం (అహ్మదాబాద్‌లో 240 మంది మరణాలు) తర్వాత డ్రీమ్‌లైనర్‌ల సురక్షితతపై సందేహాలు పెరిగాయి. రెండోది క్వాలిటీ ? బోయింగ్‌లో డీఐఈ (డైవర్సిటీ, ఈక్వాలిటీ, ఇంక్లూజన్) పాలసీలు క్వాలిటీని దెబ్బతీస్తున్నాయని టాటా వాదన. మూడోది జియోపాలిటిక్స్ ? ట్రంప్ 50% టారిఫ్‌లు విధించడం, అమెరికా వ్యాపారం భారత్‌కు లాభదాయకం కాదని. ఇది అమెరికాకు పెద్ద దెబ్బ, ఎందుకంటే ఇతర కంపెనీలు కూడా ఇదే కారణాలు చెప్పి ఒప్పందాలు రద్దు చేయవచ్చు.ఇదే సమయంలో అమెరికాలోని అమెజాన్, గూగుల్, ఆపిల్, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలు హెచ్?1బీ మార్పుకు వ్యతిరేకంగా స్పందించాయి. అమెజాన్ 10 వేలకుపైగా హెచ్?1బీ వీసాలు పొందిన అగ్రస్థానంలో ఉంది. ఈ కంపెనీలు ఉద్యోగులకు 'సెప్టెంబర్ 21 ముందు అమెరికాకు తిరిగి వచ్చేయండి' అని మెమోలు జారీ చేశాయి, లేకపోతే రీ?ఎంట్రీ డినైల్ అవుతుందని హెచ్చరించాయి. వాటి భారతీయ ఉద్యోగులు దేశం వదిలేసి భారత్‌లోనే జీసీసీ(గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్) పెట్టుకుంటామని హానికర పరిణామాలు హెచ్చరించాయి. ఇది ట్రంప్‌కు దిగిరాక తప్పలేదు, ఎందుకంటే ఈ కంపెనీలు అమెరికా ఎకానమీకు కీలకం.ట్రంప్‌లు భారత్‌తో వాణిజ్య సంబంధాలు బలోపేతం చేయాలని ఆహ్వానించినప్పటికీ, పీయూష్ గోయల్‌ను పంపకుండా కేంద్రం అతడినే పంపింది. తాత్కాలికంగా భారత్‌కు దెబ్బ తగినప్పటికీ, దీర్ఘకాలంలో అమెరికాకే నష్టం. oooo



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# ఆధునిక భారతదేశానికి రూపశిల్పి



ఆయన పేరు మీద ఒక్క జీవిత చరిత్ర లేదు. పాఠశాలల సిలబస్‌లో ఆయన రచనల ప్రస్తావన లేదు. చివరి ముగ్గురు వైస్రాయ్‌లకు వారి రాజ్యాంగ సలహాదారుగా సేవలందించిన ప్రతిభా శాలి, సమర్థ అధికారి ఆయన. స్వతంత్ర భారత దేశంలో, అధికార బదిలీల కీలక పాత్ర ధారిగా, కొత్తగా ఏర్పడిన రాష్ట్రాల శాఖ కార్యదర్శిగా, తరువాత ఒడిశా గవర్నర్‌గా పని చేశాడు. దేశం లోని ఒక చిన్న గ్రామంలో జన్మించిన ఆయన అసమాన ప్రతిభతో అత్యున్నత స్థాయి భారతీయ అధికారిగా ఎదిగాడు. ఆయనే ఆధునిక భారతదేశానికి రూపశిల్పి వి. పి. మీనన్. వప్పల పంగుణ్ణి మీనన్ (1893 సెప్టెంబరు 30 – 1965 డిసెంబరు 31) భారతీయ సివిల్ సర్వీసెస్ అధికారి. ఆయన భారత దేశపు చిట్ట చివరి లిన్లిత్‌గో, వేవెల్, మౌంట్ బాటన్ అనే చివరి ముగ్గురు వైస్రాయ్‌లకు రాజ్యాంగ సలహాదారు అయ్యాడు. రాజ్యాంగ సలహాదారుగా, రాజకీయ సంస్కరణల కమిషనర్ గానూ పని చేశాడు. బ్రిటీష్ ప్రభుత్వం నుంచి బ్రిటీష్ ఇండియాకు స్వతంత్రం రావడం లో అత్యంత కీలకమైన అధికార బదిలీలోని భారత విభజన, భారత స్వాతంత్ర్య చట్టం, భారతదేశ ఏకీకరణ, భారత రాజ్యాంగ రచన వంటి అంశాల్లో బ్రిటీష్ ప్రభు త్వానికి, కొత్తగా ఏర్పడిన భారత ప్రభుత్వానికి సహకరిస్తూ కీలక బాధ్యతలు నిర్వర్తించాడు. బ్రిటీష్, భారతీయ అధికారు లచే విశ్వసించ బడిన మీనన్ ఒక సామాన్య కుటుంబం నుండి వచ్చాడు. ఒట్టప్పలం లోని పనమన్న వద్ద 1893 సెప్టెంబరు 30న జన్మించాడు. 13 సంవత్సరాల వయస్సులో, నిర్మాణ కార్మికుడిగా, బొగ్గు గని కార్మికు డిగా, ఫ్యాక్టరీలో వరుసగా పని చేయడానికి పాఠశాలను విడిచి పెట్టాడు. 8వ తరగతి వరకు మాత్రమే చదివిన మీనన్, రెండు వేళ్లతో టైప్ చేయడం నేర్చిన తరువాత, 1929లో సిమ్లాలో భారత పరిపాలనలో హోం శాఖలో గుమాస్తాగా ఉద్యోగం లో చేరాడు.1947 నాటికి, మీనన్ వైస్రాయ్ సిబ్బందిలో అత్యంత సీనియర్ పోస్టుకు ఎదిగాడు, మౌంట్ బాటన్ విశ్వాసాన్ని, ప్రేమను పొందాడు. స్వాతంత్ర్యానికి ముందు భారత గవర్నర్ జనరల్‌కు రాజ్యాంగ సలహాదారుగా మారారు. అంతకు ముందు, బ్రిటిష్ వలస రాజ్యాల సంస్కరణ కార్యాల యంలో అనేక ముఖ్యమైన పదవులను నిర్వహించాడు. 1942–47 మధ్య సంస్కర ణల కమిషనర్‌గా పనిచేశాడు. 1946లో బ్రిటిష్ వైస్రాయ్‌కు రాజ కీయ సంస్కరణల కమిషనర్‌గా నియమితు డయ్యాడు. 1947–51 సంవత్స రాలలో రాష్ట్ర మంత్రిత్వ శాఖలో కార్యదర్శిగా నియమిం చ బడ్డాడు. మౌంట్ బాటన్ ప్రణాళికకు ప్రత్యామ్నాయంగా దేశ విభజ నకు సంబంధించి ఆయన రూపొందించిన ముసాయిదా, ముఖ్యంగా ముగ్గురు ప్రముఖులు...నెహ్రూ, పటేల్, మౌంట్ బాటన్ల ఏకకాల ఆమోదం పొందింది. భారత బ్రిటిష్ ప్రభుత్వానికి రాజ్యాంగ సలహా దారుగా, స్వాతంత్ర్యం అనంతరం, అధికార మార్పిడి, రాష్ట్రం యొక్క రాజ్యాంగ విషయాలు, ప్రధానంగా సార్వ భౌమాధికారం, పాలన, ఫెడరల్ యూనియన్, యూనిట్ల మధ్య అధికార పంపిణీకి సంబంధిం చిన విధానాలపై మీనన్ చేసిన కృషి అనన్య సామాన్యం. భారత దేశానికి స్వాతంత్ర్యానికి దారితీసిన ప్రసిద్ధ ప్రణాళికను సిద్ధం చేసింది మీనన్. తన పుస్తకం 'ట్రాన్స్‌ఫర్ ఆఫ్ పవర్ ఇన్ ఇండియా'లో, ప్రత్యామ్నా య ముసాయిదా ప్రణాళికను సిద్ధం చేయడానికి తనకు రెండు లేదా మూడు గంటలు మాత్రమే సమయం ఎలా పట్టిందో గ్రంథస్థం చేశాడు. ఆయన ప్రణాళికను పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, మహ మ్మద్ అలీ జిన్నా అంగీక రించారు. మీనన్ సర్దార్ పటేల్‌తో కలిసి 500 కంటే ఎక్కువ రాచరిక రాష్ట్రాలను యూనియన్ ఆఫ్ ఇండియాలో విలీనం చేయడం పై పనిచేశాడు. ఈ విషయంలో వాస్తవంగా పటేల్ కన్నా మీనన్ చేసిన కృషియే ఎక్కువ. మంత్రిత్వ శాఖ మరియు వివిధ భారతీయ రాచరిక పాలనల మధ్య మంచి సంబంధాన్ని పెంపొందించ డానికి దౌత్యాన్ని ఉపయోగించాడు. పటేల్ రాయబారిగా వ్యవహ రించాడు. భావి భారత స్వతంత్ర దేశానికి ఫ్రేమ్ వర్క్‌ను రూపొందించడానికి అయిష్టంగా ఉన్న రాజులు, పాలకులతో ఒప్పందాలు కుదుర్చు కున్నాడు. మీనన్ తన రచనలైన రెండు సంపుటాలలో స్వతంత్ర్య భారతదేశం, పాకిస్తాన్ రెండు సార్వభౌమ రాజ్యాల ఆవిర్భావానికి దారి తీసిన సంఘటనల చారిత్రక నేపథ్యం వివరించారు. 500 పైగా రాచరిక రాష్ట్రాలను స్వతంత్ర భారత దేశంలో విలీనం చేయ డంలో ఉక్కు మనిషి సర్దార్ పటేల్ కు సహాయం చేసిన ఘనత వహించిన మీనన్ కు దక్కాల్సిన గుర్తింపు దక్కలేదు. ఆయన పేరు మీద ఒక్క జీవిత చరిత్ర లేదు. పాఠశాల సిలబస్‌లో ఆయన రచనల ప్రస్తావన లేదు. ఆయన స్థాపించిన విపి మీనన్ అవార్డు మాత్రమే గుర్తుగా ఉంది. బ్రిటీష్ మరియు స్వతంత్ర భారత దేశ సమర్థ అధికారి, డిసెంబర్ 31, 1965న 72 సంవత్సరాల వయస్సులో బెంగళూరులోని కంటోన్మెంట్‌లోని కుక్ టౌన్‌లో మరణించాడు.

# భాషలను సజీవంగా ఉంచేది అనువాదం




అనువాదం అంటే సంస్కృత భాషలో పునఃకథనం అని అర్థం. ఒకరు చెప్పిన దానిని మరొకరు చెప్పడం అన్నమాట. ఆధునిక యుగంలో ఒక భాషలో చెప్పిన విషయాన్ని మరొక భాషలో చెప్పడం అనే ప్రక్రియకు "అనువాదం" అనే పేరు స్థిరపడి పోయింది.ప్రపంచ దేశాలలోని ఒకరికొకరు అర్థం చేసుకునేందుకు సహకరించే ముఖ్యమైన అనువాద క్రియకు సంవత్సరంలో ఒక రోజు కేటా యించాలని అంతర్జాతీయ అనువాదకుల సమాఖ్య నిర్ణయించింది. అంతర్జాతీయ అనువాద దినోత్సవం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 30న నిర్వహించబడుతుంది. లాటిన్ మరియు హిబ్రూ నుండి గ్రీకు భాషలోకి బైబిల్ ను అనువదించిన సెయింట్ జెరోమ్ గుర్తుగా ఈ దినోత్సవం జరుపుకుంటారు. జెరోమ్ సెప్టెంబర్ 30, 420 న మరణించాడు. అనువాద క్రియ ఎంతటి ముఖ్యమైనదో 1953లోనే ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ట్రాన్స్‌లేటర్స్ గుర్తించారు. అంతర్జాలం ప్రపంచాన్ని ఓ కుగ్రామంలో మార్చి వేసిన ఈ తరుణంలో ఒకరి భాష ఒకరు అర్థం చేసుకోవాల్సిన, మాట్లాడు కోవాల్సిన ఆవశ్యకత పెరిగింది. ఈ క్రమంలోనే మే 24, 2017న యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ సెప్టెంబరు 30న అంతర్జా తీయ అనువాద దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయిస్తూ దీనికి ఆమోదాన్ని తెలిపింది. అంతర్జాతీయ అనువాద దినోత్సవాన్ని మొట్టమొదట 1991 లో ఫెడరేషన్ ఇంటర్నేషనల్ డెస్ ట్రాడక్టియర్స్ (ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ట్రాన్స్లేటర్స్) స్థాపించారు. ఎఫ్ ఐ టి అనేది ప్రపంచ వ్యాప్తంగా అనువాదకులు, వ్యాఖ్యాతలు మరియు పరిభాషకులను సూచించే అసోసియేషన్ల అంతర్జాతీయ సమ్మేళనం. అనువాదం అనేది అతి ముఖ్యమైనది. ప్రపంచంలోని దేశాలన్నీ ఒకరికొకరు అర్థం చేసుకు నేందుకు సహకరించేది అనువాదమే. ఎందుకంటే ప్రపంచంలోని ఒక్కో దేశంలో ఒక్కో భాష చెలామణిలో వుంటుంది. ఆయా భాషలను తమ సొంత భాషలోకి అనువదించి నపుడే వారికి విషయం అర్థం అవుతుంది. అలా అర్థం చేసుకున్నప్పుడే వివిధ దేశాల నాగరికతలు మనకు తేట తెల్ల మవుతాయి. అందుకే అనువాదం అనేది ఎంతో ప్రాముఖ్యాన్ని సంతరించు కున్నది. దేశాలను ఏకతాటిపైకి తీసుకు రావడంలో, అభివృద్ధికి దోహదం చేయడంలో మరియు ప్రపంచ శాంతి భద్రతలను బలోపేతం చేయడంలో అంతర్జాతీయ అనువాద దినోత్సవం ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. భాషా సేవా పరిశ్రమలో అనువాదకులు, వ్యాఖ్యాతలు మరియు ఇతరుల ముఖ్యమైన పనిని గుర్తించడానికి ఈ రోజు గొప్ప అవకాశాన్ని అందిస్తుంది. మారుతున్న కాలాలలో సాంస్కృతిక వార సత్వాన్ని ప్రోత్సహించడం". భాషల మధ్య సహకారాన్ని సులభతరం చేయడం, అభివృద్ధికి తోడ్పడటం మరియు ప్రపంచ శాంతి భద్రతలను బలోపేతం చేయడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ప్రస్తుత మరియు భవిష్యత్ మాట్లాడేవారికి భాషలను సజీవంగా ఉంచడానికి దేశీయ భాషలను పరి రక్షించడానికి, అట్టడుగు సంస్కృతులను రక్షించడానికి ఆధునిక కాలపు సాంకేతిక పురోగతిని ఉపయో గించు కోవచ్చు. ప్రపంచంలో 6,500 కు పైగా మాట్లాడే భాషలు ఉన్నాయి. భాషా అడ్డంకులను అధిగ మించడం సవాలుగా ఉంది. అనువాదకులు మరియు వ్యాఖ్యాతలు దీన్ని సులభతరం చేస్తారు. అనువాదం మరియు వ్యాఖ్యానం రెండు వేర్వేరు విషయాలు. అనువాదంలో వ్రాత పూర్వక పదం ఉంటుంది. వ్యాఖ్యానంలో మాట్లాడే పదం ఉంటుంది. ఒక పుస్తకం లేదా నివేదికను వేరే భాషకు మార్చాల్సిన అవసరం ఉంటే, అనువాదకుడు అవసరం. వ్యాఖ్యాతలు మాట్లాడే సమాచారాన్ని తీసుకొని మరొక భాషలో అర్థమయ్యేలా చేస్తారు. వ్యాఖ్యానం కేవలం మరొక భాషను తెలుసు కోవడం కాదు. వ్యాఖ్యాతలు సంస్కృతిని కూడా అర్థం చేసుకోవాలి. మానవ చరిత్రను పరిరక్షించడంలో అనువాదకులు కీలక ఏజెంట్లు. అనువాదకుడు మరియు వ్యాఖ్యాత అనేది ప్రజల మధ్య సంభాషణను సులభతరం చేసే ఒక లక్ష్యానికి అంకితమైన రెండు వృత్తులు. వ్యక్తులు ఒకరినొకరు బాగా అర్థం చేసు కోవడానికి సహాయ పడేటప్పుడు అనువాదకులు మరియు వ్యాఖ్యాతలు ఇద్దరూ అవసరం. ఒక విదేశీ దేశంలో కొత్త వ్యాపారాన్ని ప్రారంభించే టప్పుడు వారు వైవిధ్యం చూపుతారు. వారు ఆసుపత్రుల లోని రోగులకు, పాఠశాలల్లోని విద్యార్థులకు మరియు దేశ, విదేశాలలో పనిచేసే మీడియా ప్రతినిధులకు, కూడా సహాయం చేస్తారు. ఇప్పుడు ప్రపంచంలోని ఎన్నో భాషలకు చెందిన సాహిత్యం, ఇంకా ఆయా దేశాలు అనుసరించే చట్టాలు... తదితర విషయాలన్నీ కేవలం అనువాదంపైనే ఆధారపడి వున్నాయి. అవసరం ఉన్నందున, అనువాదకులు మరియు వ్యాఖ్యాతలకు అధిక డిమాండ్ ఉంది. యునైటెడ్ స్టేట్స్లో, అనువాదకుడు మరియు వ్యాఖ్యాత ఉద్యోగాలు 2024 నాటికి 29% పెరుగుతాయని భావిస్తున్నారు. అత్యధిక డిమాండ్ ఉన్న భాషలలో స్పానిష్, రష్యన్, ఫ్రెంచ్ మరియు జర్మన్ ఉన్నాయి. అరబిక్, చైనీస్, జపనీస్, హిందీ మరియు కొరియన్ భాషలలో క్రమంగా పెరుగుతున్న ఇతర భాషలు. ఇక అనువాదం ప్రక్రియను చూస్తే ఇదివరకు సంస్కృతం, ఆంగ్లం నుంచి మన తెలుగు భాష లోకి ఎన్నో నవలలు, గ్రంథాలు అనువదించ బడ్డాయి. అంతర్జా తీయంగా ప్రఖ్యాతి గాంచిన నవలలతో పాటు, పలు భారతీయ భాషల్లో కూడా జనరంజకంగా పేరొందిన ఎన్నో నవలలను తెలుగు రచయితలు మన భాషలోకి అనువదించారు. శరత్ చంద్ర ఛటర్జీ కలం నుండి జాలువారిన బెంగాలీ నవల "దేవదాసు"ని తెలుగులోకి అనువదించిన చక్రపాణి, తన రచనాశైలి ద్వారా అందులోని పాత్రలను అచ్చమైన తెలుగు సంప్రదాయానికి తగ్గట్టుగా మలిచి, శరత్‌బాబు తెలుగువాడే అన్న భావనను పాఠకులకు కలిగించడం విశేషం. అందుకే దేవదాసు నవలకు తెలుగులో కూడా బ్రహ్మరథం పట్టారు. భారత్, పాకిస్తాన్ విభజన నేపథ్యంలో రూపుదిద్దుకొని సంచలనాత్మకంగా నిలిచిన హిందీ రచయిత భీష్మ సహనీ నవల "తమస్".ఇదే నవలను శ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ తెలుగులోకి అనువదించారు. ప్రపంచ ప్రఖ్యాత రచయిత మక్సిమ్ గోర్కి కలం నుండి జాలువారిన అత్యద్భుత మైన రచన "మదర్". అమ్మ పలుమార్లు తెలుగులోకి అనువాద మయింది. సోవియట్ ల్యాండు నెహ్రు అవార్డు గ్రహీత మరియు స్వాతంత్ర్య సమర యోధులు క్రొవ్విడి లింగరాజు ఈ నవలను తెలుగులోకి అనువదించిన తీరు అమోఘం. క్రైస్తవ సాహిత్యంలో మానవత్వానికి, మనిషి మనుగడకు ఒక అర్థాన్నిచ్చిన కథ బెన్‌హర్. జనరల్ లూ వాలస్ కలం నుండి జాలువారిన ఇదే నవలను మాడభూషి కృష్ణప్రసాద్ తెలుగు లోకి అనువదించారు. టాల్‌స్టాయ్ కలం నుండి జాలువారి, ప్రపంచ సాహిత్య చరిత్రలోనే మైలురాయిగా నిలిచిన నవల "అన్నా కరేనీనా". ఇదే నవలను శ్రీ తాపీ ధర్మారావు గారు తెలుగులోకి అనువదించడం విశేషం. తెలుగు భాషలోకి అనువాదం అయినట్లుగా, తెలుగు నుండి ఇతర భాషలలోని అనువదింప బడిన రచనలు తక్కువ అనే చెప్పాలి. అను వాదాలను మూలరచనను యథాతథంగా తెలుగులోనికి తర్జుమా చేయడం ఒక పద్ధతి కాగా ఆ మూల రచన సారం చెడకుండా స్వేచ్ఛానుసరణ చేయడం ఇంకొక పద్ధతి. ఆంగ్ల మాధ్యమ చదువులో, తెలుగు రాష్ట్రాలలో స్వభాష నిర్లక్ష్యానికి గురవుతున్న వేళ.. తెలుగు భాషలో మరిన్ని అనువాద రచనలు రావాలని, ఇతర రాష్ట్రాల, దేశాల సాహిత్యం తెలుగు పాఠకులకు, ప్రజానీకానికి అందాలని ఆశిద్దాం.

## అన్న క్యాంటీన్ భవన నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**విశ్వం వాయిస్ న్యూస్ కొత్తపేట** కొత్తపేటలో నూతనంగా నిర్మిస్తున్న అన్న క్యాంటీన్ భవన నిర్మాణ పనులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సోమవారం పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అన్న క్యాంటీన్ అందుబాటులోకి వస్తే నిరుపేదలకు రూ.5లకే భోజనం అందుబాటులో ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. త్వరలోనే అన్న క్యాంటీన్ నిర్మాణం పూర్తి చేసి ప్రారంభిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.

## జ్ఞానానికి అధిష్టాన దేవత సరస్వతి దేవి....

**కొత్తపేట ఎమ్మెల్యే బండారు**



**విశ్వం వాయిస్ న్యూస్ కొత్తపేట** మందేశ్వర స్వామి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.. శరన్నవరాత్రులలో మూలా నక్షత్రం రోజు సరస్వతి దేవి అలంకారంలో అమ్మవారి దర్శనం,చిన్నారులకు అక్షరాభ్యాసం అత్యంత పవిత్రమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన మందపల్లి శ్రీ పార్వతీ సమేత మందేశ్వరస్వామి వారి ఆలయంలో సోమవారం మూలా నక్షత్రం సందర్భంగా పార్వతీ అమ్మవారిని సరస్వతీ దేవి గా అలంకరించి దేవస్థానం ఆధ్వర్యంలో సామూహిక ఉచిత అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే బండారు ముందుగా అమ్మవారిని దర్శించుకుని అనంతరం అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్నారు.చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మనిషి ఎదుగుదలకు జ్ఞానం ముఖ్యమని,జ్ఞానాన్ని అందించే తల్లి సరస్వతి దేవని వ్యాఖ్యానించారు. ఏడాదిలో రెండు రోజులు అక్షరాభ్యాసానికి ఎక్కువ ప్రాధాన్యత ఉంటుందని,మాఘ మాసంలో వచ్చే వసంత పంచమి,దసరా నవరాత్రులలో వచ్చే మూలా నక్షత్ర ఉన్న రోజుల్లో అక్షరాభ్యాసం చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు.ఎంతో పవిత్రమైన మందేశ్వర స్వామి ఆలయంలో సరస్వతి దేవి అలంకారంలో అనుగ్రహిస్తున్న పార్వతీ అమ్మవారి సన్నిధిలో ఇంతమంది చిన్నారులు అక్షరాభ్యాసం చెయ్యడం చాలా సంతోషాన్ని ఇస్తుందన్నారు. చిన్నారులంతా గొప్ప విద్యావంతులై రాణించాలని ఆశీర్వాదాలు అందజేశారు.అక్షరాభ్యాసంలో పాల్గొన్న వారందరికీ పుస్తకాలు, పెన్నులు అందజేశారు. ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన దేవస్థానం కార్యనిర్వహణాధికారి సురేష్, గ్రామ పెద్దలు తదితరులను అభినందించారు.

## కనెక్ట్ మొబైల్స్ షాపు ప్రారంభోత్సవానికి విచ్చేసిన బండారు శ్రీనివాస్




**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** రావులపాలెం మండలం రావులపాలెం లో విక్టరీ రెస్టారెంట్ పక్కన నూతనంగా ఏర్పాటుచేసిన కనెక్ట్ మొబైల్ ఈ రోజు ఓపెనింగ్ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ బండారు శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## జీఎస్టీ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే బండారు



**విశ్వం వాయిస్ న్యూస్ కొత్తపేట** సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్. కేంద్ర ప్రభుత్వం దసరా కానుకగా దేశ ప్రజలకు అందించిన నూతన జీఎస్టీ 2.0కు (జీఎస్టీ స్లాబుల తగ్గింపుకు) సంబంధించిన పోస్టర్ ను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సోమవారం వాడపాలెం ఎమ్మెల్యే వారి కార్యాలయం వద్ద ఆవిష్కరించారు. జీఎస్టీ స్లాబుల కుదింపు వల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు భారీగా ఆర్థికపరమైన ఊరట కలుగుతుందని ఆయన అన్నారు. మొత్తం 83 రకాల వస్తువులపై జిఎస్టి తగ్గింపు జరిగిందన్నారు. స్లాబుల తగ్గుదల సామాన్యులతో పాటు వ్యాపార వర్గాలకు మేలు చేసే విధంగా ఉందన్నారు.జీఎస్టీ స్లాబుల తగ్గుదలతో ప్రతీ కుటుంబానికి 15 వేల వరకు ఆదా అవుతుందన్నారు. ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం సామాన్యుల ప్రయోజనాల కోసమే పనిచేస్తుందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు.

## మంచి మనసుతో ఆర్థిక సహాయం అందించిన మంత్రి సుభాష్

### ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న రెండు కుటుంబాలకు చేయూత



**రామచంద్రపురం,సెప్టెంబర్ 29, విశ్వం వాయిస్ న్యూస్:** ఆర్థిక, అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఇరువురికి ఆర్థిక సహాయం చేసి, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఇరు కుటుంబాలకు ఆపన్న హస్తం అందించారు. రామచంద్రపురం మండలం, శీలం వారి సావరం గ్రామానికి చెందిన శ్రీనివాస్ మాణిక్యం కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా, శ్రీనివాస్ పరిస్థితిని స్థానిక కూటమి నాయకులు మంత్రి సుభాష్ దృష్టికి చేరవేయగా, విషయం తెలుసుకున్న మంత్రి తక్షణ సాయంగా రూ. 20 వేల చెక్కును అందించి కుటుంబానికి భరోసా కల్పించారు. అనంతరం ద్రాక్షారామం భీమేశ్వరుని ఆలయంలో అర్చకులుగా పనిచేస్తున్న నిరుపేద పురోహితులు కావులూరి సీతారాం అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో సతమత మవుతున్నారని విని, ఆయన దీన స్థితిని చూసి చలించిపోయిన మంత్రి సుభాష్ గత మూడు నెలలుగా ప్రతీ నెల రూ.10 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నారు. ఈ క్రమంలో సోమవారం కూడా ద్రాక్షారామం భీమేశ్వరుని సన్నిధిలో పురోహితుని కి ఆర్థిక సహాయం అందించి ఆ కుటుంబానికి అండగా నిలిచారు. నిరుపేదలు, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న వారిపట్ల సామాజిక సేవా దృక్పథంతో, ఆలోచించి వారి పట్ల కనికరం చూపిస్తూ, ఆర్థిక సహాయం అందించి వారికి ఆసరాగా నిలుస్తున్న మంత్రి సుభాష్ సేవా నిరతి పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట పలువురు కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ సంస్కరణలు పేద, మధ్యతరగతికి సూపర్ గిఫ్ట్

**ఎమ్మెల్యే ఆనందరావు.**




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జీఎస్టీ సంస్కరణలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ, కొత్త జీఎస్టీ సంస్కరణల ద్వారా ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎక్కువ లాభం కలుగుతోందని అన్నారు. జీఎస్టీ సంస్కరణలు పేద, మధ్యతరగతి వర్గాలకు ఎన్డీఏ ప్రభుత్వం అందించిన సూపర్ గిఫ్ట్ అని ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సులో అముడా ఛైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, అమలాపురం మున్సిపల్ కమిషనర్ వి.నిర్మల్ కుమార్ పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బోళ్ళ సతీష్, మున్సిపల్ కౌన్సిలర్ యేడిద శ్రీను, కూటమి నాయకులు పిండి రాజా, సుమన్ వర్మ తదితరులు హాజరయ్యారు.

## ఓటింగ్ మిషనులు ,గోదాముల వద్ద భద్రతా చర్యలు పరిశీలించిన కలెక్టర్



**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్ సెప్టెంబర్ 29:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు భద్రపరిచిన గోదాముల వద్ద పటిష్ట భద్రత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఆర్ మహేష్ కుమార్ రెవెన్యూ పోలీస్ అగ్నిమాపక అధి కారులను ఆదేశించారు. సోమవారం స్థానిక ఎయి మ్స్ కళాశాల మూడో అంతస్తు నందు భద్రపరి చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు వి వి ప్యాడ్లు భద్రపరిచిన గోడౌన్ ను ఆయన నిశిత%శీ%గా తనిఖీ చేశారు. తొలుతగా కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖీలో భాగంగా ఈవిఎం గోడౌన్ కు వేసిన భద్రతా సీళ్లు, సిసి కెమెరాలు పనితీరును, అగ్ని మాపక దళ పరికరాలు, మొదలై నవి పరిశీలించారు. అనం తరం సెక్యూరిటీ లాగ్ బుక్ ను పరిశీలించి అందు లో సంతకం చేశారు. ఈ వి ఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్ర మత్తంగా ఉండాలని ఆదేశించారు.ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ తనిఖీని కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా చేపడుతూ నివేదికలను కేంద్ర ఎన్నికల సంఘానికి ఎప్పటికప్పుడు నివేదించడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో ఉప తాసిల్దార్ శివరాజ్ రెవెన్యూ అగ్నిమాపక పోలీస్ సిబ్బంది పాల్గొ న్నారు

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం**



**విశ్వం వాయిస్ న్యూస్ -కాజులూరు** రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నాయకత్వం లోని కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర కార్మిక సంక్షేమ శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. కాజులూరు మండలం గ్రామాల్లో సోమవారం ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కాజులూరు, గొల్లపాలెం, ఆర్యవటం గ్రామాల్లో సత్యం పర్యటించారు. ఈక్రమంలో ఆర్యవటం చందాలవారి పేటలో దేవి నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా స్థానికంగా ఉన్న వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన స్థానిక రైతులతో కలిసి మాట్లాడారు. గతంలో బాబీ ఫ్రెండ్స్ యూత్ 25వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా హామీ ఇచ్చిన రైతులకు సంబంధించిన సుమారు 2 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణాన్ని త్వరలోనే చేపడతామని మరోసారి ప్రకటించారు. ఈ సందర్భంగా రైతులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ వివి సత్యనారాయణ(బాబీ), సొసైటీ చైర్మన్ కోట తాతబ్బాయి, సంఘ నాయకులు చందాల త్రిమూర్తులు, చందాల వీరభద్రరావు, చందాల శ్రీనివాస్, చందాల గోపాలవెంకటేష్, బొక్కా శ్రీనివాస్, చందాల రాంబాబు, చందాల శ్రీరాములు, యరకం నాగు, చందాల వీరన్న, పెంకే అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ఈతకోట శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో విద్యార్థులతో నిర్వహించిన సరస్వతి దేవి పూజలు

### పూజలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న విద్యార్థులు



**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** . అమ్మవారి ఆలయంలో విద్యార్థులతో నిర్వహించిన సరస్వతీ దేవి పూజలు. మండల పరిధిలోని ఈతకోట గ్రామంలో జాతీయ రహదారి చెంతనే కొత్త సెంటర్ నందు కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మవారి ఆలయంలో సోమవారం నాడు శ్రీ సరస్వతీ దేవి పూజలు నిర్వహించారు దసరా మహోత్సవాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా ఎనిమిదోవ రోజున అమ్మవారికి ఆలయ అర్చకులు ఖండవిల్లి నారాయణచార్యులు (నాని. విద్యార్థులతో సరస్వతి దేవి పూజలు నిర్వహించారు ఆలయంలో ప్రతీ రోజు అత్యంత వైభవంగా పూజలు నిర్వహిస్తున్నారు ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు విద్యార్థులచే సరస్వతీ పూజలు జరిపించారు ఆలయ కమిటీ చైర్మన్ వెలుగట్ల రామకృష్ణ కమిటీ సభ్యులు పూజల్లో పాల్గొన్న విద్యార్థులకు సరస్వతీ దేవి ఫొటోలు పుస్తకాలు పెన్నులతో పూజ సమాగ్రిని అందజేశారు చదువులతల్లీ సరస్వతీ పూజలో సుమారు వెయ్యి మంది విద్యార్థులు పాల్గొని పూజలు నిర్వహించారు అనంతరం అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు భక్తుల కు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు

## కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం...

### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

### ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి పనులపై సమీక్ష.....



**విశ్వం వాయిస్ న్యూస్ కొత్తపేట** కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి అన్ని విధాల కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. ఆసుపత్రి అభివృద్ధిపై ఆసుపత్రి కమిటీ సభ్యులు, డాక్టర్లు మరియు సిబ్బందితో సోమవారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిపై దృష్టి సారించినట్లు తెలిపారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ప్రకారం రూ 5 లక్షలతో డ్రైనేజీ వ్యవస్థను చక్కబరిచి శానిటేషన్ వ్యవస్థ మెరుగుపరిచినట్లు ఎమ్మెల్యే తెలిపారు.రూ.10 లక్షలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కుక్క,పాము, తేలు కాట్లు నుండి రక్షించేందుకు మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గుండెపోటుకు సంబంధించి రూ 50 వేలు ఖరీదు చేసే ఇంజక్షన్లు అందుబాటులోకి తీసుకొచ్చామని అవి ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల వానపల్లి గ్రామానికి చెందిన ఒక పేషెంట్ కు సకాలంలో ఇంజక్షన్ అందించి ప్రాణాలు కాపాడడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రిని నిర్లక్ష్యం చేయడం కారణంగా డాక్టర్లు లేకపోవడం రోగుల సంఖ్య తగ్గిపోవడంతో ఏరియా ఆసుపత్రిగా ఉన్న కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి సి హెచ్ సి ఆసుపత్రిగా మార్చారని దానిని తిరిగి ఏరియా ఆసుపత్రిగా మార్చేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.ఆసుపత్రిలో డాక్టర్ల కొరత ఉందని త్వరలోనే పూర్తిస్థాయిలో డాక్టర్లను నియమించడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.గత ప్రభుత్వంలో నిలిచిపోయిన డయాలసిస్ సెంటర్ ను పూర్తిచేసి అందుకు అవసరమైన సామాగ్రికి నిధులు మంజూరు చేయించి త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రోగులకు మెరుగైన సేవలందించి ప్రజలకు సహకరించి ఆసుపత్రి అభివృద్ధిలో తోడ్పాటు వలసిందిగా డాక్టర్లను ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు కంఠంశెట్టి శ్రీనివాస్, పల్లికొండ సుధీర్, చిట్టూరి లక్ష్మీ తో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యమే దేశాభ్యుదయంగా స్వస్థ నారీ - సశక్త్ పరివార్ అభియాన్ పరివార్.

### సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకూ స్క్రీనింగ్ పరీక్షలు


### కొత్తపేట ప్రభుత్వాసుపత్రిలో స్వస్థ నారీ – సశక్త్ పరివార్ అభియాన్ పరివార్ లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**విశ్వం వాయిస్ న్యూస్ కొత్తపేట** ప్రజారోగ్యమే దేశాభ్యుదయంగా భావిస్తూ ప్రభుత్వం 'స్వస్థ నారీ – సశక్త్ పరివార్ అభియాన్'ను రూపొందించిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు మహిళలకు క్యాన్సర్ తదితర వ్యాధుల స్క్రీనింగ్ పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. సోమవారం కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రి లో జరిగిన 'స్వస్థ నారీ – సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే పరీక్షల ద్వారా పేద మధ్యతరగతి వర్గాల మహిళలకు మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో నిర్వహిస్తున్న ఇటువంటి వైద్య శిబిరాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సిహెచ్ సీ, పీహెచ్సీలతో పాటు సచివాలయాల పరిధిలోని ప్రతి వెల్నెస్ సెంటర్లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. ప్రభుత్వ అధికారులు గ్రామ పెద్దలు మహిళలను చైతన్యవంతం చేసి ఈ పరీక్షలను సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు.అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరిగిన సామూహిక సీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు. పౌష్టికాహారాన్ని అందించి గర్భిణులను ఆశీర్వదించారు. తదుపరి ప్రభుత్వాసుపత్రిలో నిర్మాణంలో ఉన్న డయాలసిస్ సెంటర్ ను పరిశీలించారు. నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్,పల్లికొండ సుధీర్, చిట్టూరి లక్ష్మి,గనిశెట్టి వీరేష్,మిద్దె ఆదినారాయణ,బూసి జయలక్ష్మి భాస్కరరావు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చాపకింద నీరులా ఇంటి పన్నుల సవరణ!

**పన్నుల అంతార్జాలీకరణతో సవరణ సరళం**
**ప్రజలకు చెప్పకుండానే తీసివేతలు, చేర్పులు**
**గడువు ఎప్పటికో చెప్పలేం అంటున్న అధికార్లు**
**ఇప్పుడు దాటి పోతే ఏప్రిల్ కే సవరణ అవకాశం**



గ్రామ పంచాయతి — శంఖవరం — డిమాండు నోటీసు
బిల్లు నెం. : 140 సం॥రం : 2024- 2025
అసెస్మెంట్ నెం. : 143 జిల్లా : కాకినాడ
ఇంటి నెం. : 1-143 మండలం: శంఖవరం
శ్రీ/శ్రీమతి జిక్కల నాగ సత్యనారాయణ తం/భ పెంటయ్య
గారి వద్ద నుండి రూ. 641.00
అక్షరాల ఆరు వందల నలభై ఒకటి రూపాయలు మాత్రం

| పన్ను వివరములు | రూ. |
|---|---|
| ఇంటి పన్ను | 433.00 |
| నీటి పన్ను | 87.00 |
| గ్రంథాలయ సెస్సు | 35.00 |
| లైటింగ్ పన్ను | 43.00 |
| డ్రైనేజీ పన్ను | 43.00 |
| మొత్తము పన్ను | 641.00 |

బిల్ కలెక్టర్ — పంచాయతీ కార్యదర్శి
Panchayat Secretary
Sankhavaram Gramapanchayat
Sankhavaram Mandal
S. Software

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్నును పూర్తిగా ఆధార్ అనుసంధానం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇళ్ల యజమానుల ఆధార్ నంబర్‌లు సేకరించి.. వాటిని వారి ఇళ్ల పన్ను వివరాలతో కలిపి నమోదు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీ ణాభివృద్ధి కమిషనర్ కార్యాలయ అధికారులు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో ఇంటి పన్నుల వసూళ్ల ప్రక్రియను డిజిటలైజేషన్ చేసేందుకు పంచాయతీరాజ్ శాఖ గతేడాది స్వర్ణ పంచాయత్స్ పేరుతో వెబ్ పోర్టల్‌ను రూపొందించింది. ఇంటి యజమానులు, పన్నుల వివరాలను ఆ వెబ్‌సైట్‌లో నమోదు చేయించారు. ఇప్పుడు ఆ వివరాలతో పాటు యజమానుల ఆధార్ నంబర్లను పంచాయతీ కార్యదర్శులు వెబ్‌సైట్‌లో నమోదు చేస్తున్నారు.ఇంటి పన్నులు, వాటికి ఆధార్ నంబర్ల నమోదు అనుసంధాన నమోదు ప్రక్రియ అంతార్జాలంలో శరవేగంగా జరుగుతోంది. ఈ ప్రక్రియ కాస్తా దాదాపుగా చివరి దశకు చేరుకుంది. ఐతే ఈ ప్రక్రియకు అదనంగా ఇంటి పన్నుల తొలగింపు, కొత్తగా ఇంటి పన్నుల నమోదు ప్రక్రియ కూడా జరుగుతోంది. ఇది ప్రభుత్వ లిఖిత ఉత్తర్వులు లేకుండానే రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ మౌఖిక ఆదేశాల మేరకే జరుగుతోంది. ఇంత వరకూ బాగానే ఉన్నప్పటికీ ఈ ఇంటి పన్నుల తొలగింపు, కొత్త పన్నుల నమోదు... ఈ రెండు ప్రక్రియలు మాత్రం ప్రజలకు ఏమాత్రం తెలియకుండానే జరిగిపోవడం విడ్డూరం. ఎలాగూ ఇంటి పన్నుల అంతర్జాలీకరణ చేస్తున్నారు గనుక పనిలో పనిగా మృతులు ఇంటి పన్నుల తొలగింపు, ఇళ్ళు కూలిన, తొలగించిన వారి ఇంటి పన్నుల రద్దు, ఇప్పటికే ప్రజల కోరిక మేరకే చేపడుతున్న కొత్త పన్నుల నమోదు వాంఛనీయం. ఆవశ్యం. అభినందనీయం. అయితే ఈ ప్రక్రియలు అవసరమైన వారు ఇప్పటికే ముందుగా పంచాయతీలకు దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే ఉపయోగ పడతాయి. ఇంకా ఇలా తొలగింపులు, నమోదు చేయించు కోవాలనే కొత్త వారికి ఏమాత్రం ఉపయోగపడదు. ఎందుకంటే ఈ ప్రక్రియలు జరుగుతున్నట్టు, అందుకు అవకాశం కల్పించినట్లు అటు రాష్ట్ర ప్రభుత్వం, ఇటు స్థానిక సంస్థలూ ముందుగా ప్రకటించలేదు. ఇందుకు ప్రభుత్వం గడువును కూడా ఇవ్వలేదు. ఈ ప్రజాపయోజన ప్రక్రియపై కనీసం ప్రజా సౌకర్యం నిమిత్తం దండోరా వేయలేదు. అధమ పక్షం కార్యాలయాల సమాచార వేదికల్లోనూ ప్రదర్శించలేదు. ఇదంతా రాష్ట్ర ఉన్నతాధికారుల మౌఖిక ఆదేశాల మేరకు వారం రోజులుగా చాపకింద నీరులా సాగిపోతోంది. దీనివల్ల కొత్త ఆసక్తి పరులకు ఇంటి పన్నుల నమోదు, తొలగింపు తెలియదు. ఫలితంగా వీరు నష్టపోయే అవకాశం ఉంది. ఐతే ప్రభుత్వ అధికారుల తీరుకు భిన్నంగా...ఇంటి పన్నులు మార్పులు చేసుకొనుటకు అవకాశం అంటూ ఆన్లైన్లో ఏవైనా ఇంటి పన్నులు మార్పులు చేసుకొనుటకు అవకాశం ఇచ్చారు. కావున ఎవరైనా కొత్తగా పన్నులు వేసుకోదలచిన వారు లేదా పన్నులు మార్పు చేసుకో దలిచిన వారు సంబంధిత ఆధారాలతో పంచాయతీ కార్యాలయాల్లో సంప్రదించాలి. మరలా ఎడిట్ ఆప్షన్ క్లోజ్ చేస్తారు అంటూ ఓ అనధికార సందేశం మాత్రం సామాజిక మాధ్యమాల్లో మాత్రం చక్కర్లు కొడుతోంది. కొత్త ఇంటి పన్నుల నమోదు, రద్దు ప్రక్రియలు సాధారణంగా ఏడాదికోమారు ఏప్రిల్ మాసంలోనే సవరణలు చేయడం రివాజు. దీనికి భిన్నంగా ఏడాదిలో ఎప్పుడైనా చేపడితే ప్రజలకు ప్రకటించకుండా చేయడం ప్రస్తుత విడ్డూరం. ఇంటి పన్నుల కొత్తవి నమోదు, మృతుల పేరున తొలగింపు, తొలిగించిన, కూలిన ఇళ్ళు పన్నుల ముందుకు కొనసాగించకుండా నిలుపుదల ప్రక్రియలను ప్రస్తుతం చేపడుతున్నామని, ఎప్పటి వరకూ ఈ సవరణకు అంతర్జాలంలో అవకాశం ఉంటుందో తెలియదని, ఈ సవరణ గురించి ముందుగానే ప్రకటించమని ప్రభుత్వం చెప్పలేదని, మాకు కూడా మౌఖిక ఆదేశాలే తప్ప లిఖితపూర్వకంగా ఉత్తర్వులు రాలేదని పంచాయతీ అధికారులు వివరణ "విశ్వం వాయిస్" కు వివరణ ఇచ్చారు.

# ఏ ఎస్ డి ఎస్ సంస్థ ద్వారా వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ

**బాధిత కుటుంబాలకు పంపిణీ చేసిన చింతూరు ఐటిడిఎ పీ ఓ శుభం నోక్వాల్, ఏ ఎస్ పి పంకజ్ కుమార్**



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** ఏ ఎస్ డి ఎస్ సంస్థ అధర్వ్యం లో సోమవారం చింతూరు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి శుభం నోక్వాల్, %ఖుంజూ% పంకజ్ కుమార్ మీనా 302 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా పి ఓ మాట్లాడుతూ ఆపద సమయం లో ముందుండే %ఖుం౦ం% డైరెక్టర్ గాంధీ బాబు ను అభినందిం చారు. వరద బాధితులకు అండగా ఉండాలని,ఎక్కువ గ్రామాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామస్తులతో పి ఓ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి రావాల్సిన సదుపాయాలను నిర్వాసితులకు అందే లాగా చూస్తామని వరదల పై ఎవ్వరు భయపడవద్దు అని చెప్పారు.ఎప్పటికప్పుడు వరద పై ముందస్తు సంచారం అందిస్తున్నామని అధికారులను సిద్ధంగా ప్రజలకు అందుబాటులో ఉంటారని అన్నారు.శబరి కొత్తగూడెం గ్రామం లో వరద ప్రవాహం ను పరిశీలించారు.పోలవరం ప్రాజెక్టు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కోసం తగిన చర్యలు తీసుకున్నామని సర్వే లు కోసం ప్రత్యేకంగా గా బృందాలను నియమించామని గ్రామాల్లో మిగిలిన ఇన్ ఎలిజిబుల్,18 సం నిండిన మేజర్ డాటర్స్ ను గుర్తించి ఎలిజిబుల్ వారికి ప్యాకేజ్ అందుతుందని వెల్లడించారు.హార్హులైన ప్రతి ఒక్కరికీ ప్యాకేజ్ అందుతుందని ఎవ్వరు భయపడవద్దు అని భరోసా ఇచ్చారు. పి ఓ వెంట %ఖుంజూ% పంకజ్ కుమార్ మీనా, ఎంపీపీ రంగమ్మ,సర్పంచ్ లక్ష్మీ, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ జగన్నాథరావు, టీడీపీ నాయకులు యడవల్లి భాస్కర్ రావు, చెలికాని ఉమా, పారి సోమయ్య, ఏ చ్చు రవి, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బతకమ్మ వేడుకలు



**ఎటపాక విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం చిన్న నల్లకుంట గ్రామంలో సోమవారం బతకమ్మ వేడుకలు ఉల్లాసంగా అధిక ఉత్సాహంతో జరిగినాయి . గ్రామంలోని మహిళలు పాల్గొని కొలటంతో చేసిన డాన్స్ అందరినీ అబ్బురపరిచింది. కార్యక్రమం లో పూజారి అంజి మరియు గ్రామమహిళలు పాల్గొన్నారు

## లిక్కర్ షాపుల కోసం సిండికేట్లు

**వరంగల్ :** రాష్ట్రంలో కొత్తగా బ్రాండీ షాపుల నిర్వహణ కోసం ఎక్సైజ్ శాఖ దరఖాస్తుల స్వీకరణ కు నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించింది. అక్టోబర్ 18 వరకు దరఖాస్తులు స్వీకరించి, 23న దుకాణాల కేటాయింపుకు లక్కీ డ్రా నిర్వహించనున్నారు. డ్రాలో ఎంపికైన షాపుల యజమానులు 24 తేదీ వరకు మొదటి విడత లైసెన్సు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది.డిసెంబర్ 1 నుండి కొత్త మద్యం షాపులో మద్యం విక్రయాలు ప్రారంభిస్తారు. మహబూబాబాద్ జిల్లాలో 59 మద్యం షాపులకు 2027 నవంబర్ 30 వరకు కొత్తగా లైసెన్స్ పొందిన యజమానులు రెండేళ్ల పాటు మద్యం విక్రయాలు నిర్వహించాల్సి ఉంటుంది.అయితే గత రెండేళ్ల క్రితం మద్యం షాపుల నిర్వహణ సమయంలో దరఖాస్తు ఫీజు రెండు లక్షలు ఉండగా ఇప్పుడు మరో లక్ష రూపాయలు పెంచి మూడు లక్షలకు నిర్ణయించారు. ఒక్క వ్యక్తి మూడు లక్షల రూపాయల చొప్పున చెల్లిస్తూ ఎన్ని షాపులకైనా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించారు. దరఖాస్తు రుసుము మూడు లక్షలు తిరిగి చెల్లించబడదు. లక్కీ డ్రా ద్వారా మద్యం షాపులను ఎక్సైజ్ శాఖ కేటాయిస్తుండడంతో ఒక్కో దరఖాస్తు చేస్తే షాపు లభిస్తుందో లేదో అన్న అనుమానంతో 'సిండికేట్' గా ఏర్పడుతున్నారు. 10 వేల నుంచి లక్షా రెండు లక్షల వరకు స్థాయికి బట్టి తలా కొంత పోగేసి మద్యం షాపుల కోసం దరఖాస్తు చేసేందుకు కూటమి కడుతున్నారు. మద్యం షాపు నిర్వహించే ప్రస్తుత వ్యాపారులతో పాటు కొత్తవారు కూడా ఈ రంగంలోకి రావడానికి ఉత్సాహం చూపిస్తున్నారు.ఈ క్రమంలో ఎక్కువగా వ్యాపారం సాగే మద్యం షాపుల వివరాలను సేకరించి, ఆ షాపులకు ఎక్కువ దరఖాస్తులు చేసి డ్రాలో దక్కించుకునే విధంగా వ్యూహరచన చేస్తున్నారు. దీనితో దరఖాస్తు ఫీజు 3 లక్షల రూపాయలు తిరిగి వచ్చే పరిస్థితి లేకపోవడంతో, ఒక్కరే ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు చేసే పరిస్థితి లేకపోవడంతో కూటమి గా ఏర్పడుతున్నారు. ఎవరెంత పెట్టుబడి పెడితే ఒకవేళ గనుక ఆ షాపు డ్రాలో దక్కితే వారికి అందులో డబ్బులు చెల్లించిన ప్రకారం వాటా ఇచ్చే విధంగా ముందుగానే 'అగ్రిమెంట్' చేయిస్తున్నారు. పదివేల రూపాయలు ఉన్నా 30 మంది కలిసి ఒక దరఖాస్తు చేసేందుకు ప్రయత్నాలు మొదలు పెడుతున్నారు. అలాగే లక్ష, 50,000, ఇద్దరు కలిసి లక్షన్నర చొప్పున, మరికొందరు సొంతంగానే ఐదు నుంచి పది షాపుల వరకు, ఇంకొందరు ఎక్కువ సంఖ్యలో దరఖాస్తు చేయడానికి ప్రయత్నాలు ఆల్రెడీ మొదలుపెట్టారు. గత నెల రోజుల నుండి కొత్త మద్యం షాపుల నిర్వహణ కోసం ఎక్సైజ్ శాఖ ఎప్పుడు ప్రకటిస్తుందో నన్న ఆత్రుతతో ఎదురుచూస్తుండగా, గురువారం ఎక్సైజ్ శాఖ ప్రకటనతో ఔత్సాహికులు తమ

## తగ్గిన జిఎస్టీ ధరలతో పేద,మధ్య తరగతి ప్రజలకు మేలు సర్పంచ్ కోరస భద్రమ్మ




**ఎటపాక విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండలం, నెల్లిపాక గ్రామంలో సర్పంచ్ కొరస భద్రమ్మ ఆద్వర్యంలో ఆదివారం జీఎస్టీ తగ్గింపు పై ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రెసిడెంట్ పుట్టి రమేష్ బాబు పాల్గొని కేంద్ర ప్రభుత్వం జివిస్టి చార్జీలను తగ్గించడం పేద, మధ్య తరగతి ప్రజలకు శుభ పరిణామమని, దీని ద్వారా నిత్యావసర వస్తువుల ధరలు తగ్గి, వారికి ఊరట కలుగుతుందని పేర్కొన్నారు, కేంద్ర ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే ప్రభుత్వాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ సెక్రెటరీ భాషా, కూటమి నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డిజిటల్ బుక్ యాప్ పోస్టర్ ఆవిష్కరణ

**కార్యక్రమంలో పాల్గొన్న ఎటపాక మండల వైఎస్ఆర్సిపి నాయకులు**



**ఎటపాక విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలంలో రాజుపేట లో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ అనంత బాబు వై ఎస్ ఆర్ పార్టీ రంపచోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలపై పెడుతున్న అక్రమ కేసులు వలన కార్యకర్తలు పడుతున్న బాధలను ఇబ్బందులను చూసి వైయస్ఆర్ సీపీ కార్యకర్తల కోసం మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ యాప్ ను ప్రవేశపెట్టడం జరిగింది ఈరోజు ఎటపాక మండలం రాజుపేట లో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద ఈ యాప్ పోస్టర్ ని వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు ఆకుల వెంకట రామారావు ఆధ్వర్యంలో ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాకా కామేశ్వరి మరియు జడ్పిటిసి ఉబ్బ సుస్మిత గుండాల ఎంపిటిసి రామిరెడ్డి రాష్ట్ర కార్యదర్శి కురినాల వెంకటేశ్వర్లు, (బుజ్జి )...జడ్పిటిసి , దామెర్ల రేవతి( నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు ) అన్నెం జయచంద్ర రెడ్డి, అవులూరి సత్యనారాయణ, శీలం నాగేశ్వరరావు, దాసరి నరేష్, కురినాల విజయ్, కోడూరు నవీన్ కుమార్ ఆకుల దయాకర్, దారా రమేష్ మోతుకూరి ప్రసాద్, గజ్జల శ్రీనివాస్ బత్తుల మహేష్, చల్లా మణి కొప్పుల వెంకటేశ్వరరావు, ఎర్ర గొల్ల నరసింహారావు, చిచ్చడి రామారావు, ముక్కా శీను, కాటి బోయిన నాగరాజు, బర్ల వెంకటరత్నం ఈ కార్యక్రమంలో అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డీఎస్సీలో ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉద్యోగం సాధించిన రాజుబాబును సత్కరించిన గ్రామ ఉద్యోగులు



**కాకినాడ రూరల్/ కరప: విశ్వం వాయిస్ న్యూస్** కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ 2025 పరీక్షల్లో ఫిజికల్ ఎడ్యుకేషన్ (పిఈ) ఉద్యోగాన్ని సాధించిన గుర్రాల రాజబాబును సోమవారం గ్రామ ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన తండ్రి పడిన కష్టాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వ ఉద్యోగ లక్ష్యంగా సన్నద్ధమయ్యానని తెలిపారు. దీనికి ముందు జర్నలిస్టుగా పనిచేస్తున్న క్రమంలో మెగాడీఎస్సీ నోటిఫికేషన్ రావడంతో ఏడాది కాలం పాటు గ్రామాన్ని విడిచిపెట్టి వెళ్లి శిక్షణ తీసుకోవడం వల్ల ఉద్యోగం సాధించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యోగులు మారెళ్ళ సర్వేశ్వరరావు, మారెళ్ళ రాఘవులు, గుబ్బల రాంబాబు, పేరెళ్ల చందర్రావు, బొమ్మతి ఏసురత్నం, కోరం జాన్సన్ మారెళ్ళ శ్రీధర్, ఐ.అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ సూర్య గ్లోబల్ ఆసుపత్రిలో ప్రపంచ హృదయ దినోత్సవం




**కాకినాడ, విశ్వంవాయిస్:** స్థానిక సూర్య గ్లోబల్ ఆసుపత్రిలో కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా డా ఆదినారాయణ చే ప్రజలకు బి.పి , ఇ సీ జీ వంటి గుండె ఆరోగ్య పరీక్షలు చేశారు. కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 29న ప్రపంచ హృదయ దినోత్సవాన్ని జరుపుకుంటారని, గుండె జబ్బులు రాకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యల గురించి ప్రపంచవ్యాప్తంగా ప్రజలకు అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం అని, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాట్లను ప్రోత్సహించడం (సరైన ఆహారం, శారీరక శ్రమ, ధూమపానం మానేయడం, ఒత్తిడి తగ్గించడం), క్రమం తప్పకుండా ఆరోగ్య తనిఖీలు చేయించుకోవడం వంటి వాటిపై దృష్టి పెట్టడానికి ఈ రోజు సహాయపడుతుందని, ఈ సంవత్సరం హృదయ దినోత్సవం యొక్క థీమ్ "ఒక లయను కూడా కోల్పోవద్దు" అని,ఇది గుండె ఆరోగ్యంపై నిరంతర అప్రమత్తత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుందని తెలిపారు. హృదయ సంబంధ వ్యాధుల వైద్య నిపుణులు డా ఆదినారాయణ మాట్లాడుతూ "గుండె ఆరోగ్యంపై శ్రద్ధ వహించడానికి మరియు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించుకోవడానికి అనుసరించగల కొన్ని ముఖ్యమైన చిట్కాలు , ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు (ఓట్స్, బ్రౌన్ రైస్ వంటివి), బీన్స్, కాయకూరలు, మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు (బాదం, వాల్‌నట్స్, ఆలివ్ నూనె) తీసుకోవడం, ఉప్పు (సోడియం), చక్కెర, ట్రాన్స్ ఫ్యాట్స్ ఎక్కువగా ఉండే ఆహారాలు (ప్రాసెస్ చేసిన ఆహారాలు, ఫాస్ట్ ఫుడ్) పరిమితం చేయడం, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ కోసం వారానికి కనీసం రెండు సార్లు కొవ్వు చేపలు (సాల్మన్ వంటివి) తినడానికి ప్రయత్నించాలని, రోజూ కనీసం 30 నిమిషాలు మధ్యస్థాయి శారీరక శ్రమ (వేగంగా నడవడం, ఈత కొట్టడం, సైక్లింగ్) చేయడం వలన గుండెను బలంగా ఉంటుందని, నడవడం లేదా మెట్లు ఎక్కడం వంటి చిన్న చిన్న కార్యకలాపాలను రోజువారీ దినచర్యలో భాగం చేసుకోవాలని, గుండె ఆరోగ్యానికి అధిక బరువు, ముఖ్యంగా నడుము చుట్టూ ఉండే కొవ్వు (పొట్ట కొవ్వు), ప్రమాదకరం. ఆరోగ్యకరమైన ఆహారం మరియు వ్యాయామం ద్వారా బరువును అదుపులో ఉంచుకోవడం, దీర్ఘకాలిక ఒత్తిడి, గుండె ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతుందనీ, ధ్యానం, యోగా, లోతైన శ్వాస వ్యాయామాలు ద్వారా ఒత్తిడిని తగ్గించుకోవచ్చనీ, రాత్రి 7-8 గంటల నాణ్యమైన నిద్ర గుండె ఆరోగ్యానికి చాలా ముఖ్యమని,నిద్రలేమి రక్తపోటును పెంచుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా శ్రీ వల్లి, మణి, కాకినాడ ఐడిఎ సభ్యులు,గ్లోబల్ ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు

## పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలి- జిల్లా ఎస్పీ జి బిందుమాధవ్



**కాకినాడ సిటీ, విశ్వంవాయిస్:** కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమమునకు సోమవారం32 మంది ఫిర్యాదుదారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీకు స్వయంగా తెలియచేసుకున్నారు.ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి, సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యాలయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

## జేకేసి ట్రస్ట్ ఆధ్వర్యంలో వరద బాధిత కుటుంబాలకు నిత్యాసరాలు వితరణ




**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** మండలం లోని కుమ్మూరు పంచాయతీ లోని మామిళ్లగూడెం వరద బాధిత గిరిజన కుటుంబాలకు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జెకెసి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ ఒక్కో కుటుంబానికి కేజీ ఉల్లిపాయలు,కేజీ బంగాళదుంపలు,కేజీ కందిపప్పు, 1 లీటర్ మంచి నూనె సోమవారం అందజేశారు. ఇటీవల వరదల కారణంగా కుమ్మూరు పంచాయతీ పరిధిలో మామిళ్లగూడెం ప్రజలు జలదిగ్బంధనంలో ఉండిపోవడంతో గిరిజన కుటుంబాలు అనేక ఇబ్బందులు పడిన నేపథ్యంలో ఈ సహాయం అందజేసినట్లు జమాల్ ఖాన్ తెలిపారు. వరదల సమయంలో అందించేందుకు ప్రయత్నం చేయగా భారీ వర్షం వాగులు పొంగడంతో ఆ సమయంలో సహాయం చేయడం సాధ్యపడలేదని వరదలు కొంతమేర తగ్గిన పిదప స్థానం సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యండి జహంగీర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు పి సాల్మన్ రాజు, అనిగి చంద్రయ్య, జానీ,తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులపై అధికారులు ప్రజాప్రతినిధుల దాడులను అరికట్టాలి

**సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం సుందర బాబు**

**సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసనలు**



**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు :** అనంతపురం,గుంటూరు నగరాలలో మున్సిపల్ కార్మికుల పైన అధికారులు ప్రజాప్రతినిధులు వేధింపులు దాడులు అరికట్టాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.సుందర్ బాబు మాట్లాడుతూ అనంతపురం నగరంలో ఇంజనీరింగ్ విభాగంలో వాటర్ సెక్షన్ లో పనిచేస్తున్న మున్సిపల్ వర్కర్ గౌరీ శంకర్ పై అధికారులు అక్రమ కేసు బనాయించడమే కాక ఉద్యోగం నుండి తొలగించడానికి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. గుంటూరు లో మున్సిపల్ కార్పొరేషన్ లో పారిశుధ్య కార్మికురాలు పద్మపై జనసేన కార్పొరేటర్ దాడి చేయడమే కాక నీచంగా మాట్లాడి, సభ్య సమాజం సిగ్గుపడేలాగా వ్యవహరించారనిఈ ఘటనను అందరూ ఖండించాలన్నారు ఇలాంటి ఘటనలు మున్సిపల్ కార్మికులను ఆందోళనకు గురి చేస్తున్నాయి అని తక్షణం రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ శాఖ మంత్రివర్యులు జోక్యం చేసుకొని ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా కార్మికులకు అండగా నిలవాలని సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు భూపతి రవీంద్ర రావు, పూజారి వాసు కళ్యాణ్ రాజేష్ వడ్డాది శ్యామ్ పాతాళ రాజేంద్ర పాతాళ శేఖర్ మీసాల కిషోర్ అల్లం వాణి పూర్ణ అల్లం వెంకటలక్ష్మి అల్లం విజయ్ మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# గుండె ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలి

**అవగాహనతోనే గుండె వ్యాధులకు దూరం**

**ఆరోగ్యకరమైన జీవనశ్కెలితో 'గుండె' పదిలం**

**కిమ్స్ గుండె వ్యాధి వైద్యనిపుణులు డాక్టర్ రామరాజు,డాక్టర్ సతీష్**

**ఉభయగోదావరిలో కిమ్స్ అపూర్వ వైద్య సేవలు**

**కిమ్స్ అవగాహన సదస్సులో ప్రజా ప్రతినిధులు,రాజకీయ నాయకులు**





**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** ఆరోగ్యకరమైన ఆహార నియమాలు, శారీరక వ్యాయామమం, ఆరోగ్యకరమైన జీవనశ్కెలితోనే 'గుండె' పదిలంగా ఉంటుందని కిమ్స్ హాస్పటల్ గుండె వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ ఎన్ రామరాజు, డాక్టర్ సతీష్,డాక్టర్ రేవంత్, డాక్టర్ ఫణి తేజలు వెల్లడిరచారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా కిమ్స్ హాస్పటల్స్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఆనంద్ రీజెన్సీ పందిరి హాలులో గుండె ఆరోగ్యం పట్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును రాజమహేంద్రవరం సిటీ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్(వాసు), అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, పలువురు వైద్యులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్,రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, శాసనమండలి సభ్యులు సోము వీర్రాజు,రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరిలు మాట్లాడుతూ గుండె ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలన్నారు. ప్రస్తుత వేగవంతమైన సమాజంలో సరైన వ్యాయామం, ఆహార నియమాలు పాటించకపోవడం కారణంగానే చిన్న వయస్సులోనే గుండె వ్యాధుల భారిన పడుతున్నారన్నారు. సరైన ఆహార నియమాలు పాటించడంతో పాటు, వ్యాయామాలు, నడక, సరైన జీవ శ్కెలిని అలవర్చుకోవడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోగలుగుతామన్నారు. ఉభయ గోదావరి జిల్లాల ప్రజలకు కిమ్స్ హాస్పటల్ అపూర్వమైన సేవలు అందిస్తుందన్నారు. గుండె వ్యాధుల పట్ల ఇటువంటి అవగాహన సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ ప్రాంత వాసులకు కిమ్స్ అత్యున్నతమైన సేవలు అందిస్తుందన్నారు. తెలుగు రాష్ట్రాలలోనే కాకుండా యావత్ భారత దేశంలో అత్యున్నమైన ఆసుపత్రిని స్థానిక వై.జంక్షన్ సమీపంలో త్వరలో కిమ్స్ ప్రారంభోత్సవానికి సన్నద్ధం కావడం అభినందనీయమన్నారు. మాజీ శాసనసభ్యులు రౌతు సూర్యప్రకాశరావు మాట్లాడుతూ కిమ్స్ అందిస్తున్న సేవలను కొనియాడారు. ప్రపంచ చరిత్రలో కిమ్స్ ఆసుపత్రికి ఒక పేజి ఉంటుందన్నారు. రుడా మాజీ ఛైర్మన్ మేడపాటి షర్మిల రెడ్డి మాట్లాడుతూ వై.జంక్షన్ వద్ద అత్యాధునిక వైద్య సేవలతో అందుబాటులోకి వస్తున్న కిమ్స్ ఆసుపత్రికి తమ హయాంలో అనుమతులు ఇవ్వడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా మాట్లాడుతూ కిమ్స్ పేద వర్గాలకు అందుబాటులో ఉండి సేవలు అందించడం ముదావహమన్నారు. మాజీ ఎంపి జివి హర్షకుమార్, డిసిసి మాజీ ఛైర్మన్ ఆకుల వీర్రాజు తదితరులు కిమ్స్ సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా కిమ్స్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ రామరాజు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో జంక్ ఫుడ్స్ తినడం, నిద్రలేమి, శారీరక వ్యాయామం లేకపోవడం, ఒత్తిడిలు కారణంగా చిన్న వయస్సులోనే గుండె పోటుకు గురై మరణిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సరైన అవగాహనతో మంచి ఆహార పద్దతులు, జీవనశ్కెలి, అవసరం మేరకు నిద్ర, ఒత్తిడిలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండటం ద్వారా గుండె వ్యాధులను దూరంగా ఉంచవచ్చున్నారు. ఉచిత వైద్య శిబిరాలు నిర్వహణ కన్నా వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయన్నారు.కిమ్స్ హాస్పటల్ ద్వారా ఇప్పటి వరకు 2లక్షలకు పైగా గుండె శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగిందని వివరించారు. ఇందులో 13వేల వరకు ఓపెన్ హార్ట్ సర్జరీలు ఉన్నాయన్నారు. లక్షా 70వేలకు పైగా యాజియోగ్రాంలు, యాంజీప్లాస్టీ శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగిందన్నారు. కిమ్స్ ఎండి రామ్మోహనరావు మాట్లాడుతూ కిమ్స్‌లో 80శాతం వైద్య సేవలను ఎన్‌టిఆర్ ఆరోగ్య పథకం ద్వారానే అందిస్తున్నామన్నారు. ఈ ప్రాంత వాసులకు మంరిత మెరుగైన, ఉన్నతమైన, అత్యాధునిక వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో త్వరలోనే వైజంక్షన్ వద్ద నిర్మితమవుతున్న 400 పడకల కిమ్స్ ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలియజేశారు. హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు సిటీలలో అందబాటులో ఉండే వైద్య సేవలను ఇక్కడ అందుబాటులోకి తీసుకురానున్నామని వెల్లడిరచారు. డాక్టర్ రేవంత్, డాక్టర్ ఫణితేజ, డాక్టర్ సతీష్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గుండె వ్యాధుల భారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, రాజకీయ ప్రముఖులను ఆసుపత్రి తరపున సత్కరించారు. అలాగే కిమ్స్‌లో వైద్య సేవలు అందిస్తున్న వైద్య నిపుణులను సత్కరించారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా కిమ్స్‌లో నిర్వహించిన వైద్య శిబిరంలో రక్త పరీక్షలు చేయించుకున్న వారికి అవసరమైన వైద్య సలహాలను అందజేశారు. ఈ కార్యమ్రంలో డాక్టర్ పద్మశ్రీ, డాక్టర్ కృష్ణశ్రీ, యుగంధర్, కిమ్స్ డాక్టర్‌లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు నెలకు రూ.15 వేలు ఇవ్వాలి

**ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమం చూడకపోతే ఉద్యమం చేస్తాం.**

**బిపిటిఎంఎం,ఏపీ ఆటో,టాక్సీ డ్రైవర్ల యూనియన్ నాయకుల హెచ్చరిక**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం స్త్రీశక్తి పథకంలో మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కలగచేయడంతో నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.15 వేలు ఇచ్చి చేతులు దులుపుకోవడం సరికాదని నెలకు రూ.15 వేలు ఇవ్వాలని బియంయస్ అనుబంధ ఆంధ్ర ప్రదేశ్ ఆటో%ѕ% ట్యాక్సీ డ్రైవర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు.రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిపిటీయంయం జాతీయ ప్రధాన కార్యదర్శి ఎండి హబీబ్, బియంయస్ ఆటో యూనియన్ స్టేట్ కన్వీనర్ యం. రామకృష్ణ, రాజమండ్రి నగర కన్వీనర్ ప్రసాద్ వివిధ ఆటో యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఎండి హబీబ్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశ పెట్టి ఆటో డ్రైవర్ల ఉపాధిని దెబ్బతీసిందని విమర్శించారు. తెలంగాణలో అక్కడి ప్రభుత్వం మహిళల ఓట్ల కొసం ప్రవేశపెట్టడం చూసి ఇక్కడ కూటమి ప్రభుత్వం పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్టు ఉందని అన్నారు.ఆర్టీసీ బస్సులలో మహిళల ఉచిత ప్రయాణం అనేది ఆటో డ్రైవర్ల ఉపాధి దెబ్బతీయడమే కాకుండా ఆర్టీసీని కూడా నష్టాల బాటలో తీసుకు వెళ్తుందని ఈ పథకం పై పునరాలోచన చేయాలని ప్రభుత్వాన్నికోరారు.ఆటో డ్రైవర్లకు వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఈఎస్ఐ, పిఎఫ్, పింఛను సౌకర్యం కల్పించాలని కోరారు.బోర్డు ద్వారా ఆటో కొనుగోలుకు రుణం, డ్రైవర్ల పిల్లలకు విద్యాకోసం ఆర్థిక సహకారం, ఆడపిల్లల పెళ్లికి ఆర్థిక సహాయం స్వంత ఇంటి ఏర్పాటు లాంటివి కల్పించవచ్చని అన్నారు. కేరళ, తమిళనాడు, మధ్య ప్రదేశ్ రాష్ట్రాల మాదిరిగా ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని హబీబ్ డిమాండ్ చేశారు. ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కన్వీనర్ యం. రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉచిత బస్సు ప్రయాణం నిర్ణయం రాష్ట్రంలో లక్షలాది మంది ఆటో డ్రైవర్ల కుటుంబాలలో ఆర్థిక బాధలను, ఆకలి కేకలు పెంచిందని అన్నారు. కుటుంబాన్ని పోషించుకోలేని దుస్తితి ఏర్పడిందని, రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరచి ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేవలం సంవత్సారానికి 15 వేలు ఇచ్చి చేతులు దులుపుకోవడం సరికాదని,మహిళల ఉచిత బస్సు ప్రయాణం వలన నష్ట పోయే ఆటో డ్రైవర్లందరికీ నెలకు 15 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.
డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారి కుటుంబాలకు వైద్య సౌకర్యం కల్పించాలని,పిల్లలకు కార్పొరేట్ స్కూల్ లో ఉచిత విద్య కల్పించాలని రామకృష్ణ, ఎండి హబీబ్,.ప్రసాద్ కోరారు.ఆటో డ్రైవర్లకు డబల్ బెడ్ రూం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్యాంకుల ద్వారా ముద్ర లోన్ సౌకర్యం కలుగచేసి ప్రైవేట్ ఫైనాన్సర్ల బారి నుండి కాపాడాలని అన్నారు. బియంయస్ ద్వారా ఆటో డ్రైవర్లకు 15 లక్షల బీమా సౌకర్యం కలుగచేయడానికి త్వరలో బీమా శిబిరం ఏర్పాటు చేస్తామని వారు చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని విస్మరిస్తే ఉద్యమం చేస్తామని హబీబ్ , రామకృష్ణ హెచ్చరించారు.

## మున్సిపల్ కార్యాలయం నందు లోక్ కళ్యాణ్ మేళా కార్యక్రమం





**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** చిరు వ్యాపారులు, వీధి వ్యాపారుల అభివృద్ధియే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం కొవ్వూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు లోక్ కళ్యాణ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కుటుంబంలో ప్రతి వ్యక్తి సంపాదన కలిగి ఉంటే ఆ కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందు తుందని, కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి మెరుగుపడు తుందని, అన్నారు ఆర్థికంగా వెనుకబడి చిరు వ్యాపారాలు నిర్వహించాలని వారికి లోక్ కళ్యాణ్ మేళా ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక భరోసాను కల్పిస్తున్నాయన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిందన్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ భావన రత్నకుమారి మాట్లాడుతూ వీధి వ్యాపారస్తులకు ఆర్థిక భరోసాన్ని కల్పిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లోక్ కళ్యాణ్ మేలా ద్వారా రుణ సదుపాయాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. వీధి వ్యాపారులకు వారి అర్హతను బట్టి 8 పథకాలను అనుసంధానం చేస్తూ , ఆయా పథకాల గుర్తింపు, ఆరోగ్య కార్డులు అందజజేయడంతో పాటు డిజిటల్ చెల్లింపుల పై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. పి.యం. స్వానిధి కింద మొదటి సారి ఋణం తీసుకునే వారికి రూ. 15000 లు రెండవ విడత తీసుకునే వారికి రూ.25000 లు మూడవ విడత వారికి రూ. 50000 లు ఇవ్వడం జరుగుతుందని తెలియపరచినారు. ఈ కార్యక్రమములో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ టి. కనక రాజు, కమిషనర్ జి. సందీప్ , లేబర్ ఆఫీసర్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సుప్రియా, క్లస్టర్ ఇంచార్జ్ పెనుమాక జయరాజు, జనసేన మహిళా అధ్యక్షురాలు కడదరి నవ్య, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ నిర్మలా కుమారి ,టి.ఎల్.ఎఫ్ ప్రెసిడెంట్ ఎం. రత్న మెప్మాసిబ్బంది టి.ఈ. పి.శ్రీదేవి మెప్మా టి.ఎం.సి. జే.వి.వి.ఎన్ భవానీ కమ్యూనిటీ ఆర్గనైజర్లు, ఆర్.పి. ఎం లు పాల్గొన్నారు

## అడపా కుటుంబాన్ని పరామర్శించిన వినయ్ తేజ.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ఏపీఆర్ చౌదరి తండ్రి అడపా సుబ్రమణ్యం ఇటీవల స్వర్గస్తులైనారు. సోమవారం వైఎస్ఆర్సిపి నాయకులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ సభ్యులు కంటే వినయ్ తేజ ఏపీఆర్ చౌదరి కుటుంబాన్ని పరామర్శించి, అడపా కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కోరుకొండ మండల అధ్యక్షులు అడపా సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వూరులో మున్సిపల్ సాధారణ సమావేశం

**రానున్న పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని పట్టణాన్ని సుందరీ కారణంగా తీర్చిదిద్దాలి – ఎమ్మెల్యే ముప్పిడి**



**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** రానున్న పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం కొవ్వూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపాలిటీ సాధారణ సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కమిషనర్ గ్రంధి సందీప్ కుమార్ అజెండాను ప్రవేశపెట్టారు. ఈ సమావేశానికి ఎక్స్ అఫిషియో సభ్యులు ఎమ్మెల్యే ముప్పిడి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు వారి వార్డులలో కావలసిన అభివృద్ధి పనులపై దృష్టి సారించి రానున్న పుష్కరాల పట్టణ అభివృద్ధి దిశగా ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు పార్టీల కతీతంగా పట్టణ అభివృద్ధి కి పనిచేయాలని పిలుపునిచ్చారు . గత పుష్కరాలలో ప్రభుత్వం నూతనంగా అధికారంలోకి రావడంతో నిర్వహణలో చిన్న చిన్న పొరపాట్లు జరిగినాయని రానున్న పుష్కరాలకు ఎటువంటి పొరపాట్లు జరగకుండా పటిష్టమైన ఏర్పాట్లతో పుష్కరాలను నిర్వహించడంతోపాటు పట్టణాన్ని సుందరీకరంగా తీర్చిదిద్దడంలో ఇప్పటి నుండే ప్రణాళికను సిద్ధం చేసి అభివృద్ధి పనులను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి తెలుగుదేశం ఫ్లోర్ లీడర్ సూరపనేని చిన్ని వైసిపి కౌన్సిలర్ మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, బిజెపి కౌన్సిలర్ పిల్లలు మద్రి మురలీకృష్ణ, కమిషనర్ గ్రంధి సందీప్ కుమార్, తదితర కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వం వైద్యుల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలి.

**– ప్రభుత్వ నిర్లక్ష్యం చేస్తే మూడు నుండి సమ్మె.**

కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: ప్రభుత్వం వైద్యుల న్యాయమైన కోరికలు పరిష్కరించాలని పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కోరుకొండ సీతానగరం మండలాల వైద్యులు రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణకు వినతిపత్రాన్ని అందజేశారు. సోమవారం కోరుకొండ జనసేన పార్టీ కార్యాలయంలో పిహెచ్సి వైద్యులు, శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణను కలిసి, వారి న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలియజేస్తూ పలు సమస్యల వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ విషయంపై స్పందించిన బత్తుల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కారానికి కృషి చేస్తానని వైద్యులకు తెలిపారు. ప్రభుత్వ వైద్యులకు 30శాతం ఉన్న పీజీ కోటాను అమలు చేయాలని, అర్హులైన వైద్యులకు ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లో సకాలంలో ఇవ్వాలన్నారు. ప్రభుత్వం అనునిత్యం అనేక వాట్సాప్ యాప్ లతో సమయాన్ని వృధా చేస్తుందని, దీంతో ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వైద్యులు తెలిపారు. ఈ విషయాన్ని ప్రభుత్వం పునః పరిశీలించాల న్నారు. తమ నాయకులు ఈ సమస్యలను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి వెళ్ళడానికి సన్నాహాలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం తమ న్యాయమైన కోర్కెలను తీర్చకపోతే, అక్టోబర్ మూడో తేదీ నుండి సమ్మె సైరన్ మోగిస్తునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు ప్రజ్ఞ,కృష్ణవేణి,జ్ఞానచంద్ర,తరణి తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం చెయ్యాలి.

**– ఆదివాసి స్పెషల్ డిఎస్సి తక్షణమే ప్రకటించాలి.**

**– ఐటీడీఏ ద్వారా ట్రైకార్ రుణాలు మంజూరు చేయాలి.**

**– ఏపీ ఆదివాసి జేఏసీ డిమాండ్.**



**రంపచోడవరం, విశ్వం వాయిస్ న్యూస్:** షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకల చట్టం తక్షణమే ప్రకటించి ఆదివాసి ప్రత్యేక డిఎస్సి ప్రకటించాలని ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా,రంపచోడవరం మండల కేంద్రంలో ఉన్న యుటిఎఫ్ భవనం నందు ఈరోజు ఆదివాసీల అఖిలపక్ష సమావేశం ఆదివాసీ నిరుద్యోగుల సంఘం,ఆదివాసీ స్పెషల్ డిఎస్సి సాధన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు సమావేశంలో మాట్లాడుతూ 2025 మెగా డీఎస్సీ లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు చేయడంతో ఆదివాసీ నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.కావున ఆదివాసీ నిరుద్యోగులకు న్యాయం చేయాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం తక్షణమే ప్రకటించి ఆదివాసి స్పెషల్ డిఎస్సి తక్షణమే ప్రకటించాలని,ఐటీడీఏ బైలా మరియు గురుకుల బైలా ప్రకారం ఉపాధ్యాయ ఉద్యోగ నియమకాలు,ప్రమోషన్స్ మరియు బదిలీలు జరగాలని,ఎన్నికల ముందు ఏపీ సీఎం అరకలో స్థానిక ఆదివాసీ నిరుద్యోగులకు వందశాతం ఉద్యోగాలు భర్తీ చేసేందుకు జీవో నెంబర్ 3 పునరుద్ధరించి ప్రత్యామ్నాయ జీవో ఇస్తానన్న హామీ నిలబెట్టుకోవాలన్నారు.ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులు స్థానిక ఆదివాసీ నిరుద్యోగులతో భర్తీ చేయాలని,ఐటీడీఏ ద్వారా ట్రైకార్ రుణాలు ఆదివాసీ నిరుద్యోగ యువతకు తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఆదివాసి నిరుద్యోగులంతా శాంతియుత ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.అనంతరం భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ నాయకులు పంతు బాలకృష్ణ, ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర,మడకం బంగారు బాబు,మడి మురళి,గుమ్మడి లోవ ప్రసాద్,పులి అశోక్,అడ్వకేట్ మడివి రవితేజ,దూసరి కనకదుర్గ,పద్మ,రత్నాకర్,పి.రాజ్ కుమార్,సిహెచ్ విద్యాసాగర్ నడిపూడి సంజీవరెడ్డి,సర్పంచ్ వేట్ల విజయ,తీగల బాబురావు ఆదివాసి నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రాఫైట్ క్రూసిబుల్ పరిశ్రమలపై జిఎస్టిని తగ్గించాలి

చిన్న తరహా పరిశ్రమలను ప్రభుత్వం ఆదుకోవాలి..
ది అల్ ఇండియా గ్రాఫైట్ క్రూసిబుల్ మ్యానిఫేక్చరర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక..
క్రూసిబుల్ పరిశ్రమలను అభివృద్ధి బాటకు కృషి చేస్తాం

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** గ్రాఫైట్ క్రూసిబుల్ చిన్న తరహా పరిశ్రమలను ప్రభుత్వం ఆదుకోవాలని ది అల్ ఇండియా గ్రాఫైట్ క్రూసిబుల్ మ్యానిఫేక్చరర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పేరూరి గంగాధరం, అధ్యక్షులు కొంకు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు వనము జగదీశ్ బాబు లు పేర్కొన్నారు. సోమవారం రాజమండ్రి గ్రాఫైట్ క్రూసిబుల్ మ్యానిఫేక్చరర్స్ అసోసియేషన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రాఫైట్ క్రూసిబుల్ చిన్న తరహా పరిశ్రమలు నిర్వహించడం భారంగా మారిందని అన్నారు. ప్రభుత్వం క్రూసిబుల్ పరిశ్రమలపై 18 శాతం జీఎస్టీ విధించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విధించిన జిఎస్టి ని 5 శాతానికి తగ్గించాలని కోరారు. జీఎస్టీ




తగ్గించడం వల్ల కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు అవకాశం కలుగుతుందని అన్నారు. పరిశ్రమలు అభివృద్ధి చేసేందుకు నూతన టెక్నాలజీ పై కార్మికులకు కార్మిక శాఖ ద్వారా అవకాశం కల్పించి, యంత్రాలు ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. క్రూసిబుల్ పరిశ్రమలు స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిందని అన్నారు. 1924లో స్థాపించినట్లు తెలిపారు. 2024 కు 100 సంవత్సరాలు పూర్తయ్యాయని వివరించారు. శత వసంతాల వేడుకలు ఘనంగా నిర్వహించామని తెలిపారు. ఈ వేడుకలకు హాజరైన టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ హాజరై పరిశ్రమకు కావాల్సిన మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. క్రూసిబుల్ సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు పరిష్కరించాలని కోరారు. ది అల్ ఇండియా గ్రాఫైట్ క్రూసిబుల్ మ్యానిఫేక్చరర్స్ అసోసియేషన్ నూతన గా ఎన్నికైన కార్యవర్గ సభ్యుల వివరాలు: గౌరవ అధ్యక్షులు పేరూరి గంగాధరం, అధ్యక్షులు కొంకు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు వనము జగదీశ్ బాబు,కె.శివ రామకృష్ణ (సామర్లకోట), ప్రధాన కార్యదర్శి రాయపూడి మలేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ పేరూరి కాశీ రాజ్ కుమార్, కోశాధికారి మజ్జి నమ్రత రెడ్డి ఎన్నికయ్యారు. ఈ కార్యవర్గ కమిటీని స్థానిక ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

# ఆ ఇద్దరు భవానీలు మరణానికి అధికార యంత్రాంగమే కారణం

కనీస భద్రతా చర్యలు తీసుకోకపోవడం దారుణం
ప్రజాప్రతినిధులకు అవగాహన లేక చేతులెత్తేశారు
రేవులు శుభ్రపరచాలని అధికారులకు తెలీదా?
చోద్యం చూడడం నగరానికే అవమానం
అధికారులపై క్రిమినల్ కేసులు కట్టి ప్రాసిక్యూట్ చేయాలి..
ఇప్పుడే ఇలా ఉంటె పుష్కరాల మాటేమిటి.
ఇప్పటికైనా విధివిధానాలు రూపొందించి అమలు చేయాలి.
రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ వ్యవస్థాపకుడు మేడా శ్రీనివాస్ డిమాండ్



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** పుష్కర ఘాట్ లో స్నానానికి దిగి ఇద్దరు భవానీలు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ అన్నారు. ఇందుకు మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ యంత్రాంగమే కారణమని ఆయన ఆరోపించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ భవానీలు స్నానాలు చేస్తారని,అలాగే ఎక్కడిక్కడ నుంచో భక్తులు వస్తారని తెల్సి కూడా ముందస్తు చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. కనీస భద్రతా చర్యలు చేపట్టాలని ఆలోచన లేకపోవడం శోచనీయమన్నారు. ప్రజాప్రతినిధులకు అవగాహన లేకచేతులెత్తే శారని కనీసం రేవులు, శుభ్రపర్చాలని, నాచు లేకుండా చేయాలని అధికారులకు తెలీదా అని మేడా శ్రీనివాస్ నిలదీశారు. ప్రధానమైన పుష్కరాల రేవులో గ్రిల్స్ వేసి,శుభ్రం చేయాలన్న ద్యాస లేకుండా ఏమిచేస్తున్నారని అసలు ఎందుకు ఉద్యోగాలు చేస్తున్నారో, ఎందుకు జీతాలు తీసుకుంటున్నారో తెలీని పరిస్థితి నెలకొందని ఆయన వాపోయారు. విజయదశమి, కార్తికమాసం, ధనుర్మాసం , మహాశివరాత్రి వంటి రోజుల్లో భవానీ దీక్షలు,అయ్యప్ప దీక్షలు చేసేవాళ్ళు,భక్తులు పుణ్యస్నానాలు ఆచరించడానికి వస్తారని తెలీదా అని మేడా శ్రీనివాస్ ప్రశ్నించారు.అధికార యంత్రాంగం చోద్యం చూస్తుంటే ఎంత అవమానకరమో అని ఆయన అన్నారు. పర్వ దినాల్లో ఇంతమంది భక్తులు వస్తారు, ఇన్ని ఏర్పాట్లు చేయాలి, రేవుల్లో తగిన కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి వంటి విషయాలకు సంబంధించి ముందస్తు ఇంటిలిజెన్స్ రిపోర్టులు ఉండాలి కదా అని మేడా శ్రీనివాస్ ప్రశ్నించారు. సిసి కెమెరాలు పనిచేస్తున్నాయో లేదో తెలీదు, అసలు ప్రభుత్వ కార్యాలయాలు, యంత్రాంగం ఎందుకు ఉందో తెలీదు అని మండిపడ్డారు. ఛస్తే చావండి, ఎవరైనా స్నానం చేస్తే మాకు సంబంధం లేదు, పోతే ప్రాణం పోతుంది, ఏదో సానుభూతి తెలియజేస్తాం అన్న రీతిలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా ఉందని మేడా శ్రీనివాస్ విమర్శించారు. ఆ ఇద్దరి మరణానికి మున్సిపల్, రెవెన్యూ అధికారులను బాధ్యులుగా చేసి క్రిమినల్ కేసులు కట్టి, ప్రాసిక్యూట్ చేయాలనీ ఆయన డిమాండ్ చేసారు. ఇప్పుడే ఇలా ఉంటె రేపొద్దున గోదావరి పుష్కరాల సమయంలో ఏంచేస్తారని ఆయన నిలదీశారు. గత పుష్కరాల్లో 53మంది చనిపోతే 28అని, 32అని తప్పుడు లెక్కలు చూపించారని ఆయన ఆరోపించారు. పుష్కరాలకు ఎలా ఉంటుందోనని జనం భయపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటి నుంచే విధివిధానాలు రూపొందించి కఠినంగా అమలు చేయాలని మీద శ్రీనివాస్ డిమాండ్ చేసారు. పొరపాటు జరిగితే లీగల్ గ చర్యలుంటాయని సర్క్యులర్ జారీ చేయాలన్నారు.తాగునీరు బాగోదు,కాల్వలు బాగోవు అసలు ఇక్కడ అధికారుల ను మొత్తం మార్చేసి కొత్తవాళ్లను వేసి పని చేయించాలని ఆయన సూచించారు.

# వ్యాపార సంఘాలు అధికారులతో సమావేశం
# నిర్వహించిన అడపా ఉదయ భాస్కర్

**అమలాపురం, జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ సెప్టెంబర్ 29 :** కేంద్రం ప్రకటించిన వస్తు సేవలు పన్ను తగ్గింపు జిఎస్టి 2.0 ప్రయోజనాలపై ప్రజలలో విస్తృత అవగా హన కల్పి స్తూ ఆ యొక్క ఫలాలు లక్షిత వర్గాలవారు పొందేలా అధికారులు వ్యాపార సంఘాలు నెలరోజులపాటు ప్రచార కార్యక్రమాల ద్వారా కృషిచే యాలని జిల్లా పౌరసర ఫరాల అధికారి అడపా ఉదయ భాస్కర్ అన్నారు సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు వ్యాపార సంఘాలు అధికారులతో సమావేశం నిర్వహించి జిఎస్టి 2.0 సంస్క రణల ఫలాలను సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పేరిట నెల రోజుల పాటు ప్రచార అవగాహన కార్యక్రమాలు పక్కాగా నిర్వహించేలా దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ నెలరోజులపాటు ప్రచార కార్యక్రమాలు ద్వారా జిఎస్టి ఫలాలు లబ్ధిని క్షేత్రస్థాయి వరకు చేర్చాలన్నారు వ్యాపారస్తులు తమ షాప్ ముందు పాత రేట్లు ఈనెల 22న అమల్లోకి వచ్చిన తగ్గింపు రేట్లు ప్రదర్శన బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అంతిమ%శీ%గా ప్రజలకు జీఎస్టీ 2.0 ప్రయోజనాలను చేకూర్చాలన్నదే ప్రభుత్వ ఆశ యమన్నారు.ఈనెల 25 నుండి అక్టోబర్ 19 వరకు ప్రచార కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. జీఎస్టీ సవరణల వల్ల సామాన్య ప్రజలు, రైతులు, మహి ళలు, యువతకు ధరలు తగ్గడం ద్వారా గణనీయ మైన సేవింగ్స్ లభించను న్నాయన్నారు పల్లె, పట్టణంలో అన్ని ప్రతి ఇంటికి ఈ ప్రయోజనాలు చేర్చేలా దశలవారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలన్నారు .సెప్టెంబర్ 25%-%29 ఇంటింటి ప్రచారం, సెక్రటేరియట్ సిబ్బంది గడ ప గడపకు వెళ్లి జీఎస్టీ తగ్గింపు వల్ల వచ్చిన సేవింగ్స్ వివరించారన్నారు ఇప్పటికే వచ్చిన ధర తగ్గింపు,






రోజువారి వాడే వస్తువులు, ఇంటి ఖర్చులలో సేవింగ్స్ వివరించటం. డిజిటల్, ప్రింట్ మీడియా ద్వారా ప్రచారం సెప్టెంబర్ 30%-% అక్టోబర్ 6 వరకు రైతు సేవా కేంద్రాలు, ట్రాక్టర్ షో, విడిభాగాలు సూక్ష్మ పోషకాలు ఎరువులు ద్వారా వ్యవసాయ రంగ ప్రయోజనాలు వివరించాల న్నారు.అక్టోబర్ 7%-%13 విద్య, ప్రతిభావృద్ధి, ఆయా రంగాల్లో జిఎస్టి తగ్గింపు వల్ల కలిగిన ప్రయోజనాలు వివరించాలన్నారు.విద్యాసంస్థల్లో ఎస్సే, పెయిం టింగ్ పోటీలు, అవగాహన కల్పిం చాలన్నారు అక్టోబర్ 14%-% 18: అభివృద్ధి, సంపద సృష్టిలో కొత్త జిఎస్టి వల్ల వచ్చిన లాభాలు ప్రజలకు వివరించాలన్నారు అక్టోబర్ 19: దీపావళి సందర్భం గా, జిల్లా వ్యాప్తంగా ప్రజా ఉత్సవాలు, గణనీయ భాగ స్వామ్యం ద్వారా ముగింపు. మండల, జిల్లా, గ్రామ స్థాయిలో నోడల్ అధికారుల నియామకం. గ్రామ, వార్డు సెక్రటేరియట్ సిబ్బంది ద్వారా ప్రచారం బహిరంగ హోర్డింగ్స్, సోష ల్ మీడియా పోస్టులు, డిజిటల్ మాధ్యమాల ద్వారా ప్రచారం., వ్యాపార సంఘాలు, శాఖల సమన్వ యంతో తగ్గిన వస్తువులు, సేవల్లో ప్రజల సేవింగ్స్ ను వివరించాలన్నారు. ఎం ఎస్ ఎం ఈ లు రైతులు, యువత, మహిళలు, వృద్ధులు, చిన్న వ్యాపారాలు మొదలైన అనేక వర్గాలకు ప్రయోజనాలు చేర్చడం ఈ పవిత్ర సమయంలో గ్రామీణ, అన్ని ప్రాంతాల్లో సూపర్ జీఎస్టీ సేవింగ్స్ ప్రచారం ద్వారా ప్రజలకు చేకూరే లబ్ధి, సేవింగ్స్ తదితర ప్రయోజనాలు పొందేలా పాటుపడాలన్నారు. ప్రాణాంతక వ్యాధులు ఔషధాలపై పూర్తిగా జీఎస్టీకి మినహాయింపు ఇచ్చారన్నారు. కమర్షియల్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ మరియు జిల్లా జీఎస్టీ 2.0 ప్రయోజనాలు కల్పన నోడల్ అధికారి సిహెచ్ రవికాంత్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రచార కార్యక్రమాలను ఆయన అధికారులకు వ్యాపార సంఘాల సభ్యులకు వివరించారు ఈ కార్య క్రమంలో వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ జగన్మోహన్ రెడ్డి జిల్లాస్థాయి అధికారులు చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు వ్యాపార సంఘాల ప్రతినిధులు జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు

## జిల్లా స్పెషల్ బ్రాంచ్ సిఐగా పుల్లారావు...

**మండపేట టౌన్...**
**విశ్వంవాయిస్ న్యూస్...** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్పెషల్ బ్రాంచ్ (ఎస్ బి) సి ఐ గా పుల్లారావు భాద్యతలు చేపట్టారు. ఆయన మండపేట టౌన్ ఎస్ ఐ గా, మండపేట రూరల్ సి.ఐ గా గతంలో పనిచేశారు. ఇపుడు స్పెషల్ బ్రాంచ్ సి ఐ గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రం అమలాపురం లో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, అదనపు ఎస్పీ ప్రసాద్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. స్పెషల్ బ్రాంచ్ సి ఐ గా పుల్లారావు నియామకం పట్ల మండపేట నియోజకవర్గం ప్రముఖులు అభినందనలు తెలిపారు.



## కపిలేశ్వరపురం ఎంపిపి అధ్యక్షురాలు మేడిశెట్టి సత్యవేణి రాజీనామా....

**కపిలేశ్వరపురం మండలం...**
**విశ్వంవాయిస్ న్యూస్...** కపిలేశ్వరపురం మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు మేడిశెట్టి సత్యవేణి దుర్గారావు తన పదవికి సోమవారం రాజీనామా చేసారు. జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ కు రాజీనామా పత్రాన్ని అందజేశారు. వ్యక్తిగత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. 2021 మండల ప్రజాపరిషత్ ఎన్నికల్లో టేకి గ్రామానికి వైసిపి నుండి పోటీ చేసి ఎంపీటీసీగా ఎన్నికైన సత్యవేణి దుర్గారావు, తర్వాత కపిలేశ్వరం మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. రాజీనామా పత్రంలో పేర్కొన్న మేరకు, అధ్యక్ష పదవికి మాత్రమే రాజీనామా చేస్తున్నానని టేకి గ్రామ ఎంపీటీసీగా తన సేవలను భవిష్యత్తులో కొనసాగిస్తానని స్పష్టం చేశారు.



## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో ఎన్ క్యూ ఏ ఎస్ టీం సభ్యులు తనిఖీలు




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల నాగంపల్లి గ్రామం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ టీం ఈ ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు అందుతున్న ఆరోగ్య సేవలు, అవసరమైన పరికరాలు, వాటి నిర్వహణ గురించి వర్చువల్ గా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమ పర్యవేక్షణ అధికారి డా.ఎస్. సుధ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించే నిమిత్తమై ప్రభుత్వం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను నిర్మించిందని 14 రకాల టెస్టులు 105 రకాల మందులు ఇక్కడ ఉచితంగా అందుబాటులో ఉంచిందని వీటిని ప్రజలు పూర్తిగా వినియోగించుకోవాలని తెలియజేశారు.తూర్పుగోదావరి జిల్లా ఎన్.క్యు.ఏ.ఎస్ కన్సల్టెంట్ డాక్టర్ సుధ మాట్లాడుతూ వారం రోజులలో నాగంపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రానికి ఎన్.క్యూ.ఏ.ఎస్ నుండి ధ్రువీకరణ పత్రం వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ఏవీకే చైతన్య ఎం పి హెచ్ ఈ ఓ ఎస్. రాయుడు, సూపర్వైజర్ కె. సుధాకర్, ఎం ఎల్ హెచ్ పి ఎన్.ఎస్.సుందరి, ఏ ఎన్ ఎం కె.సత్యవతి, హెల్త్ అసిస్టెంట్ ఎన్.వెంకటరావు, ఆశా కార్యకర్తలు ఇ.నాగమణి, టి. విజయ,ఎన్.వెంకటరత్నం, వి. కుమారి, సిహెచ్ రామ సీత, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ భరత్ ఆధ్వర్యాన సహస్ర కుంకుమార్చన,పడిపూజ

– హాజరైన వైసిపి మాజీ ప్రజాప్రతినిధులు, పురప్రముఖులు హాజరు

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** భవాని మాలధారణలో ఉన్న మాజీ ఎంపీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి స్థానిక వివిఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ లో సహస్ర కుంకుమార్చన, పడిపూజ, భవాని భజన జరిగాయి. భరత్ దంపతులు, కుమార్తెలు అలాగే రాష్ట్ర బిసి సంఘాల జేఏసీ అధ్యక్షుడు మార్గాని నాగేశ్వరరావు దంపతులు పీటలపై కూర్చుని శాస్త్రోక్తంగా కుంకుమార్చన, పడిపూజ నిర్వహించారు. శ్రీ దేవి నవరాత్రుల సందర్భంగా మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్,వైసిపి మాజీ మంత్రులు, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు , పురప్రముఖులు,వైసిపి శ్రేణులు,భవానీలు,భక్తులు పాల్గొన్నారు.అనంతరం వచ్చినవారందరికీ అల్పాహారం అందజేసారు.



## వనము జగదీశ్ బాబు ను సత్కరించిన శ్రీఘకొళ్ళపు శివరాముడు బృందం

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** ది అల్ ఇండియా గ్రాఫైట్ క్రూసిబుల్ మ్యానిఫేక్చరర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఉపాధ్యక్షుడుగా ఎన్నికైన వనము జగదీశ్ బాబు కి శాలువా కప్పి, బొకే తో సత్కరించి అభినందన లు తెలియజేసిన ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శ్రీఘకొళ్ళపు శివరామ సుబ్రహ్మణ్యం, మాజీ కార్పొరేటర్ ప్రసాదుల హరనాథ్, వంకాయల శ్రీనివాస్, పీయూష్ అగర్వాల్ ,రమేష్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రభుత్వం వైద్యుల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలి.

– ప్రభుత్వ నిర్లక్ష్యం చేస్తే మూడు నుండి సమ్మె.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** ప్రభుత్వం వైద్యుల న్యాయమైన కోరికలు పరిష్కరించాలని పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కోరుకొండ సీతానగరం మండలాల వైద్యులు రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణకు వినతిపత్రాన్ని అందజేశారు. సోమవారం కోరుకొండ జనసేన పార్టీ కార్యాలయంలో పిహెచ్సి వైద్యులు, శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణను కలిసి, వారి న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలియజేస్తూ పలు సమస్యల వినతిపత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ విషయంపై స్పందించిన బత్తుల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దృష్టికి తీసుకువెళ్లి, పరిష్కారానికి కృషి చేస్తానని వైద్యులకు తెలిపారు. ప్రభుత్వ వైద్యులకు 30శాతం ఉన్న పీజీ కోటాను అమలు చేయాలని, అర్హులైన వైద్యులకు ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లో సకాలంలో ఇవ్వాలన్నారు. ప్రభుత్వం అనునిత్యం అనేక వాట్సాప్ యాప్ లతో సమయాన్ని వృధా చేస్తుందని, దీంతో ప్రజలకు మెరుగైన వైద్యాన్ని అందించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని వైద్యులు తెలిపారు. ఈ విషయాన్ని ప్రభుత్వం పునః పరిశీలించాల న్నారు. తమ నాయకులు ఈ సమస్యలను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి దృష్టికి వెళ్ళడానికి సన్నాహాలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం తమ న్యాయమైన కోర్కెలను తీర్చకపోతే, అక్టోబర్ మూడో తేదీ నుండి సమ్మె సైరన్ మోగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు ప్రజ్ఞ,కృష్ణవేణి,జ్ఞానచంద్ర,తరణి తదితరులు పాల్గొన్నారు.

# అబ్బిరెడ్డి రామదాసు చెడీ-తాలింఖానా 170వ వార్షికోత్సవ సన్నాహక ప్రదర్శన

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** స్థానిక మహిపాల వీధి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు అబ్బిరెడ్డి రామదాసు చెడీ-తాలింఖానా సన్నాహక ప్రదర్శన కార్యక్రమంలో చెడీ-తాలింఖానా గురువు అబ్బిరెడ్డి మల్లేష్ వీర విద్యనీ ప్రదర్శించారు, ఈ చెడీ-తాలింఖానా వీర విద్య ఆది గురువు అయిన కీ" శే" అబ్బిరెడ్డి రామదాసు (మొదటితరం) 1856 లో సిపాయిల తిరుగుబాటుకి ఒక సంవత్సరం ముందు ఈయన ఈ విద్యకు అంకురార్పణ చేశారు. స్వతంత్ర పోరాట స్ఫూర్తి ఇందులో ఇమిడి ఉంది. ఆయన బర్మా ఇప్పటి మయాన్మార్ లో తన మేనమామ దగ్గర ఈ విద్యను అభ్యసించారు. బర్మా కూడా అప్పట్లో అఖండ భారత దేశంలో ఒక భాగం. శ్రీకృష్ణదేవరాయలు సైన్యాధిపతి వారసులుగా ఉండి నేర్చుకున్న విద్య. తదనంతర కాలంలో అఖండ భారత దేశంలో వివిధ ప్రాంతాలలో వ్యాపారాల నిమిత్తం స్థిరపడి శిక్షణ ఇచ్చేవారు. రామదాసు నేర్చుకున్న విద్యను ఎందరికో తర్ఫీదు ఇచ్చారు, ఈ విద్యను నిశితంగా పరిశీలించిన బ్రిటిష్ ప్రభుత్వం అబ్బిరెడ్డి రామదాసు(1వ తరం)కు తామ్రపత్రం ఇచ్చింది. అప్పట్లో శిక్షణా శిబిరాల కింద వీధుల్లో ఈ చెడీ-తాలింఖానా ప్రదర్శింపబడింది. 1893 పూనా లో బాలగంగాధర్ తిలక్ ఇచ్చిన పిలుపు మేరకు వినాయక చవితి, దసరా ఉత్సవాలను ఊరేగింపులుగా ప్రదర్శిస్తూ చేసుకోవడం జరిగింది. ఆయన కుమారుడైన కీ" శే" అబ్బిరెడ్డి నరసింహారావు (2వ తరం) తన తండ్రి ఆశయాలుకు అనుగుణంగా ఈ విద్యను ప్రోత్సహిస్తూ ఈ



ఉత్సవాలను దిగ్విజయంగా ముందుకు కొనసాగించారు. అలాగే ఈ చెడీ-తాలింఖానా విద్యని రామదాసు మనవడు, నరసింహారావు రెండవ కుమారుడైన కీ" శే" ఆంధ్రరత్న అబ్బిరెడ్డి రామదాసు(3వతరం) కు వారసత్వంగా నెర్పించారు.

ఆయన ఈ అరుదైన వీర విద్యను ప్రదర్శిస్తూ దాదాపు ఐదున్నర దశబ్దాలు(అర్థ శతాబ్దం) పాటు చెడీ-తాలింఖానా ఉత్సవాల ఖ్యాతిని పెంపొందించుతూ ఈ వీర విద్యకు తగిన గుర్తింపు తీసుకువచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రాముఖ్యం పొంది ఆంధ్రరత్న బిరుదుని కూడా సొంతం చేసుకున్నారు. ఎన్నో ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల నుంచి ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఈ విద్యని ప్రస్తుతం రామదాసు కుమారుడు, చెడీ-తాలింఖానా గురువు అయిన అబ్బిరెడ్డి దుర్గా మల్లేశ్వర స్వామి(మల్లేష్)(4వ తరం) వారసత్వంగా కొనసాగిస్తున్నారు. తాను అమెరికా లో ఉంటున్న వాళ్ళ తండ్రి విలువలను పెంచుతూ ప్రతి సంవత్సరం దసరాకి వచ్చి వీర విద్య ప్రదర్శించి ఈ ఉత్సవాలు దిగ్విజయంగా కొనసాగిస్తున్నారు. ప్రతి సంవత్సరం దసరా రోజు ఊరేగింపుగా ఈ విద్యను ప్రదర్శిస్తున్నారు, ఊరేగింపులో అనేక విధములగు కత్తి వరుసలతో, కర్ర సాములతోనూ, అగ్గి బరాటా, మేలు బాణా, లేడి కొమ్ములు, మార్వాడి కొమ్ములు, బళ్ళెములతోను, జువ్వలు, బాణాలతోను, రింగిల్ బరాటాలతోను, బంతుల తాళ్లతోను, డాలు, కత్తులతోను అనేకమంది అనేక విధముల వరసలతో వివిధ రకములుగా చెడి తాలింఖానా చేస్తారు. ప్రత్యేక ఆకర్షణ::: చెడీ-తాలింఖానా గురువు అబ్బిరెడ్డి మల్లేష్ కళ్ళకు రంగు రంగుల గుడ్డలు కట్టుకొని మనిషి కడుపు పైన కొబ్బరికాయలు, కంఠం మీద బీరకాయలు, అరటికాయలు, దోసకాయలు పలు రకముల కాయలు నరుకుచూ ప్రజావాహిని కళ్ళు మిరుమిట్లు గొల్పునట్లు చెడి తాలింఖానా ప్రదర్శిస్తారు.

## ఆలమూరు బంగారు పాపమ్మ ఆలయంలో సామూహిక సరస్వతీ పూజలు

**ఆలమూరు( విశ్వం వాయిస్ న్యూస్):** మండల కేంద్రమైన ఆలమూరు గ్రామంలో అత్యంత పురాతన ఆలయమైన బంగారు పాపమ్మ(స్వర్ణ బాల) ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం మూలా నక్షత్రం సందర్భంగా ప్రధాన అర్చకులు కాళ్లకూరి సూరి పండు ఆధ్వర్యంలో చిన్నారులచే సామూహిక సరస్వతీ పూజలు నిర్వహించారు. విద్యాధిదేవత సరస్వతి దేవి అనుగ్రహం ఉంటే జీవితంలో రాణింపు ఉంటుందని ఈ సందర్భంగా సూరిపండు తెలియజేశారు. సరస్వతి దేవి రూపంలో దర్శనమిస్తున్న స్వర్ణబాల అమ్మవారి అనుగ్రహం గ్రామం మీద సదా ఉండాలని తన ఆకాంక్ష వ్యక్తం చేశారు. అధిక సంఖ్యలో చిన్నారులు సరస్వతి పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



## ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్ పి

### అర్జీ దారుల తో ముఖాముఖీ

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించిన జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల యొక్క వ్రాతపూర్వక అర్జీలను జిల్లా ఎస్పీ స్వయంగా స్వీకరించి వారితో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడి చట్టపరిధిలో విచారించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలి అని, "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను నిర్ణీత గడువులోగా పరిష్కరించి, భాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని, ఆయా ఫిర్యాదులపై తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని ఎస్పి అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యలపై 36 మంది ఫిర్యాదీదారులు వారి సమస్యలను జిల్లా ఎస్పీ కి విన్నవించుకున్నారు.



## అమలాపురం టౌన్ పోలీస్ స్టేషన్లో ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్ పి

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్**
అమలాపురం టౌన్ పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాహుల్ మీనా ఐపీఎస్. క్షేత్రస్థాయిలో పర్యటనలు చేస్తూ పోలీస్ స్టేషన్ ను సందర్శిస్తూ సిబ్బందికి సూచనలు జారి చేస్తున్న జిల్లా ఎస్పి. శాంతి భద్రతల విషయంలో రాజిపడేది లేదని, సిబ్బంది అప్రమత్తతో విధులు నిర్వర్తించాలని, ముందస్తు సమాచారాన్ని సేకరించి ఎప్పటికప్పుడు తెలియజేయాలని ఆదేశాలు జారీచేయడమైనది. అలాగే దసరా పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయవలసింది గా ఆదేశాలు జారీచేయడమైనది.



## సేల్స్ టాక్స్ ఆఫీసర్ తో వ్యాపారస్తుల సమావేశం.

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం కలెక్టర్ ఆఫీస్ లో వ్యాపారస్తులతో సమావేశం ఏర్పాటు చేసినా సేల్స్ టాక్స్ డిప్యూటీ కమిషనర్ .రవికాంత్ . సి టి ఓ జగన్మోహన్ రెడ్డి.డీఎస్ఓ ఉదయ భా స్కర్ చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులతోలి సమావేశం ఏర్పాటు చేసారు జీఎస్టీ విధానంపై తగ్గిన టాక్స్28%నుంచి 18% 12%నుంచి 5% కి కొన్ని వస్తువులకి 0% చేసినారని వేరియేషన్ విధానాన్ని వివరించారు. ప్రతి వ్యాపారస్తుడు షాప్ వద్ద బోర్డు ఏర్పాటు చేయాలన రెండు స్లాపులు విధానాన్ని డిస్ప్లే పై వివరంగా అవగాహన కల్పించడం జరిగిందిఈ కార్యక్రమానికి చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బోణం సత్యవర ప్రసాద్ ముఖ్య సలహాదారుల నల్లాపవన్ కంచిపల్లి అబ్బులు గోల్డ్ మార్కెట్ అధ్యక్షులు మేడిచర్లత్రిమూర్తులు కుప్పాల రామకృష్ణ శేట్ అనిల్ కోవ్వురి వెంకటరెడ్డి నల్లా సుబ్బారావు దొమ్మేటి సాయిబాబు,రేపాక వెంకన్న బాబు రాయడునాని ఇతర వ్యాపార సంఘాలు హాజరయ్యారు.



## రావులపాలెం ప్రాణ సూపర్ స్పెషాలిటీ క్లినిక్ లో వరల్డ్ హార్ట్ డే ప్రత్యేక కార్డియాక్ క్యాంప్

**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం సెప్టెంబర్ 29** వరల్డ్ హార్ట్ డే 2025 సందర్భంగా సోమవారం రావులపాలెం ప్రాణ సూపర్ స్పెషాలిటీ క్లినిక్ లో ప్రత్యేక కార్డియాక్ రిస్క్ అసెస్మెంట్ క్యాంప్ నిర్వహించారు. గుండె సంబంధిత వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించాలనే లక్ష్యంతో ఈ శిబిరం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ గొల్లపల్లి సజిత్ కిషన్ పర్యవేక్షణలో పలు హృదయ పరీక్షలు, రిస్క్ అసెస్మెంట్, లిపోప్రోటీన్ టెస్టులు నిర్వహించారు. సుమారు 150 మంది ప్రజలు ఈ శిబిరంలో పాల్గొని తమ గుండె ఆరోగ్యాన్ని పరీక్షించుకున్నారు. క్యాంప్ లో భాగంగా బేసిక్ కార్డియాక్ చెక్ అప్, పూర్తి కార్డియాక్ హెల్త్ ప్యాకేజీ, కార్డియాక్ పేషెంట్ల కోసం ప్రత్యేక ప్యాకేజీలు తక్కువ ధరలకే అందుబాటులో ఉంచారు. గుండె జబ్బులను ముందుగానే గుర్తించడం ద్వారా పెద్ద ప్రమాదాలని నివారించవచ్చని వైద్యులు ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రాణ సూపర్ స్పెషాలిటీ క్లినిక్ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ విధమైన ఆరోగ్య శిబిరాలు ప్రజలకు మేలును చేకూరుస్తాయి అని ప్రతి ఒక్కరూ తరచుగా తమ గుండె ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలి" అని సూచించారు..



## విజయదుర్గ ఆలయం లో సరస్వతి పూజలు

సరస్వతి దేవి గా దర్శనం ఇస్తున్న అమ్మవారు..

సరస్వతి పూజలో చిన్నారుల సందడి

**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** రావులపాలెం సోమసుందర్ రెడ్డి నగర్ (కొత్త కాలనీ)లోని విజయదుర్గ అమ్మవారి ఆలయం లో సోమవారం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన సరస్వతి పూజలకు మహిళలు, విద్యార్థులు, చిన్నారులు, భక్తులు విస్తృతంగా హాజరై అమ్మవారి కటాక్షం పొందారు. ఆలయ ప్రాంగణం మొత్తం పూలతో, విద్యా ప్రతీకలతో అలంకరించబడింది. ఉదయం నుంచే వేదమంత్రాల నినాదాలు, భక్తి గీతాలు ప్రతిధ్వనించాయి. ప్రత్యేక పూజలు, నిర్వహించగా, అమ్మవారి విగ్రహం వద్ద చిన్నారులు పుస్తకాలు,పెన్నులు ఉంచి ఆశీర్వాదం పొందారు. విద్యాదేవిని ఆరాధించిన విద్యార్థులు విద్యలో అభివృద్ధి సాధించాలని ఆశించారు. పూజల అనంతరం భక్తులుకు కమిటీ వారి ఆధ్వర్యంలో ప్రసాదలు అందించారు ప్రతి సంవత్సరం నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి జన్మనక్షత్రం మూల నక్షత్రం రోజున సరస్వతి పూజను ప్రత్యేకంగా నిర్వహించడం ఇక్కడ సంప్రదాయంగా మారింది. ప్రతి ఏడాది స్థానికులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేస్తుండటం విశేషం. ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ సరస్వతి పూజ విద్యార్థులకు ప్రత్యేకంగా ఎంతో ప్రాముఖ్యం కలిగినదిఅని అందుకే ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నాం అని ఈసారి కూడా భక్తులు విశేషంగా హాజరై అమ్మవారి ఆశీర్వాదం పొందారు అని తెలిపారు. భక్తి, విద్యా విలువల సమ్మేళనంఈ సరస్వతి పూజలు కేవలం ఆధ్యాత్మిక కోణంలోనే కాకుండా విద్యకు, సాంప్రదాయాలకు ప్రాధాన్యతనిచ్చే వేదికగా నిలుస్తున్నాయి. చిన్నారులు భక్తితో అమ్మవారిని ఆరాధించడం ప్రత్యేకతగా నిలిచింది..



## ఎల్ ఐ సి ఏ ఓ ఐ ప్రెసిడెంట్ గా సానబోయిన వీరభద్రరావు

**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** అమలాపురం ఎల్ ఐ సి ఏ ఓ ఐ యూనియన్ సెక్రటరీ జి వినాయక రావు అధ్యక్షతన నూతనంగా ఏ ఓ ఐ యూనియన్ రాజమండ్రి ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన సానబోయిన వీరభద్రరావు సన్మాన కార్యక్రమంను సోమవారం ఘనంగా నిర్వహించారు. స్వీట్స్ పంచిపెట్టి సంబరాలు జరుపుకుంటూ, ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజషన్ అఫ్ ఇండియా (ఏ ఓ ఐ) రాజమండ్రి 4వ డివిజన్ సర్వ సభ్య సమావేశం సెప్టెంబర్ 27 శనివారం పాలకొల్లు లో జరిగగొ ఈ సర్వ సభ్య సమావేశంలో రాజమండ్రి డివిజన్ ఎల్ఐసి ఏజెంట్ ఆర్గనైజషన్ ఆఫ్ ఇండియా (ఏ ఒ ఐ) నూతన అధ్యక్షుడిగా అమలాపురం బ్రాంచ్ సంబంధించిన సానబోయిన వీరభద్ర రావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు డివిజన్ గౌరవ అధ్యక్షుడిగా డి న్ వి డి ప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా డి రమేష్ కుమార్ ,కోశాధికారిగా కె వెంకటేశ్వరరావు ఎన్నికయ్యారు అమలాపురం యూనియన్ ఏర్పడి సుమారుగా 10 నెలల్లో డివిజన్ అధ్యక్షుడిగా పదవి రావడంపై హర్షం వ్యక్తం చేశారు. నూతనంగాఎన్నికైన వీరభద్రరావు మాట్లాడుతూ ఆల్ ఇండియా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ మంజునాథ్ కి ,జోనల్ కమిటీ ప్రధాన కార్యదర్శి పి ఎల్ నరసింహారావు కి, స్టేట్ ప్రెసిడెంట్ టి కోటేశ్వరావు కి, స్టేట్ ప్రధాన కార్యదర్శి,జి రవి కిషోర్ కి ఇప్పటివరకు డివిజన్ ప్రెసిడెంట్ గా చేసిన వై విశ్వేశ్వరావు కి, ప్రధాన కార్యదర్శి కె నాగిరెడ్డి కి కోశాధికారి ఆర్ వి రామకృష్ణ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ యూనియన్ ఇచ్చే ప్రతి పిలుపుని కూడా తూచా తప్పకుండా ఆచరించి డివిజన్లో పని చేస్తానని వారి సహాయ సహకారాలతో పూర్తి బాధ్యతతో ఉంటానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అమలాపురం బ్రాంచ్ మేనేజర్ సుధాకర్ రెడ్డి అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ మధు బాబు క్లాస్ వన్ ఆఫీసర్ శేషగిరి ,డెవలప్మెంట్ ఆఫీసర్ యూనియన్ అధ్యక్షులు దుర్గ ప్రసాద్ , సుబ్రహ్మణ్యం నాయుడు, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు వీరేంద్ర, శ్రీహరి ఎంప్లాయిస్ యూనియన్ ఎస్సీ ఎస్టీ నాయకులు సత్యనారాయణ, శ్యాముల్ క్లియ నాయకులు అరవింద్, ఏజెంట్ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్యాం బాబు, పలువురు ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అమలాపురం యూనియన్ కోశాధికారి డి శివ స్వామి,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏ ఎన్ కుమార్ కె వీరాస్వామి ఎండిఎస్ గౌడ్ బి గోవింద శెట్టి ఎస్ లంకేష్ కే శ్రీనివాస్ ఎం ఏసు దాసు అధికారి బాబ్జి మద్దా సత్యనారాయణ డి వెంకటేశ్వరరావు, అధిక సంఖ్యలో ఏజెంట్లు పాల్గొన్నారు..



## దేవి ఆలయాల్లో చైర్ పర్సన్ రాణి ప్రత్యేక పూజలు...

**మండపేట టౌన్... విశ్వంవాయిస్ న్యూస్...** దేవి నవరాత్రులు సందర్భంగా మండపేట పట్టణంలో గల దుర్గమ్మ తల్లి దేవాలయాలను మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి సోమవారం దర్శించుకున్నారు. 15వ వార్డులో సంతాన గణపతి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన సరస్వతి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. 26వ వార్డులో వేంచేసియున్న శ్రీ కనక దుర్గమ్మ అమ్మవారి దేవాలయాన్ని దర్శించుకొని కుంకుమార్చన,సరస్వతి పూజలు చేశారు. అనంతరం కలువపువ్వు సెంటర్ వద్ద వేంచేసియున్న దుర్గమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నీలం దుర్గ,గ్రంధి శ్రీనివాసు,వంక రాంబాబు,సొసైటీ మాజీ అధ్యక్షుడు పెంకే గంగాధరం తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి కను సన్నల్లో టిడిపి పని చేస్తోంది...

ఓట్ కా చోర్ ఘటన లు బయట పెడతాం...

వై ఎస్ కు వారసుడు జగన్ కాదు..

సీ డబ్లు సి సభ్యులు గిడుగు రుద్రరాజు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** భారతీయ జనతా పార్టీ . కను సన్నల్లో టిడిపి పని చేస్తోందని వెన్నుముఖ లేని నాయకుడు గా చంద్రబాబు మారారని పి సి సి మాజీ అధ్యక్షులు, సిడబ్ల్యుసి సభ్యులు గిడుగు రుద్ర రాజు అన్నారు. అమలాపురంలోని తన స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రి కేయుల సమావేశంలో ఆయన పలు అంశాలు పై మాట్లాడారు. ఓట్ కా చోర్ పై కాంగ్రెస్ పార్టీ నిరంతర పోరాటం చేస్తాదనిఆయన అన్నారు. డిజిటల్ ఓటర్ లిస్టులు అందించాలని తాము కోరుతున్నామని అన్నారు. ఏబీవీపీ, బి జె వై ఎం, యువ మోర్చా లు బిజికి అనుబంధ సంస్థలు అని ఆ విధంగానే ఎలక్షన్ కమిషన్ మారిపోయిందన్నారు. తమ నాయకుడు రాహుల్ గాంధీ త్వరలో ఎన్నికల కమిషన్ పై బాంబు పెల్చానున్నారని గిడుగు అన్నారు. మాన్యువల్ ఓటింగ్ పెట్టాలి. లేదంటే ఈ వి ఎం లను హాక్ చేసే అవకాశం ఉందన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం లో గత ఎన్నికల్లో ఓట్లు పెరిగాయని కేవలం మూడు నెలల వ్యవదిలో ఈ పెరుగుదల కనిపించిం దన్నారు. సంఘటన సృజయన్ అభయన్ అనే విధానం ద్వారా కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకులను నియోజకవర్గ అబ్సర్వర్ లు నియమించి గ్రామస్థాయి నుంచి పని చేయిస్తుందని రుద్ర రాజు అన్నారు. వచ్చే నెల నాలుగో తేదీ నుంచి తాను రాజస్థాన్ ఎన్నికల పరిశీలకుని గా వెళుతున్నట్లు ఆయన చెప్పారు. జి ఎస్ టి ని అయిదు స్లాబ్ లుగా విభజించి ప్రజలను బిజిపి దోచేసిందన్నారు. నేడు రెండు స్లాబ్ లు పేరిట ప్రచారం సాగిస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారులను రాగానే జీఎస్టీని మరింత సింపుల్ చేస్తామని గిడుగు అన్నారు. జగన్మోహన్ రెడ్డి వైయస్ కు వారసుడు కాదని, కాంగ్రెస్ పార్టీ మాత్రమే వైయస్ ఆశయాలను ముందుకు తీసుకువెళుతుందని గిడుగు తెలిపారు.

# కరూర్ తొక్కిసలాటలో 41కి చేరిన మరణాలు

చెన్నై

తమిళనాడులోని కరూర్‌లో జరిగిన తొక్కిసలాటలో మృతుల సంఖ్య 41కి చేరింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిలో సుగుణ అనే మహిళ సోమవారం మృతి చెందింది. చికిత్స పొందుతున్న వారిలో మరొకరి పరిస్థితి విషమంగా ఉండగా, మిగిలిన వారు కోలుకుంటున్నారు. బాధిత కుటుంబాలను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర సమాచార శాఖ సహాయ మంత్రి ఎల్ మురుగన్ సోమవారం పరామర్శించారు. ఘటనపై విచారణ అధికారిగా ఉన్న డీఎస్పీ సెల్వరాజ్‌ను తప్పించి ఆయన స్థానంలో ఏడీఎస్పీ ప్రేమానంద్‌ను తమిళనాడు ప్రభుత్వం నియమించింది. సోమవారం ఎఫ్ఐఆర్‌లో విజయ్ ఆలస్యంగా రావడం, పోలీసులు విధించిన నిబంధనల్ని తుంగలో తొక్కడం, సభకు వచ్చిన జనం నీళ్లు, ఆహారం లేకపోవడం వల్ల నీరసించిపోతున్నారని, రద్దీ మరింత పెరిగితే ఊపిరి ఆడకపోవచ్చని తాము పదేపదే హెచ్చరించినా నిర్వాహకులు ఖాతరు చేయకపోవడంతోనే ఇంత పెద్ద ఘోరం జరిగినట్లు పేర్కొనడం గమనార్హం. ఇదిలావుండగా.. కరూర్ ఘటన గురించి సీఎం స్టాలిన్ వీడియో విడుదల చేస్తూ, జస్టిస్ అరుణా జగదీశన్ నేతృత్వంలోని ఏకసభ్య కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. ముస్ముందు ఇలాంటి ఘటనలు జరగకుండా రాజకీయ పార్టీలు, సంస్థలు, సంఘాల సమావేశాలకు కొత్త మార్గదర్శకాలను రూపకల్పన చేసి ప్రజల ప్రాణ రక్షణ దిశగా



నిబంధనలు కఠినం చేస్తామని స్టాలిన్ పేర్కొన్నారు.

**హైకోర్టును ఆశ్రయించిన నటుడు విజయ్**

తొక్కిసలాట ఘటనపై అనుమానాలు వ్యక్తం చేస్తూ తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు, సినీనటుడు విజయ్ మద్రాసు హైకోర్టు మధురై ధర్మాసనాన్ని సోమవారం ఆశ్రయించారు. ఆయన తరపున టీవీకే ఉప ప్రధాన కార్యదర్శి ఆదవ్ అర్జున తరపున న్యాయవాదులు సోమవారం పిటిషన్ దాఖలు చేశారు. ఇందులో అనేక అనుమానాలు వ్యక్తం చేశారు. విద్యుత్ సరఫరా నిలిపివేశారని, రాళ్లు రువ్వారని, పోలీసులు లాఠీచార్జి చేశారని పేర్కొంటూ స్థానిక డీఎంకే ఎమ్మెల్యే సెంథిల్ బాలాజీపై సైతం అనుమానాలు వ్యక్తం చేస్తూ పలు అంశాలను పిటిషన్‌లో ప్రస్తావించారు. కేసును సీబీఐ విచారణకు అప్పగించాలని కోరారు. బాధితులను పరామర్శించడానికి విజయ్‌కు అనుమతి ఇవ్వాలని, గట్టి భద్రతకు ఆదేశించాలని కోరారు. అత్యవసరంగా విచారించాలని కోరినా.. అక్టోబరు 3వ తేదీన విచారించేందుకు ధర్మాసనం నిర్ణయించింది. తాజా ఘటన నేపథ్యంలో విజయ్ పార్టీ గుర్తింపు రద్దుకు ఆదేశించాలని కోరుతూ మధురైకు చెందిన న్యాయవాది సెల్వకుమార్ మరో పిటిషన్ దాఖలు చేశారు.

ఇదిలావుండగా.. చెన్నై శివారులోని పనయూరు నివాసంలో ఉండే విజయ్ సోమవారం హఠాత్తుగా నగరం నడ్డిబొడ్డున ఉన్న పట్టినంబాక్కం నివాసానికి మకాం మార్చారు. కరూర్ ఘటనపై విజయ్‌తో లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ ఫోన్‌లో మాట్లాడారు. కాగా.. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు అత్యంత సన్నిహితుడైన ఆడిటర్ గురుమూర్తిని టీవీకే సంయుక్త కార్యదర్శి నిర్మల్‌కుమార్ నేతృత్వంలోని బృందం చెన్నైలో కలిసినట్టు సమాచారం. బీజేపీ ఎంపీ హేమమాలిని నేతృత్వంలో కరూర్ ఘటనపై విచారణకు బీజేపీ అధిష్టానం కమిటీని నియమించినట్టు తెలిసింది.

**ఉరేసుకున్న టీవీకే పార్టీ నేత**

కరూర్‌లో తమ పార్టీ నేత ప్రచారం సందర్భంగా చోటుచేసుకున్న ఘటనతో తీవ్ర మనస్తాపానికి గురైన విల్లుపురం జిల్లా వీరపట్టుకు చెందిన టీవీకే పార్టీ నాయకుడు అయ్యప్ప (26) ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతడు రాసిపెట్టిన లేఖ ఆధారంగా పోలీసులు విచారణ జరుపుతున్నారు.

# ఐసీయూలో భూమి!

భూమికి బాగా సుస్తీ చేసింది. అవనికి ఆధారంగా నిలుస్తున్న 9 పర్యావరణ వ్యవస్థల్లో ఏడింటి ఆరోగ్యం క్షీణించింది. శాస్త్రవేత్తల పరిభాషలో వీటిని 'ప్లానెటరీ బౌండరీస్' అంటారు. తాజాగా.. భూగ్రహంపై 70% భూభాగాన్ని ఆక్రమించటమే కాకుండా జీవావరణాన్ని కంటికి రెప్పలా కాపాడే సముద్రం కూడా అనారోగ్యం పాలైంది. సముద్ర జలాల ఆమ్లీకరణ హద్దుమీరి ప్రమాద ఘంటికలు మోగించటం ఇదే మొదటిసారి! అయినప్పటికీ, ఇంకా ఆశ మిగిలి ఉందని, ఇప్పటికైనా మానవాళి మేలుకోవాలని 'ప్లానెటరీ హెల్త్ చెక్ 2025' తాజా నివేదిక హెచ్చరిస్తోంది.

భూమి ఒక రోగి అయితే, అది ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో పడి ఉండేదని పోట్స్‌డ్యామ్ ఇన్ స్టిట్యూట్ ఫర్ క్లైమేట్ ఇంపాక్ట్ రీసెర్చ్ (పీఐకే) వెలువరించిన 'ప్లానెట్ హెల్త్ చెక్ 2025' నివేదిక చెబుతోంది. జర్మనీ కేంద్రంగా పనిచేస్తున్న ఈ సంస్థ.. భూ ఆరోగ్య స్థితిగతులపై అధ్యయనంలో చురుగ్గా పనిచేస్తోంది. పరిశోధకులు గుర్తించిన తొమ్మిది పర్యావరణ సరిహద్దుల్లో మూడు ప్రమాదకర హద్దును దాటాయని 2009లో తొలుత గుర్తించారు. వీటి సంఖ్య 2023 నాటికి ఆరుకు, ప్రస్తుతం 9కి పెరిగింది. శాస్త్రవేత్తలు భూమి ఆరోగ్యాన్ని.. దాని ఉత్పాదకత, మానవులు వాడుకున్న తర్వాత మిగిలిన శక్తి అనే 2 సూచికలను ఉపయోగించి కొలుస్తారు.

**1 వాతావరణ మార్పు**

వాతావరణంలో కార్బన్‌డయాక్సైడ్ (సీఓ2) 350 పీపీఎం (పార్ట్స్ పర్ మిలియన్) స్థాయిలో ఉంటే మంచిది. కానీ ఇది 423కి పెరిగింది. 450కి చేరితే మరింత ప్రమాదకరం. ఈ కారణంగానే ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరిగి, విపత్తులు తీవ్రమవుతున్నాయి.

**2 జీవావరణ సమగ్రతలో మార్పు**

మనం చేసే పనులు జీవావరణ సమగ్రతపై ఒత్తిడి పెంచుతున్నాయి. ప్రకృతిలో ఉన్న శక్తిలో 10 శాతాన్ని మనుషులు వాడుకుంటే ప్రకృతి తిరిగి దాన్ని పూడ్చుకొని తెప్పరిల్లుతుంది. కానీ, మనం 30% వాడేసుకుంటున్నాం. వ్యవసాయం, పశువుల పెంపకం, నగరీకరణ, పరిశ్రమల కోసం భూమి సహజ స్థితిని విపరీతంగా మార్చటం వల్ల.. జీవవైవిధ్యం ప్రమాదకర స్థాయిలో అంతరిస్తోంది.

**3 భూ వ్యవస్థ మార్పు**

అడవులు భూగోళంపై వాతావరణాన్ని స్థిరంగా ఉంచటంలో కీలకపాత్ర పోషిస్తాయి. అసాధారణంగా అడవులు నరికివేసి భూమిని చిన్నాభిన్నం చేస్తున్నాం. వ్యవసాయం, నగరీకరణ, పశుపోషణ కోసం తీవ్రస్థాయిలో భూ వినియోగ సహజ స్థితిని మార్చటం సమస్యగా మారింది. 2000%–%2018 మధ్యలో 90% అడవుల నరికివేత వ్యవసాయం (52%), పశుపోషణ (38%) కోసమే జరిగింది. ప్రపంచ భూభాగంలో అడవులు 75% ఉంటే మేలు. అయితే, ఇప్పుడు 59 శాతానికి తగ్గిపోయాయి.

**4 మంచినీటి మార్పు**

పరిమితి దాటిని మంచి నీటి వినియోగం జల చక్రాన్ని దెబ్బతీస్తోంది. నదుల్లో పారే నీటిని 12.9% వాడుకుంటే పర్వాలేదు. కానీ, ఇప్పుడు 22.6% వాడుతున్నాం. భూగర్భ జలాలను 12.4% వాడుకుంటే పర్వాలేదు.మనం 22% వినియోగిస్తున్నాం.

**5 జీవ భౌతిక రసాయన మార్పులు**

రసాయనిక ఎరువులను పంటలు ఉపయోగించుకునేది తక్కువ.. నీటిని, భూమిని కలుషితం చేసేదే ఎక్కువ. ఇవి చివరికి సముద్ర జలాల్లోకీ చేరి పర్యావరణ వ్యవస్థలను కూడా అస్తవ్యస్తం చేస్తున్నాయి. భాస్వరం ఎరువులను ప్రపంచవ్యాప్తంగా ఏడాదికి 62 లక్షల టన్నులు వాడితే పర్వాలేదు. కానీ, 11 కోట్ల టన్నులు వాడుతున్నాం. నత్రజని ఎరువును ఏటా 6.2 కోట్ల టన్నులు వాడితే పర్వాలేదు. కానీ, 8.2 కోట్ల టన్నులు వాడుతున్నాం. ఇతర ఆరు రకాల సరిహద్దులను కూడా ఈ ఎరువులు ప్రభావితం చేస్తున్నాయి.

**6 సముద్రాల ఆమ్లీకరణ**

వాతావరణంలోకి విడుదలయ్యే కార్బన్‌డయాక్సైడ్‌లో చాలా వరకు సముద్రాలే పీల్చుకుంటాయి. దీనివల్ల సముద్ర జలాల్లో ఆమ్లగుణం పెరిగిపోతుంది. ఇది ఒక స్థాయికి మించితే సముద్ర జీవ వ్యవస్థలకు ప్రమాదం. ఫలితంగా సీఓ2ను పీల్చుకునే శక్తి సముద్రాలకు తగ్గిపోతుంది. దీంతో భూగోళం మరింత వేడెక్కుతుంది.

**7 వాయు కాలుష్యం**

గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు చర్యలు తీసుకోవటం వల్ల ఈ కాలుష్యం తగ్గుముఖం పట్టింది. 9 సరిహద్దుల్లో సురక్షిత స్థాయిలో ఉన్న రెండింటిలో ఇదొకటి.

**8 ఓజోన్ పొర**

సౌర వ్యవస్థ నుంచి అతినీలలోహిత కిరణాలను భూమిపైకి రాకుండా వడకట్టేది ఆకాశంలోని ఓజోన్ పొర. గతంలో ఇది క్షీణించడంతో ప్రపంచ దేశాలు చర్యలు తీసుకున్నాయి. దీంతో ఓజోన్ పొర మందం ఇటీవల పెరుగుతోంది. తొమ్మిదింటిలో సురక్షిత స్థాయిలో ఉన్న రెండోది ఇదే.

**9 నావల్ ఎంటిటీస్**

మనుషులు తయారుచేసిన రసాయనాలు, ప్లాస్టిక్‌లు.. వీటి కిందికి వస్తాయి. సూక్ష్మ ప్లాస్టిక్ పదార్థాలు సముద్ర జంతువుల్లోకి, మన దేహాల్లోకి చేరి చేటు చేస్తున్నాయి. అయితే, వీటి ముప్పు ఎంత అనేది అంచనా వేయాల్సి ఉంది.

# రాహుల్ ప్రాణాలకు ముప్పు

న్యూఢిల్లీ

ఒక టెలివిజన్ చర్చా కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుని, ఏబీవీపీ మాజీ నేత చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. ఈ విధమైన వ్యాఖ్యలు చేసిన నేతపై వెంటనే చర్యలు తీసుకోకపోతే లోక్‌సభలో ప్రతిపక్ష నేతపై హింసకు పాల్పడినట్లు నిర్ధారణ అవుతుందని వేణుగోపాల్ వ్యాఖ్యానించారు. ఆ లేఖలో కేసీ వేణుగోపాల్ ఆర్ఎస్ఎస్ విద్యార్థి విభాగం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ప్రింటు మహదేవ్ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై హత్యా బెదిరింపులకు పాల్పడ్డారని పేర్కొన్నారు. మహదేవ్ బీజేపీ ప్రతినిధి అని, ఒక మలయాళ ఛానెల్‌లో జరిగిన చర్చా కార్యక్రమంలో ఈ విధమైన వ్యాఖ్యలు చేశారన్నారు. రాహుల్ గాంధీని ఛాతీపై కాల్చి చంపాలని మహదేవ్ బహిరంగ ?ప్రకటన చేశారని, ఇది ఎంతమాత్రం నోరు జారడం కాదని, పొరపాటు, అతిశయోక్తి అంతకన్నా కాదన్నారు. ఇది ప్రతిపక్ష నేత, దేశంలోని అగ్ర రాజకీయ నాయకులలో ఒకరైన వ్యక్తికి ఎదురైన హత్యా బెదిరింపని వేణుగోపాల్ పేర్కొన్నారు. బీజేపీ అధికార ప్రతినిధి ఇలాంటి విషపూరిత మాటలు మాట్లాడటం చూస్తుంటే రాహుల్ గాంధీ ప్రాణాలకు ముప్పు ఏర్పడటమే కాకుండా, రాజ్యాంగం ప్రకారం ప్రతీ పౌరునికి ఇవ్వవలసిన ప్రాథమిక భద్రతా



హామీలకు భంగం వాటిల్లినట్లు అవుతుందని వేణుగోపాల్ అన్నారు. కాగా రాహుల్ గాంధీ భద్రతను పర్యవేక్షిస్తున్న సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) ఇటీవల రాహుల్ గాంధీ భద్రతకు ముప్పు ఉందని హోంశాఖకు పలు లేఖలు రాసిందని వేణుగోపాల్ గుర్తు చేశారు. అలాగే సీఆర్‌పీఎఫ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు రాసిన ఒక లేఖ అనుమానాస్పద పరిస్థితుల్లో మీడియాకు లీక్ అయ్యిందని అన్నారు. రాహుల్ గాంధీని తమ హక్కుల పరిరక్షకునిగా భావిస్తున్న లక్షలాది మంది భారతీయులు ఆయనకు ప్రాణహాని ఉందని తెలిసి, తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీకి ఎదురైన బెదిరింపు కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తిపై జరిగిన దాడి అని అన్నారు. ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన చర్య అని, అందుకే దీనిపై హోంశాఖ త్వరగా, నిర్ణయాత్మకంగా, బహిరంగంగా చర్య తీసుకోవడంలో విఫలమైతే, ఈ చర్యకు సహకరించినట్లు అవుతుందని వేణుగోపాల్ పేర్కొన్నారు.

## జీఎస్టీ తగ్గింపుతో పెరిగిన పొదుపు

న్యూఢిల్లీ

వస్తు–సేవల పన్ను (జీఎస్టీ) విషయంలో ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలను ప్రధాని మోదీ సమర్థించుకున్నారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొడుతూ 'ప్రగల్భాలు పలికేవారి' (బయాన్ బహదూర్) మాటలకేమిగానీ జీఎస్టీ తగ్గింపు కారణంగా ప్రజలకు సొమ్ము ఆదా అయిందని చెప్పారు. యూపీఏ పాలనతో పోల్చినప్పుడు సంవత్సరానికి రూ.లక్ష వ్యయం చేసే కుటుంబం ప్రస్తుతం రూ.20వేలను మిగుల్చుకోగలుగుతోందని చెప్పారు. సోమవారం ప్రధాని మోదీ ఇక్కడ బీజేపీ ఢిల్లీ శాఖ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ జీఎస్టీ తగ్గింపుతో పాటు ఆదాయపు పన్నులో మినహాయింపులు ఇచ్చిన కారణంగా ప్రతియేటా ఒక్కో కుటుంబానికి రూ.2.5 లక్షల మేర ఆదా అవుతోందని తెలిపారు. ఈ సంస్కరణలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ముఖ్యంగా ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో ప్రచారం చేయాలని కార్యకర్తలను కోరారు.

# ఆ పాపం విజయ్‌దే!

చెన్నై/న్యూఢిల్లీ

తమిళనాడులోని కరూర్ జిల్లాలో ఈ నెల 27న నిర్వహించిన తమిళ వెట్రి కళగం(టీవీకే) ర్యాలీలో జరిగిన తొక్కిసలాట ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు.. టీవీకే అధ్యక్షుడు, ఇళయ దళపతి విజయ్‌ను తప్పుబట్టారు. ఈ ర్యాలీకి విజయ్ ఉద్దేశపూర్వకంగానే ఆలస్యంగా వచ్చారని, అనుమతి లేకుండా రోడ్ షో నిర్వహించారని పేర్కొన్నారు. టీవీకే జిల్లా కార్యదర్శి మథియాళగన్.. 10 వేల మందికి మాత్రమే అనుమతి తీసుకున్నారని.. కానీ, 25వేల మందికి పైగా ర్యాలీకి వచ్చారని పేర్కొన్నారు. జనసమూహాన్ని పోగేయడానికే.. ఉద్దేశ పూర్వకంగా విజయ్ ఆలస్యం చేశారని తెలిపారు. "నిర్ణీత సమయం కంటే 4 గంటల పాటు విజయ్ ఆలస్యంగా వచ్చారు. జనాలు భారీగా వచ్చారని రాజకీయంగా ప్రకటించుకునేందుకే ఇలా చేశారు. అప్పటికే వేలాదిగా చేరుకున్న ప్రజలు ఎండలో నిలబడి అలసిపోయారు. ఈ కారణంగానే తొక్కిసలాటలో 11 మంది అక్కడే చనిపోయారు" అని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. "వాస్తవానికి కరూర్ జిల్లా సరిహద్దుకు విజయ్ సాయంత్రం 4.45 గంటలకే చేరుకున్నారు. కానీ, అక్కడి నుంచి ఆయన కదలికలు ఆలస్యం చేశారు. ఎలాంటి అనుమతి లేకుండా రోడ్ షో నిర్వహించారు. రాత్రి 7 గంటలకు వేలుసామిపురానికి చేరుకున్నారు. కానీ, అప్పటికే నియంత్రించలేని స్థాయిలో జనాన్ని సమీకరించారు. ఈ విషయాన్ని గుర్తించిన పోలీసు అధికారులు.. పరిస్థితి తీవ్రంగా మారిందని, ప్రజలకు ఊపిరాడే పరిస్థితి కూడా ఉండకపోవచ్చని మథియాళగన్‌ను హెచ్చరించారు. కానీ, ఆయన పట్టించుకోలేదు. చాలా మంది ప్రజలు విజయ్‌ను చూసేందుకు సమీపంలోని చెట్లెక్కారు. మరికొందరు రోడ్డు పక్కన ఉన్న నిర్మాణాల పైకప్పులపైకి ఎక్కారు. దీంతో వారి బరువుతో అవి కుప్పకూలాయి. వాటి కింద ఉన్నవారు ఊపిరి ఆడక ప్రాణాలు కోల్పోయారు. ఒకదశలో టీవీకే నేతలు విద్యుత్ సరఫరాను కూడా ఆపేయమన్నారు." అని ఎఫ్ఐఆర్‌లో నమోదు చేశారు. దీనిలో టీవీకే జిల్లా కార్యదర్శి మథియాళగన్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుషి ఆనంద్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సీటీఆర్ నిర్మల్ కుమార్ పేర్లను చేర్చారు. మరోవైపు, రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ సభ్యురాలు జస్టిస్ అరుణ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను కలుసుకుని వివరాలు సేకరించారు. అదేవిధంగా ఘటన జరిగిన ప్రాంతంలోనూ పర్యటించి స్థానికులతో మాట్లాడారు.

**విద్యుత్‌కోత విధించాలని టీవీకే కోరింది!**

కరూర్‌లో విజయ్ ప్రసంగిస్తున్న సమయంలో స్టాలిన్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా విద్యుత్ సరఫరా నిలిపివేసిందంటూ జరుగుతున్న ప్రచారాన్ని రాష్ట్ర విద్యుత్ బోర్డు ఖండించింది. విజయ్ ప్రసంగిస్తున్న సమయంలో విద్యుత్ సరఫరాను నిలిపేయాలని టీవీకే నిర్వాహకులు లేఖ ఇచ్చారని, అయితే ఆ వినతిని తాము తిరస్కరించామని బోర్డు అధికారులు తెలిపారు. ఆ లేఖను మీడియాకు విడుదల చేశారు. కాగా, తొక్కిసలాట ఘటనలో మృతుల సంఖ్య 41కి పెరిగింది. కరూర్ ప్రభుత్వాసుపత్రిలో ఓ మహిళ(61) సోమవారం కన్నుమూశారు. ప్రస్తుతం 11మంది ఐసీయూలో చికిత్స పొందుతుండగా, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కాగా, కరూర్ తొక్కిసలాట ఘటనపై బీజేపీ.. ఎనిమిది మంది ఎన్డీయే ఎంపీలతో కూడిన నిజనిర్ధారణ కమిటీని నియమించింది. ఈ బృందం కరూర్‌కు వెళ్లి బాధిత కుటుంబాలను పరామర్శించనుంది. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను విశ్లేషించి నివేదికను నడ్డాకు సమర్పించనుంది.

**సెలవుల తర్వాతే విచారణ: హైకోర్టు**

కరూర్ తొక్కిసలాట ఘటనపై సీబీఐ విచారణ చేపట్టాలంటూ టీవీకే దాఖలుచేసిన పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టేందుకు హైకోర్టు మదురై ధర్మాసనం నిరాకరించింది. తొక్కిసలాటలో డీఎంకే కుట్ర ఉందని టీవీకే తన పిటిషన్‌లో ఆరోపించింది. ఈ నేపథ్యంలో దీనిపై సీబీఐ దర్యాప్తు చేయించాలని కోరింది. అయితే, ప్రస్తుతం దసరా సెలవులు కావడంతో ఆ తర్వాతే పిటిషన్‌పై విచారణ చేపడతామని కోర్టు తెలిపింది.

**ఎవరినీ తప్పుబట్టలేం: నిర్మల**

కరూర్ దుర్ఘటనలో ఎవరినీ తప్పుబట్టలేమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సోమవారం కరూర్ ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలను కలిసి ఓదార్చారు. అనంతరం, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రధాని సూచనల మేరకు తాము కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులుగా బాధితులను పరామర్శించేందుకు వచ్చామని తెలిపారు. నిర్మల వెంట కేంద్ర మంత్రి మురుగన్ తదితరులు ఉన్నారు. కాగా, ఈ ఘటనపై సీఎం స్టాలిన్ సోమవారం మరోమారు స్పందించారు. ఏ పార్టీ నాయకుడైనా తన కార్యకర్తలు, ప్రజలు మరణించాలని కోరుకోరని, ఘటనపై తప్పుడు ప్రచారం చేయొద్దని విజ్ఞప్తి చేశారు.

## ప్రతి చెరువూ నిండాలి

అమరావతి

రాష్ట్రంలో ప్రతి చెరువూ నిండాలని.. ఏపీ కరువు రహితం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిలషించారు. వరదలపై సోమవారం ఉండవల్లి నివాసం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలు మరో ఆరు నెలలు మాత్రమే కురుస్తాయని కలెక్టర్లకు వివరించారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం రిజర్వాయర్లన్నీ జలకళ సంతరించుకున్నాయని చెప్పారు. వర్షాలు కురుస్తున్నప్పుడే చెరువులు, రిజర్వాయర్లను గరిష్ఠస్థాయిలో నింపాలని జల వనరుల శాఖను, కలెక్టర్లను ఆదేశించారు. జిల్లాల్లోని చెరువులన్నింటినీ అనుసంధానం చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రమంతా భూగర్భజలాల మట్టాలు పెరగాలని.. కరువనేదే లేకుండా చేయాలని తెలిపారు. రాయలసీమ చెరువుల్లో ఇంకా 9 టీఎంసీల నీటిని నింపాల్సి ఉందన్నారు. రోజూ కృష్ణా, గోదావరి జలాలు లక్షల క్యూసెక్కుల్లో సముద్రంలో కలసిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా కేవలం 200 టీఎంసీల కోసం పోరాడాల్సి వస్తోందంటూ పరోక్షంగా పోలవరం–బనకచర్ల పథకానికి తెలంగాణ అడ్డు చెప్పడాన్ని ప్రస్తావించారు. నీటి భద్రత పెంచడానికి గతంలో అన్నా హజారే, రాజేంద్రసింగ్ వంటి వారితో కలసి భూగర్భజలాలు పెంచేందుకు చర్యలు చేపట్టామని గుర్తు చేశారు. గత ఏడాది ఇదే సమయానికి 907 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయని అధికారులు సీఎంకు తెలిపారు. రాయలసీమలో ఇంకా 17 శాతం మేర మేజర్ రిజర్వాయర్లు, 22 శాతం మీడియం రిజర్వాయర్లను నింపాల్సి ఉందన్నారు. సమీక్షలో మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, సలహాదారు ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**బిజినెస్**

# జీఎస్టీలో సవరణలు.. నిర్మాణ రంగానికి మేలు



సొంతింటి కలను సాకారం చేసుకోవాలని చాలా మందికి ఉంటుంది. నిర్మాణ ఖర్చుల కారణంగా ఇంటి నిర్మాణానికి వెనకడుగు వేస్తుంటారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం నిర్మాణ సామగ్రిపై జీఎస్టీ రేట్లను తగ్గించడంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాల్లో సొంతింటిపై ఆశలు చిగురిస్తున్నాయి. ధరల తగ్గింపు కారణంగా నిర్మాణ రంగంలో డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా నగరవాసులకు సొంత ఇల్లు కట్టుకోవాలనే కల ఇప్పుడు కొంచెం సులువు కానుంది. త్వరలో గృహ నిర్మాణ రంగం మరింత వేగాన్నిపుంజుకోనుంది. నిర్మాణ రంగంలో కీలకమైన సిమెంట్, ఇసుక, ఇటుకలు, గ్రానైట్, మార్బుల్స్, టైల్స్, రంగులు వంటి పలు నిర్మాణ సామగ్రి ధరలపై కేంద్రం జీఎస్టీని తగ్గించింది. దీంతో డెవలపర్లకు ప్రాజెక్ట్ ఖర్చులను తగ్గించడంతోపాటు ఇళ్ల కొనుగోలుదారులకు కొంత ఊరటనిస్తుంది. జీఎస్టీ 2.0 కింద సిమెంట్, రెడీ-మిక్స్ కాంక్రీట్ పై 18 శాతం (గతంలో 28 శాతం) ఇటుకలు, టైల్స్, ఇసుకపై 5 శాతం (గతంలో 18 శాతం) పెయింట్స్, వార్నిష్ లపై 18 శాతం (గతంలో 28 శాతం) పన్ను వర్తిస్తుంది. సాధారణంగా ఇంటి నిర్మాణంలో అయ్యే ఖర్చులో 40 నుంచి 45 శాతం వ్యయం నిర్మాణ సామగ్రిదే ఉంటుంది. తాజా జీఎస్టీ సవరణతో నిర్మాణ సామగ్రిపై అయ్యే ఖర్చులో 10 నుంచి 15 శాతం వరకు ఆదా అవుతోంది. ఫలితంగా మొత్తం ఇంటి నిర్మాణ వ్యయం 4 నుంచి 6 శాతం వరకు ఖర్చు తగ్గుతుందని రియల్ రంగ నిపుణులు తెలియజేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని సవరించినప్పటికీ, ఇండ్లు, నిర్మాణ సామగ్రి ధరలు ఇప్పుడే తగ్గుతాయని ఆశించలేం. రియల్ ఎస్టేట్ వ్యాపారులు నిర్మాణంలో ఉన్న అపార్ట్ మెంట్లు, విల్లాలు, వాణిజ్య భవనాల కోసం ఇప్పటికే మెటీరియల్ కొనుగోలు చేసి నిల్వ ఉంచుకోవచ్చు. ఇలాంటి ప్రాజెక్టులలో ధరలు తగ్గే అవకాశం తక్కువ. ఇలాంటి సందర్భాల్లో డెవలపర్లు ధరలను నేరుగా తగ్గించకుండా, పండుగ డిస్కౌంట్లు, ఫ్లెక్సిబుల్ పేమెంట్ ప్లాన్ లు లేదా కస్టమైజ్డ్ డీల్స్ అందించే అవకాశం ఎక్కువగా ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. కొత్తగా ప్రారంభమయ్యే ప్రాజెక్టులలో మాత్రం జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలు నేరుగా కనిపిస్తాయని చెబుతున్నారు.

## ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు మార్గదర్శకాలు విడుదల చేసిన కేంద్రం




దేశవ్యాప్తంగా పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద కేంద్రం దాదాపు 72,300 పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడానికి మార్గదర్శకాలను జారీ చేసింది. దీని కోసం రూ.2,000 కోట్ల ఖర్చు చేయనుంది. ఈ పథకం కోసం ప్రభుత్వం రూ.10,900 కోట్లను కేటాయించిన సంగతి తెలిసిందే. ఉచిత ఛార్జర్లను అందించే నిబంధనకు అంగీకరిస్తే ప్రభుత్వానికి చెందిన కార్యాలయాలు, రెసిడెన్షియల్ కాంప్లెక్సులు, ఆసుపత్రులు, విద్యా సంస్థలు ఉన్న ప్రదేశాల్లో ఈవీ ఛార్జింగ్ పరికరాలపై 100 శాతం సబ్సిడీ ఇవ్వనున్నారు. నగరాలు, హైవేల వెంట ప్రభుత్వ నిర్వహణలో ఉన్న ప్రదేశాలలో ప్రభుత్వం సెటప్ ఖర్చులలో 80 శాతం, ఛార్జింగ్ పరికరాల ఖర్చులలో 70 శాతం సబ్సిడీని అందిస్తుంది. ఇది రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, బస్ డిపోలు, మెట్రో స్టేషన్లు, మునిసిపల్ పార్కింగ్ స్థలాలు, హైవే టోల్ ప్లాజాల వంటి ప్రదేశాలకు వర్తిస్తుంది. భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (బీహెచ్ఈఎల్) ఈవీ పబ్లిక్ ఛార్జింగ్ స్టేషన్ల విస్తరణకు ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీ (పీఐఏ)గా పనిచేయనుంది. సబ్సిడీని రెండు దశల్లో ఇవ్వనునారు. నిబంధనలు, పనితీరు ప్రమాణాలను పూర్తి చేసిన తర్వాత నిధులు విడుదలవుతాయి. ఈ పథకంలో భాగంగా పది లక్షల కంటే ఎక్కువ జనాభా కలిగిన పట్టణ కేంద్రాలు, స్మార్ట్ సిటీలు, మెట్రోతో అనుసంధానం ఉన్న పట్టణాలు, రాష్ట్ర రాజధానులు, అధిక జనసాంద్రత కలిగిన జాతీయ, రాష్ట్ర హైవేలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు.

## అక్టోబర్ 1 నుంచి దేశవ్యాప్తంగా స్పీడ్ పోస్ట్ చార్జీల పెంపు



దేశవ్యాప్తంగా స్పీడ్ పోస్ట్ సేవలను వినియోగించే వారికి తపాలా శాఖ ఒక ముఖ్యమైన ప్రకటన విడుదల చేసింది. స్పీడ్ పోస్ట్ చార్జీలను పెంచుతున్నట్లు ప్రకటించగా, పెరిగిన కొత్త ధరలు అక్టోబర్ 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. అదే సమయంలో వినియోగదారులను ఆకట్టుకునేలా ఈ-కామర్స్ సంస్థల తరహాలో ఓటీపీ ఆధారిత డెలివరీ వంటి పలు ఆధునిక సేవలను కూడా ప్రవేశపెట్టింది. దాదాపు 13 ఏళ్ల తర్వాత స్పీడ్ పోస్ట్ చార్జీలను సవరించినట్లు తపాలా శాఖ తన ప్రకటనలో పేర్కొంది. చివరిసారిగా 2012లో రేట్లను మార్చారని, అప్పటి నుంచి నిర్వహణ వ్యయం గణనీయంగా పెరగడంతో చార్జీలను హేతుబద్ధీకరించాల్సిన అవసరం ఏర్పడిందని అధికారులు వివరించారు. ఈ చార్జీల పెంపుతో పాటు వినియోగదారులకు మెరుగైన, సురక్షితమైన సేవలు అందించేందుకు పలు కొత్త సదుపాయాలను అందుబాటులోకి తెచ్చింది. వీటిలో అత్యంత ముఖ్యమైనది ఓటీపీ ఆధారిత డెలివరీ. ప్రముఖ ఆన్‌లైన్ షాపింగ్ సంస్థల మాదిరిగానే ఇకపై పోస్ట్‌మ్యాన్‌కు ఓటీపీ చెబితేనే పార్సిల్‌ను డెలివరీ చేస్తారు. ఈ ప్రత్యేక సేవను పొందాలనుకునే వారు అదనంగా 5 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో పాటు పార్సిల్ బుకింగ్, డెలివరీ సమయంలో ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లించడం, ఎస్సెమ్మెస్ ద్వారా డెలివరీ సమాచారం తెలుసుకోవడం, రియల్ టైమ్ డెలివరీ అప్‌డేట్‌లు వంటివి కూడా ప్రారంభించింది. అంతేకాకుండా, 'రిజిస్ట్రేషన్' పేరుతో మరో కొత్త సేవను కూడా తీసుకొచ్చింది. దీనికి 5 రూపాయలు చెల్లించడం ద్వారా, పార్సిల్‌ను తాము సూచించిన వ్యక్తికి, నిర్దేశిత చిరునామాలోనే కచ్చితంగా అందజేసేలా చూసుకోవచ్చు. ఇదిలా ఉండగా, విద్యార్థులకు ఊరటనిచ్చేలా స్పీడ్ పోస్ట్ చార్జీలపై 10 శాతం రాయితీని కల్పిస్తున్నట్లు పోస్టల్ శాఖ ప్రకటించింది

## వాట్సాప్‌కు పోటీగా జోహో నుంచి స్వదేశీ 'అరట్టై' యాప్




ప్రస్తుతం అందరి డిజిటల్ జీవితాల్లో వాట్సాప్ అత్యంత కీలకమైన కమ్యూనికేషన్ సాధనంగా మారిపోయింది. అయితే, దీనికి పోటీగా మనదేశంలో పలు మెసేజింగ్ యాప్‌లు వచ్చినప్పటికీ, వాట్సాప్ వాటిని ధీటుగా ఎదుర్కొని మరీ 50 కోట్ల కంటే ఎక్కువ కస్టమర్లతో రాణిస్తోంది. అయితే, ఇటీవల వాట్సాప్‌కు పోటీగా చెన్నైకి చెందిన జోహో కంపెనీ సరికొత్త మెసేజింగ్ యాప్ 'అరట్టై'ని తీసుకొచ్చింది. యాపిల్ యాప్ స్టోర్‌లో అరట్టై భారీ డౌన్‌లోడ్‌లతో అగ్రస్థానంలో నిలవడం తీవ్ర చర్చకు దారితీసింది. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ సైతం అరట్టై యాప్‌ను ప్రోత్సహించడం, ప్రజలు దీన్ని వాడాలని పిలుపునిచ్చారు. అరట్టై అనేది చెన్నైకి చెందిన జోహో రూపొందించిన మెసేజింగ్ యాప్. ఇది ప్రపంచ చాట్ దిగ్గజాలకు భారత్‌లో తయారైన ప్రత్యామ్నాయ యాప్‌గా నిలిచేందుకు ప్రయత్నిస్తోంది. 'అరట్టై' అనే పేరుకు తమిళంలో 'సాధారణ సంభాషణ లేదా మాట్లాడటం' అని అర్థం. ఇది టెక్స్ట్ మెసేజింగ్, వాయిస్, వీడియో కాల్స్, మీడియా షేరింగ్, స్టోరీలు, ఛానెల్స్‌కు మద్దతు ఇస్తుంది. ఆధునిక మెసెంజర్‌కు అవసరమైన అన్ని ఫీచర్లు ఇందులో ఉన్నాయి. అంతేకాకుండా కాల్స్ కోసం ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్‌ను కూడా అందిస్తుం ది. మెసేజ్‌లకు ఇంకా ఎనేబుల్ చేయలేదు. ప్రధానంగా, అరట్టై వినియో గదారులు ఆశించే ముఖ్యమైన అన్ని ఫీచర్లు అందించడంపై దృష్టి పెడుతోంది. ఎండ్-టు-ఎండ్ ఎన్‌క్రిప్షన్‌తో ఆడియో, వీడియో కాల్స్‌తో పాటు టెక్స్ట్, వాయిస్ నోట్స్, మీడియా షేరింగ్‌తో వన్-టు-వన్, గ్రూప్ చాట్‌లకు వీలు కల్పిస్తుంది. ఈ యాప్ డెస్క్‌టాప్, ఆండ్రాయిడ్ టీవీతో సహా వివిధ పరికరాలకు సపోర్ట్ చేస్తుంది. ప్రధానంగా జోహో ఈ యాప్‌ను ప్రైవసీ విషయంలో స్పష్టమైన హామీ ఇవ్వడం మూలంగా వాట్సాప్‌కు గట్టి పోటీ ఇవ్వగలదని ఎక్కువమంది విశ్వసిస్తున్నారు.

**స్పోర్ట్స్**

# టీమిండియాకు కొత్త టాస్క్.. మరో మూడు రోజుల్లో ప్రారంభం



ఆసియా కప్ 2025లో భారత్ విజేతగా నిలిచింది. నిన్న (సెప్టెంబర్ 28) జరిగిన ఫైనల్లో పాక్‌ను ఓడించి 9వ సారి ఆసియా ఛాంపియన్‌గా అవతరించింది. టీ20 ఫార్మాట్‌లో జరిగిన ఈ టోర్నీ దాదాపు 20 రోజుల పాటు సాగింది. భారత్ ఈ టోర్నీలో ఓటమెరుగని జట్టుగా నిలిచింది. గ్రూప్ దశలో యూఏఈ, పాకిస్తాన్, ఒమన్‌పై విజయాలు సాధించిన టీమిండియా.. సూపర్-4లో పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంకపై గెలుపొందింది. ఫైనల్లో మరోసారి పాక్‌పై గెలిచి టైటిల్ ఎగరేసుకుపోయింది. ఈ టోర్నీలో భారత్‌కు శ్రీలంక ఒక్కటే కాస్త టఫ్ ఫైట్ ఇచ్చింది. పాక్‌తో తలపడిన మూడు సందర్భాల్లో టీమిండియాదే పైచేయిగా నిలిచింది. ఆసియా కప్ అనంతరం టీమిండియా స్వదేశంలో వెస్టిండీస్‌తో (%×అఽఋ జం ఔవర్ ×అఽఅవం%) రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడనుంది. ఆసియా కప్ తర్వాత కేవలం 3 రోజుల గ్యాప్‌లోనే భారత్, వెస్టిండీస్‌తో తలపడనుంది. అక్టోబర్ 2 నుంచి అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో తొలి టెస్ట్ జరుగనుంది. అనంతరం అక్టోబర్ 10 నుంచి 14 వరకు న్యూఢిల్లీలో రెండో టెస్ట్ జరుగుతుంది.

ఈ సిరీస్ కోసం ఇరు జట్లను ఇదివరకే ప్రకటించారు. భారత జట్టుకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా కొనసాగనుండగా.. విండీస్‌కు రోస్టన్ ఛేజ్ సారథ్యం వహిస్తాడు. ఈ సిరీస్‌కు ఇంగ్లండ్‌లో గాయపడ్డ భారత రెగ్యులర్ వికెట్‌కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ దూరంగా ఉన్నాడు. అతని స్థానంలో ధృవ్ జురెల్, ఎన్ జగదీసన్ వికెట? కీపర్ బ్యాటర్లుగా ఎంపికయ్యారు. కొత్తగా దేవ్‌దత్ పడిక్కల్ జట్టులోకి వచ్చాడు. కరుణ్ నాయర్ స్థానాన్ని అతను భర్తీ చేయనున్నాడు. ఆస్ట్రేలియా సిరీస్ సందర్భంగా గాయపడిన నితీశ? కుమార్ రెడ్డి ఈ సిరీస్‌తో రీఎంట్రీ ఇచ్చాడు. విండీస్ జట్టులో ఎక్కువ శాతం కొత్త ముఖాలు ఉన్నాయి. బ్యాటింగ్‌లో షాయ్ హోప్, బౌలింగ్‌లో అల్జరీ జోసఫ్ మాత్రమే కాస్త అనుభవజ్ఞులు. ఈ సిరీస్ స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. జియో హాట్‌స్టార్ యాప్‌లో లైవ్ స్ట్రీమింగ్ అవుతుంది.

భారత జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్ (వికెట్‌కీపర్), రవీంద్ర జడేజా (వైస్ కెప్టెన్), వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీష్ కుమార్ రెడ్డి, ఎన్. జగదీశన్ (వికెట్‌కీపర్), మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్

వెస్టిండీస్: రోస్టన్ ఛేజ్ (కెప్టెన్), కెవ్లాన్ ఆండర్సన్, తేజ్‌నరైన్ చంద్రపాల్, జాన్ క్యాంప్‌బెల్, జోహన్ లేన్, అలిక్ అథానాజ్, బ్రాండన్ కింగ్, జస్టిన్ గ్రీవ్స్, షాయ్ హోప్, టెవిన్ ఇమ్లాచ్, జోమెల్ వారికన్, ఆండర్సన్ ఫిలిప్, అల్జరీ జోసఫ్, జేడన్ సీల్స్, ఖారీ పియెర్

## క్రికెట్ మహా సంగ్రామం ప్రారంభం



రేపటి నుంచి (సెప్టెంబర్ 30) మహిళల క్రికెట్ మహా సంగ్రామం ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నీకి భారత్ శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. నవంబర్ 2 వరకు జరిగే ఈ క్రికెట్ పండుగలో మొత్తం 8 జట్లు (భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక) పాల్గొంటున్నాయి. 5 వేదికలపై 34 రోజుల పాటు 31 మ్యాచ్‌లు జరుగనున్నాయి. మహిళల వన్డే వరల్డ్‌కప్‌లో ఇది 13వ ఎడిషన్.

మ్యాచ్‌లు ఎక్కడ జరుగుతాయి..?

భారత్‌లో: గౌహతి, ఇండోర్, విశాఖపట్నం, నవి ముంబై

శ్రీలంకలో: కొలంబో

కొలంబోలో మొత్తం 10 మ్యాచ్‌లు జరుగుతాయి. పాకిస్తాన్ జట్టు ఆడే అన్ని మ్యాచ్‌లు ఇక్కడే షెడ్యూల్ అయ్యాయి.

**మ్యాచ్ టైమింగ్స్..**

ఒక్క మ్యాచ్ మినహా అన్ని మ్యాచ్‌లు భారతకాలమానం ప్రకారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతాయి. అక్టోబర్ 26న న్యూజిలాండ్ %జం% ఇంగ్లండ్ మ్యాచ్ మాత్రం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుంది.

జట్ల కెప్టెన్లు..

భారత్- హర్మన్‌ప్రీత్ కౌర్
ఆస్ట్రేలియా- అలిస్సా హీలీ
ఇంగ్లాండ్- నాట్ స్కివర్-బ్రంట్
న్యూజిలాండ్- సోఫీ డివైన్
పాకిస్తాన్- ఫాతిమా సనా
దక్షిణాఫ్రికా- లారా వోల్వార్ట్
బంగ్లాదేశ్- నిగార్ సుల్తానా జోటి
శ్రీలంక- చమారి అటపత్తు

**భారత మ్యాచ్‌లు..**

సెప్టెంబర్ 30: భారత్ - శ్రీలంక - గౌహతి
అక్టోబర్ 5: భారత్ - పాకిస్తాన్ - కొలంబో
అక్టోబర్ 12: భారత్ -ఆస్ట్రేలియా - విశాఖపట్నం
అక్టోబర్ 19: భారత్ - ఇంగ్లాండ్ - ఇండోర్


## గాయాలతో వేగలేక.. క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ఇంగ్లండ్ పేసర్..!



ఇంగ్లండ్ వెటరన్ పేసర్ క్రిస్ వోక్స్ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. తన పదిహేనేళ్ల సుదర్ఘీ కెరీర్‌కు సోమవారం అల్విదా చెప్పేశాడీ పేస్‌గన్. భారత్‌తో టెస్టు సిరీస్‌కు ముందే గాయం నుంచి కోలుకున్న వోక్స్ %ా% మరోసారి గాయపడడంతో కెరీర్ ప్రమాదంలో పడింది. చివరిదైన ఓవల్ టెస్టులో ఎడమ భుజం పక్కకు జరగడంతో యాషెస్ సిరీస్‌లో ఆడాలనుకున్న అతడి కల చెదిరింది. దాంతో.. గాయాలతో వేగలేకనే తనకెంతో ఇష్టమైన ఆటకు దూరమవ్వాలని నిర్ణయించుకున్నాడీ స్పీడ్‌స్టర్. 'క్రికెట్‌కు వీడ్కోలు పలకాల్సిన సమయం వచ్చేసింది. అందుకే అంతర్జాతీయ క్రికెట్ నుంచి వైదొలుగుతున్నా. ఇంగ్లండ్ తరఫున ఆడాలనేది నా చిన్నప్పటి కల. నా డ్రీమ్‌ను నిజం చేసుకున్నందుకు చాలా అదృష్టవంతుడిని. ఇంగ్లండ్‌కు ప్రాతినిధ్యం వహించడం, మూడు సింహాలు ముద్రించి ఉన్న జెర్సీని ధరించడం.. గత పదిహేనేళ్లుగా మైదానంలో సహచరులతో గడపడం మర్చిపోలేని జ్ఞాపకాలను మిగిల్చాయి. టీమ్‌మేట్స్‌లో చాలామంది నాకు జీవితకాల మిత్రులుగా మారిపోయారు. ఇన్నేళ్ల నా కెరీర్‌ను చూసి నేను చాలా గర్వపడుతున్నాను' అని వోక్స్ తన వీడ్కోలు సందేశంలో పేర్కొన్నాడు. అంతేకాదు తన ఈ ప్రయాణంలో ఎంతగానో సహకరించిన అభిమానులు, కుటుంబం, భార్య అమీ, కూతుళ్లు లైలా, ఎవీలకు కృతజ్ఞతలు తెలపాడు వోక్స్. అండర్సన్ - టెండూల్కర్ ట్రోఫీలో చివరిదైన ఓవల్ టెస్టులో ఫీల్డింగ్ చూస్తూ గాయపడ్డాడు వోక్స్. ఎడమ భుజం స్థానభ్రంశం చెందడంతో నొప్పితో మైదానం వీడిన అతడు ఐదో రోజు జట్టు కోసం క్రీజులోకి వచ్చాడు. చేతికి పట్టీతో వచ్చిన అతడు అట్కిన్సన్‌తో కలిసి పోరాడాడు. కానీ, సిరాజ్ సంచలన స్పెల్‌తో సూపర్ విక్టరీ కొట్టిన టీమిండియా సిరీస్ సమం చేసింది. ప్రస్తుతం కోలుకుంటున్న అతడిని యాషెస్ సిరీస్ కు పక్కనపెట్టేశారు సెలెక్టర్లు. ఇక గాయాలతో వేగించి చాలు.. జట్టుకు తన సర్వీస్ కూడా చాలు అనుకున్నాడు కాబోలు.. రిటైర్మెంట్ వార్తతో ఇంగ్లండ్ క్రికెట్ బోర్డుకు షాకిచ్చాడు వోక్స్.

**62 మ్యాచుల్లో 192 వికెట్లు**

ఆస్ట్రేలియాపై 2011లో టెస్టుల్లో అరంగేట్రం చేసిన ఈ స్పీడ్‌స్టర్ 62 మ్యాచుల్లో 192 వికెట్లు తీశాడు. విదేశాల్లో కంటే స్వదేశంలోనే ప్రమాదకరమైన బౌలర్‌గా ముద్ర పడిన వోక్స్ ఇంగ్లండ్ గడ్డపైనే 23.47 సగటుతో 148 వికెట్లు పడగొట్టాడు. ఒకే ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లు, సెంచరీతో 'లార్డ్స్ హానర్స్ బోర్డు'లోకి ఎక్కాడీ లెజెండరీ బౌలర్. ఇయాన్ మోర్గాన్ సారథ్యంలో వన్డే వరల్డ్ కప్ గెలుపొందిన జట్టులో వోక్స్ సభ్యుడు. జోస్ బట్లర్ నేతృత్వంలో పొట్టి ప్రపంచ కప్ విజేతగా నిలిచాడీ పేసర్.



# థామ నుంచి ఫస్ట్ సింగిల్ ప్రోమో రిలీజ్




నేషనల్ క్రష్ రష్మిక మందన్నా, ఆయుష్మాన్ ఖురానా జంటగా నటిస్తున్న లేటెస్ట్ క్రేజీయస్ట్ ప్రాజెక్ట్ 'థామ'. మాడాక్ హారర్ కామెడీ యూనివర్స్‌లో నాల్గవ భాగంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తున్నాడు. దినేష్ విజన్, అమర్ కౌశిక్ నిర్మిస్తున్న 'థామ' నుంచి రీసెంట్‌గా వచ్చిన టీజర్‌కు సోషల్ మీడియాలో విపరీతమైన క్రేజ్ రాగా.. తాజాగా ఫస్ట్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. 'తుమ్మెరేనహుయే' అంటూ సాగే ఫస్ట్ సింగిల్ ప్రోమోను రిలీజ్ చేశారు. ఇందులో రష్మిక లుక్ అండ్ డ్యాన్స్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. తుమ్మెరేనహుయే సింగిల్ ఫుల్ సాంగ్ రేపు (సెప్టెంబర్ 29)న రాబోతున్నట్లు తెలుపుతూ.. 'లవ్ అండ్ హార్ట్ బ్రేక్ తర్వాత ప్రతీ అమ్మాయి యొక్క వాయిస్ సాక్షిగా చూడండి' అనే క్యాప్షన్ ఇచ్చారు. ప్రజెంట్ ఈ సాంగ్ ప్రోమో రష్మిక ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటుంది. కాగా.. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోన్న ఈ మూవీ దీపావళి స్పెషల్‌గా ఆడియన్స్ ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతున్నది.

# సుడిగాలి సుధీర్ పాన్ ఇండియా మూవీ.. ఆసక్తిగా టైటిల్!

జబర్దస్త్ కామెడీ షో ఫేమ్ తెచ్చుకున్న సుడిగాలి సుధీర్.. ఆ తర్వాత హీరోగానూ ఎంట్రీ ఇచ్చాడు. సాఫ్ట్‌వేర్ సుధీర్, గాలోడు లాంటి చిత్రాలతో మెప్పించాడు. తాజాగా మరో కొత్త సినిమాను ప్రకటించాడు. తన కెరీర్‌లో వస్తోన్న ఐదో చిత్రానికి హైలెస్సో అనే టైటిల్ ఖరారు చేశారు. టైటిల్‌తో పాటు పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ మూవీకి కుమార్ కోట దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను శివ చెర్రీ, రవికిరణ్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో నటాషా సింగ్, నక్ష శరణ్ హీరోయిన్లుగా కనిపించనున్నారు. ఈ చిత్రం తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోనూ విడుదల చేయనున్నారు. ఈ నాలుగు భాషల్లోనూ రిలీజ్ చేసిన మూవీ పోస్టర్స్ అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాతో సుడిగాలి సుధీర్ పాన్ ఇండియా హీరోగా మారనున్నారు.

# విక్రమ్‌తో సినిమా.. కథ విన్న తర్వాత రిజెక్ట్ చేశారు: డైరెక్టర్



కోలీవుడ్ నటుడు విక్రమ్‌కు పాన్ ఇండియా రేంజ్‌లో అభిమానులు ఉన్నారు. ఆయనకు కథ నచ్చిందంటే అందులో నటించడానికి ఎంతవరకైనా వెళతారు. అయితే కథ ఆయనకు నచ్చాలి అంతే. వీరదీరసూరన్ చిత్రం తర్వాత విక్రమ్ ఇప్పటివరకు మరో చిత్రంలో నటించలేదు. అయితే పలు కథలు వింటున్నారు. అలా 96, సత్యం సుందరం చిత్రాల దర్శకుడు ప్రేమ్‌కుమార్ దర్శకత్వంలో నటించనున్నట్లు ఇటీవల ప్రచారం జరిగింది. అయితే అది కూడా సెట్ పైకి వెళ్లలేదు. అందుకు కారణాలను దర్శకుడు ప్రేమ్‌కుమార్ తెలుపుతూ.. తాను విక్రమ్ హీరోగా చిత్రం చేయాలని భావించినప్పుడు కథ రెడీ కాలేదని తెలిపారు. అయితే తన వద్ద ఉన్న రెండు కథలు సింగిల్ లైన్‌లను ఆయనకు వినిపించానని చెప్పుకొచ్చారు. అందులో విక్రమ్‌కు ఒక కథ నచ్చడంతో చేద్దామని కూడా చెప్పారు. దీంతో తాను పూర్తి స్క్రిప్ట్ రెడీ చేసి విక్రమ్ కు చెప్పగా ఆయన ఈ స్క్రిప్టు కాదు మీరు చెప్పిన ప్రేమకథా చిత్రం చేద్దామని మరోసారి చెప్పారు. అయితే ఓ చిత్రానికి కథను సిద్ధం చేసిన తర్వాత మరో కథను రెడీ చేయడానికి చాలా సమయం పడుతుందని విక్రమ్‌తో తాను చెప్పానన్నారు. దీంతో విక్రం హీరోగా చేయాల్సిన కథ అలా నిలిచిపోయిందని దర్శకుడు ప్రేమ్ కుమార్ గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం ఆయన మలయాళ స్టార్ నటుడు ఫహాద్ ఫాజిల్ హీరోగా చిత్రం చేయడానికి రెడీ అవుతున్నట్లు తెలిసింది. ఫహాద్ ఫాజిల్‌కు మలయాళంతో పాటు తెలుగు, తమిళంలోనూ మంచి మార్కెట్ ఉంది. ఈయన ఇటీవల వడివేలుతో కలిసి నటించిన మారిశన్ చిత్రం మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. కాగా ప్రేమ్‌కుమార్ దర్శకత్వంలో ఫాహత్ ఫాజిల్ నటించే చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉందన్నది గమనార్హం.



# ఇండస్ట్రీలో కొత్త రికార్డులు నమోదు చేస్తున్న ఓజీ

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన తాజా సినిమా 'ఓజీ బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టిస్తోంది. సెప్టెంబర్ 25న గ్రాండ్‌గా విడుదలైన ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా మొదటి షో నుంచే బ్లాక్ బస్టర్ టాక్ సొంతం చేసుకుంది. స్టార్ డైరెక్టర్ సుజిత్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాకు అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ప్రేక్షకుల అంచనాలను మించి తనదైన స్టైల్, పవర్ ఫుల్ యాక్షన్‌తో పవన్ కల్యాణ్ అలరించడంతో సినిమా మొదటి రోజే రూ.154 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ నమోదు చేసి, సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇక డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాణ సంస్థ అధికారికంగా , 'ఓజీ' సినిమా నాలుగు రోజుల్లోనే రూ.252 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించినట్టు పేర్కొంది. ఈ సందర్భంగా చిత్ర బృందం ఓ ప్రత్యేక పోస్టర్‌ని విడుదల చేసి సంతోషం వ్యక్తం చేసింది. పాన్ ఇండియా రేంజ్‌లో విడుదలైన 'ఓజీ' అమెరికాలో కూడా ప్రభంజనం సృష్టిస్తోంది. %వి%5 మిలియన్ (దాదాపు రూ.40 కోట్లు) కలెక్షన్లు వచ్చినట్లు ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో ఓజీ సినిమా ఓవర్సీస్ మార్కెట్లో పవన్ కల్యాణ్ కెరీర్‌లో అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రంగా నిలిచింది. పవన్ కల్యాణ్ స్టైలిష్ గ్యాంగ్‌స్టర్ లుక్, థమన్ సంగీతం, పవర్ఫుల్ బీజీఎం, అద్భుతమైన యాక్షన్ సీక్వెన్స్‌లు, హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్ గ్లామరస్ ప్రెజెన్స్, విలన్‌గా ఇమ్రాన్ హష్మీ పవర్ ఫుల్ రోల్ సినిమాకి చాలా ప్లస్ అయ్యాయి. ఇక ఈ సినిమాలో ప్రముఖులు శ్రియా రెడ్డి, అర్జున్ దాస్, జగపతి బాబు, ప్రకాశ్ రాజ్, రావు రమేష్, అభిమన్యు సింగ్, తదితరులు తమ పాత్రలతో ఆకట్టుకున్నారు. వెన్నెల కిశోర్, కిక్ శ్యామ్, బిగ్ బాస్ ఫేమ్ శుభశ్రీ రాయగురు లాంటి వారు కూడా కీలక పాత్రల్లో కనిపించి మెప్పించారు ప్రస్తుత టాక్, కలెక్షన్లు చూస్తుంటే పవన్ కల్యాణ్ కెరీర్‌లోనే ఇది మోస్ట్ సక్సెస్‌ఫుల్ సినిమాగా నిలవనుందని విశ్లేషకుల అంచనా. సినిమా సక్సెస్‌తో అభిమానులు ఫుల్ జోష్‌లో ఉండగా, చిత్ర బృందం విజయోత్సవాలకు సిద్ధమవుతోంది. ఓజీకి సీక్వెల్ కూడా ఉంటుందని మేకర్స్ ప్రకటించగా , ఆ సీక్వెల్‌లో పవన్ కళ్యాణ్ నటిస్తారా, లేకుంటే వేరే హీరోతో మూవీని తెరకెక్కిస్తారా అన్నది చూడాలి.



# విలన్ పాత్రలో టాలీవుడ్ హీరోయిన్

టాలీవుడ్ ఇండస్ట్రీలో చాలామంది హీరోయిన్లు ఉన్న సంగతి తెలిసిందే. కానీ కొంతమంది హీరోయిన్లు ఒకటి లేదా రెండు సినిమాలతోనే పాపులర్ అవుతూ ఉంటారు. అలాంటి వారిలో మీనాక్షి చౌదరి ఒకరు. ఈ పొడుగు కాళ్ళ సుందరి... హర్యానా నుంచి వచ్చి మన టాలీవుడ్ ఇండస్ట్రీలో సెటిల్ అయ్యారు. ఇచ్చట వాహనములు నిలుపరాదు అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులు ముందుకు వచ్చిన ఈ బ్యూటీ... గుంటూరు కారం, లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం లాంటి బంపర్ హిట్ సినిమాలు అందుకున్నారు. దీంతో తెలుగులో మరిన్ని అవకాశాలు ఆమెకు వస్తున్నాయి. ఇలాంటి నేపథ్యంలో బాలీవుడ్ ఇండస్ట్రీ వైపు కూడా ఆమె వెళ్తున్నారు. ప్రస్తుతం ఫోర్స్ 3 సినిమాలో మీనాక్షి చౌదరి ఓ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారట. అయితే ఈ సినిమా తర్వాత... మరో సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీని ఏలేందుకు మీనాక్షి చౌదరి సిద్ధమైనట్లు చెబుతున్నారు. బాలీవుడ్ లో తన సెకండ్ సినిమాలో విలన్ పాత్ర ఆఫర్ వచ్చిందట. ఈ మేరకు ఆమెతో చర్చలు జరుగుతున్నాయట. ఆ నెగిటివ్ పాత్ర చేస్తే.. మీనాక్షి చౌదరి కెరీర్ ఓ రేంజ్ కు వెళుతుందట. ఈ సినిమాపై త్వరలోనే అధికారిక ప్రకటన రానుందట.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com